www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

ఆదివారం 13- 4 - 2025 | సంపుటి : 21 | సంచిక : 205 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఉగ్రదాడులు జరిగే ప్రమాదం

- రాణాను విచారిస్తున్న
- సమయంలో నిఘా వర్గాల హెచ్చరిక



2వ పేజిలో..

## కులాలు, మతాల మధ్య చిచ్చుపెడితే..

మంత్రి కొల్లు రవీంద్ర మాస్ వార్నింగ్..

2

## 85 వేల వీసాలిచ్చిన చైనా..

భారత స్నేహితులకు స్వాగతమంటూ పోస్ట్

02

**న్యూఢిల్లీ, (నినాదం):** సరిహద్దు విషయంలో భారత్-చైనా మధ్య ఎప్పుడూ ఉద్రిక్త వాతావరణమే కనిపిస్తుంటుంది. అయితే ఇటీవల ఆ వైఖరిలో మార్పు వస్తున్నట్లు స్పష్టమవుతోంది. భారత్‌వైపు చైనా స్నేహహస్తాన్ని చాస్తోంది. ఈ క్రమంలోనే విదేశీ పర్యటకులను ఆకట్టుకునేలా.. మరీ ముఖ్యంగా తమ దేశంలో భారతపౌరుల ప్రయాణాన్ని సులభతరం చేసే దిశగా చర్యలు తీసుకుంటోంది. దానిలోభాగంగా ఏప్రిల్ 9వరకు 85వేల వీసాలు జారీ చేసింది. ఈ మేరకు మనదేశంలోని చైనా రాయబారి జుఫీహాంగ్ వెల్లడించారు.



## మే 12 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

02

**అమరావతి, (నినాదం):** మే 12 నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించబోతున్నట్లు ఏపీ ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మే 12 నుంచి మే 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రాక్టికల్ పరీక్షలు మే 28 నుంచి జూన్ 1 వరకు జరగనున్నాయి. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష జూన్ 4న, పర్యావరణ విద్య జూన్ 6న నిర్వహించనున్నారు



## వనజీవి రామయ్య మృతికి పలువురు సంతాపం

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఇరు రాష్ట్రాల సిఎంలు



## వనజీవి మృతికి ప్రధాని దిగ్భ్రాంతి

2

సంతాపం తెలుపుతో ఎక్స్‌లో పోస్ట్

## అంబేద్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే

60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏనాడూ పట్టించకోలేదు

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి

2



**విజయవాడ, (నినాదం):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను గౌరవం చింది భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం అని, 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టుకుని చేసినవే అని పురంధేశ్వరి పేర్కొన్నారు.

# బాలికదే పైచేయి

## ఇంటర్ ఫలితాలు విడుదల

**ప్రథమంలో 70..ద్వితీయలో 83శాతం ఉత్తీర్ణత**

ఫస్టియర్‌లో 85శాతం..సెకండియర్‌లో 93శాతంతో కృష్ణ ఫస్ట్

**71శాతంతో ఇంటర్ ఫలితాల్లో బాలికదేపై చేయి**

సోషల్ మీడియా వేదికగా మంత్రి లోకేశ్ ఫలితాలు విడుదల

**అమరావతి, (నినాదం):** ఏపీ ఇంటర్ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది నమోదైందని పేర్కొన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇంటర్‌లో మంచి ఫలితాలు వచ్చేందుకు అధ్యాపకులు, సిబ్బంది కృషి చేశారని కొనియాడారు.



ఇంటర్ తొలి ఏడాది ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు అగ్రస్థానం దక్కింది. రెండో ఏడాది ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు ప్రథమ స్థానం లభించింది. తొలి ఏడాది ఫలితాల్లో 54 శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లాకు చివరి స్థానం వచ్చింది. రెండో ఏడాది ఫలితాల్లో 73 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి జిల్లా ఆఖరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్ట్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి రిలీజ్ అయ్యాయి. ఈ పరీక్షల్లో పదేళ్లలో కంటే అత్యధిక శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. శనివారం ఉదయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ఏపీ ఇంటర్ ఫలితాలను విడుదల చేశారు. ఈసారి అత్యధికంగా పాస్ పర్సంటేజ్ నమోదు అవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 70 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. రెండో సంవత్సరంలో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. ప్రతీఏడు లాగే ఈ ఏడాది కూడా ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయిగా నిలిచింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో బాలికలు 71 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 64 శాతం ఉత్తీర్ణత పొందారు.

అలాగే ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 81 శాతంతో బాలికలు ఉత్తీర్ణత పొందగా.. బాలురు 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇదిలా ఉండగా.. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఇంటర్మీడియట్ బోర్డు కీలక సమాచారం ఇచ్చింది. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై ఇంటర్ బోర్డు అధికారులు ముఖ్య ప్రకటన చేశారు. మే 12 నుంచి ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ జరుగనుంది. మే 12 నుంచి 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు సప్లిమెంటరీ పరీక్షల కోసం ఫీజు చెల్లించాల్సిందిగా బోర్డు తెలిపింది. ఏప్రిల్ 22 వరకు చివరి తేదీగా ప్రకటించింది. అలాగే సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగనున్నాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి ఆందోళన పడకుండా.. సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని అధికారులు కోరుతున్నారు.

# తెలుగు నేలపై... చెరగని సంతకం శ్రీపాద




నేడు 26వ వర్ధంతి

**హైదరాబాద్, (నినాదం):** ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకుని చిరస్మరణీయుడ య్యారాయన... అడవుల్లోంచి నడకదారి కూడా కష్టంగా ఉన్న సమయంలో రోడ్లను నిర్మించి ప్రజల గుండెల్లో గూడు సాధించుకున్న నేత. అనేక గ్రామాలకు కరెంటు తెచ్చి వెలుతురు పంచిన(పరిచయం చేసిన) మహానాయకుడు. ప్రభుత్వ స్థలాలను పేదలకు పంచి వారికి దేవుడిలా మారాడాయన... ప్రత్యర్థి నాయకులు సైతం లేచి నమస్కారం పెట్టేంతగా అభిమానం సంపాదించుకున్న మంచి మనిషి. ఆయనే మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు.. ప్రగతికి చిరునామాగా పేరుగాంచిన శ్రీపాద రావు అనూహ్యరీతిలో ఇదే రోజు నక్సలైట్ల తూటాలకు బలయ్యారు. ఆ మహా నేత వర్ధంతి సందర్భంగా 'నినాదం' స్పెషల్ స్టోరీ...

ప్రజా నేతగా...

మార్చి 2, 1935లో కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందిన మౌళి పటేల్ రాధాకిష్టయ్య, కమల బాయి దంపతులకు శ్రీపాద రావు జన్మించారు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్లో పుట్టిన ఆయన ప్రాథమికవిద్య ధన్వాడ గ్రామంలో చేసి, ఎస్ ఎస్ సి వరకు మంథనిలో చదివారు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచా యతి ఇన్స్పెక్టర్గా కొన్ని రోజులు పని చేశారు. ఆ తరువాత న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలం పుతో ఎల్.ఎల్.బి. పూర్తి చేసి ప్రాక్టీసు ఆరంభించారు. తండ్రి మరణానంతరం స్వంత ఊరికి వచ్చిన శ్రీపాద వ్యవసాయమే వృత్తిగా చేసుకొని, గ్రామంలోనే ఉన్నారు. కొన్ని రోజుల తరువాత స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుండి సర్పంచ్‌గా పోటీ చేయాలని ప్రజలు ఒత్తిడిచేశారు. నాయ కత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద స్నేహితుల అండదండలతో రాజకీయం రంగంలో అడుగుపెట్టారు. మొదటిసారి సర్పంచ్గా ఎన్నుకోబ డ్డారు. వరుసగా మరో మారు ఆయనకే ప్రజలు మద్దతు పలకడం తో రెండవ సారి ఎన్నికయ్యారు.. మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ఎల్ఎంబి చైర్మన్ పదవికి మంథని నుండి గెలిచారు. ఆయన రాజకీయ ఎదుగుదలకు ఆ చైర్మన్ ఎన్నిక ఎంతో ఉపకరించింది. గత నాయకులకు భిన్నంగా ఆయన ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట నష్టాలలో పాలు పంచుకొని ప్రజా నాయకునిగా ఎదిగారు. దీంతో



1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం లభించింది. అప్పుడే పురుడు పోసుకున్న తెలుగు దేశం పార్టీ ప్రభావం, ఎన్టీఆర్ ప్రభంజనం నేపథ్యంలోనూ శ్రీపాద విజయం సాధించారు. తెలుగుదేశం, సంజయ్ విచార మంచ్ ఉమ్మడి అభ్యర్థి పై సంచలన విజయం పొందారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగా ఎన్నికైన ఆయన.., శాసనసభ స్పీకర్ గా నియమితులై విమర్శకులతో సైతం ప్రశంశలు పొందారు. ఒకవైపు స్పీకర్ పదవి బాధ్యత నిర్వహిస్తునే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మాత్రం మరిచిపోకుండా, మరింత దగ్గరయ్యారు. విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారు. 1994 లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల్లో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో శ్రీపాదరావు పరాజయం పాలైనా ప్రజలకు మాత్రం దూరం కాలేదు. వారి మధ్య లోనే ఉంటూ వారికి తన శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటూ వచ్చారు. గెలిచిన తన ప్రత్యర్థి పైఇస్టారీతిన విమర్శలు చేయకుండా, హుందాగా వ్యవహరిం చారు. ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులను పట్టించుకునే క్రమంలోనే 1999 ఏప్రిల్ 13 న అన్నలు తుపాకి తూటాలతో ఆయన్ని విగత జీవిని చేశారు.

విమర్శకు గురైన కాల్పులు... ప్రజా నేతగా వెలుగొందుతున్న శ్రీపాదరావుపై నక్సల్స్ జరిపిన కాల్పులు అప్పట్లో తీవ్ర విమర్శలకు గురయ్యాయి. అభివృద్ధి కాముకుడిగా, ప్రజలు మెచ్చిన నేతగా పేరు సంపాదించిన శ్రీపాదరావును కాల్చి చంపడం వల్ల ప్రజల్లో అన్నలపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దుర్మార్గులను, రౌడీలను, ఇన్ఫార్మర్ల పేరిట హతమార్చే అన్నలు శ్రీపాదరావును చంపడం ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. ఒక్క మంథని ప్రాంతంలోనేకాక రాష్ట్రమంతటా నక్సలైట్ల పై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. కాగా శ్రీపాద రావును బుచ్చి పంతులు అని ఆ ప్రాంత ప్రజలు పిలిచేవారు.

ఆయన వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రస్తుతం ఆయన ఐటి, పరిశ్రమల శాఖల మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో కీలక భూమిక పోషిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా శ్రీపాదరావు జయంతిని అధికారికంగా చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేయడంతో మహానేత శ్రీపాదకు అరుదైన గుర్తింపునిచ్చినట్టయింది. నేడు 26వ వర్ధంతి సందర్భంగా ఆ ప్రజా నేతకు 'నినాదం' కుటుంబం సైతం నివాళి అర్పిస్తున్నది.

## నేషనల్ హెరాల్డ్ ఆస్తుల జప్తుకు సిద్ధం

ఇడి నోటీసులు




2వ పేజిలో..

**న్యూఢిల్లీ, (నినాదం):** నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తు క్రమంలో జప్తు చేసిన రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తులను స్వాధీనం చేసుకునేందుకు తాజాగా నోటీసులు జారీ చేసినట్లు 'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' ప్రకటించింది. గతంలోనే ఈ కేసులో సోనియా తదితరులను ఇడి విచారించింది.

## 3 నెలల్లోగా బిల్లులు ఆమోదించాల్సిందే..

2వ పేజిలో..

మంత్రిమండలి నిర్ణయాలు గవర్నర్ గౌరవించాలి

సుప్రీం తీర్పుతో 10బిల్లులపై తమిళనాడు గెజిట్ విడుదల



**న్యూఢిల్లీ, (నినాదం):** రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## సిట్టింగ్ జడ్జితో పిఆర్‌సి వేయాలి

గవర్నర్‌ను కోరిన ఉద్యోగుల సంఘం

2వ పేజిలో..

## రేపటి నుంచి ప్రత్యేకంగా సమ్మర్ ట్రైన్స్



2వ పేజిలో..

**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజలకు అదిరిపోయే శుభవార్త అందింది. రేపటి నుంచి సమ్మర్ స్పెషల్ ట్రైన్స్ ( ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారిక ప్రకటన చేసింది. విశాఖ నుంచి బెంగళూరు, తిరుపతి, కర్నూలు నగరాలకు మొత్తం 42 రైళ్లు నడపనుంది దక్షిణ మధ్య రైల్వే. రేపటి నుంచి మే నెల చివరి వరకు ఈ 42 ట్రైన్స్ అందుబాటులో ఉండనున్నట్లు అధికారులు తెలిపారు.


# అమోనియా లీక్...

Ammonia Gas Leak

## పలువురు కార్మికులకు అస్వస్థత

చుట్టుపక్కల గ్రామాలకు సైతం వ్యాపించిన అమోనియా గ్యాస్

**నెల్లూరు, (నినాదం):** జిల్లాలో అమోనియా లీక్ ఘటన కలకలం సృష్టించింది. టీపీ గూడూరు మండలం అనంతపురం గ్రామంలో అమోనియా లీకైంది. వాటర్‌బేస్ కంపెనీలో అమోనియా గ్యాస్ లీక్ కావడంతో.. ఊపిరాడక కార్మికులు హుటా హుటిన పరుగులు తీశారు. ఈ ఘటనలో 10 మంది కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. అనంతపురం చుట్టుపక్కల గ్రామాలకు సైతం అమోనియా గ్యాస్ భారీగా వ్యాపించింది. అమోనియా గ్యాస్ లీక్‌తో స్థానికులు భయాం దోళనకు గురయ్యారు. ముందు జాగ్రత్తగా అందరూ మాస్కులు ధరించారు. జనాలు ఇళ్లలోనే ఉండి తలుపులు, కిటికీలు వేసుకున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.



## బెంగాల్లో వక్ఫ్ చట్టం అమలు కాదు

నిరసనల నేపథ్యంలో సిఎం మమత వెల్లడి

అల్లర్లను అణచడంలో మమత విఫలమయ్యిందన్న బిజెపి

2వ పేజిలో..

## ప్రముఖ కథక్ నృత్యకారిణి కుముదిని లఖియా కన్నుమూత



## ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత కొండల్ గౌడ్

అవార్డు ప్రదానం చేసిన రిటైర్డ్ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ





**హైదరాబాద్, (నినాదం):** తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది ప్రతిష్ఠాత్మకంగా అందజేస్తున్న ఉగాది పురస్కారాల్లో ఈ సంవత్సరం సీనియర్ జర్నలిస్ట్ కొండల్ గౌడ్‌కి ఉత్తమ జర్నలిస్టుగా ఎంపికై రాష్ట్ర స్థాయిలో గౌరవం పొందారు. ఈ అవార్డు విశ్లేషణత్మక జర్నలిజం ద్వారా చేసిన అపూర్వమైన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డుకి ఎంపికయ్యారు.

శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుప్రీంకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ చేతుల మీదుగా ఎస్ ఎన్‌చారి ఈఅవార్డును అందుకున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి జర్నలిజం రంగంలో విశేష సేవలందించిన 100మంది జర్నలిస్టులు వివిధ విభాగాల్లో ఎంపిక వ్వగా, అందులో సామాజిక బాధ్యత విభాగంలో తొలి అవార్డును కొండలు గౌడ్ గారికి అందుకోవడం గర్వకారణంగా ఉందిఅన్నారు జర్నలిజం రంగంలో అపారమైన అనుభవాన్ని కలిగి ఉండగా, సామాజిక న్యాయం, పౌరుల సమస్యల పరిష్కారానికి అంకితంగా పనిచేశారు. ఈ అవార్డును స్వీకరిస్తూ మాట్లాడుతూ "ఈ గౌరవం నాకోసం మాత్రమే కాదు, నిబద్ధతతో జర్నలిజం చేస్తున్న ప్రతి జర్నలిస్టుకి, ప్రజా ప్రయోజనాల కోసం శ్రమిస్తున్న వారికి ఇది ప్రేరణ అని, జర్నలిజం వృత్తికి మరింత బాధ్యతతో పనిచేయా లని ఈఅవార్డు నాకుగుర్తుచేస్తోంది" అని వ్యాఖ్యానించారు. ఈఅవార్డు కార్య క్రమంలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేడవరపు రంగ నాయకులు, గౌరవ అతిథిగా సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు, ఆబ్ స్టా దర్బార్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అత్తా నిజాం బాబా, ఈదా స్పందన ఫౌం డేషన్ చైర్మన్ ఈదా శ్యాముల్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# టిటిడి గోశాలపై దుష్ప్రచారం తగదు

## భూమన వ్యాఖ్యలకు మంత్రినారాయణ ఖండన

**తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని ఎస్వీ గోశాలలో ఆవుల మరణాలపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రాజకీయలబ్ధి కోసం ఇలాంటి ఆరోపణలు నీచమని అన్నారు. తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారం చేయడం ద్వారా మత విద్వేషాలను రెచ్చగొట్టి అలజడి సృష్టించేందుకు కుట్ర చేస్తున్నారని ఆక్షేపించారు.**

**- అమరావతి, (నినాదం)**



భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేస్తూ టిటిడి ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. తితిదే గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను చూసుకుంటున్నారని చెప్పారు. గోవుల బాగోగులను తితిదే పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. గత ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే ఇప్పుడు గోశాలలో అధునాతన సదుపాయాలు కల్పించినట్లు నారాయణ తెలిపారు. వాటికి సకాలంలో దాణా తదితరాలు అందుతున్నా యని, వైద్యులు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. కారీ భూమన తమ హయాంలో ఏమైనా జరిగివుంటే ఇప్పుడు చెబుతున్నారేమో అని మంత్రి అన్నారు.

# జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

## ఎన్నికల ఖర్చు భారీగా తగ్గించుకోవచ్చు



గతంలో ఒకే దఫాలో ఎన్నికలు జరిగాయి

- కేవలం రాజకీయ కోణంతోనే జమిలిపై వ్యతిరేకత
- రాజకీయాల్లో భాషను జాగ్రత్తగా వాడాలి
- తిరుపతిలో ఒకేదేశం-ఒకే ఎన్నిక సదస్సులో వెంకయ్య

**తిరుపతి, (నినాదం):** జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఒకప్పుడు ఎన్నికలన్నీ కలిసే జరిగాయన్న విషయం మరచి మాట్లాడుతున్నారని అన్నారు. కలిసి ఎన్నికలు జరగడం దేశానికి మంచిదన్నారు. తిరుపతిలో 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' అంశంపై నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు. సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని చెప్పారు. కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు.

# 3 నెలల్లోగా బిల్లులు ఆమోదించాల్సిందే

**న్యూఢిల్లీ, (నినాదం):** తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై నాలుగు రోజుల క్రితం సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. 415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 10.54 గంటలకు సుప్రీంకోర్టు వెబ్సైట్లో ఉంచారు. కాగా, గవర్నర్లు పంపే బిల్లుపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లో కూడిన ధర్మాసనం తాజాగా తీర్పునిచ్చింది. ఏదైనా జాప్యం జరిగితే రాష్ట్రపతి భవన్ అందుకు కారణాలను రాష్ట్రాలకు వివరించాలని, నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి నుంచి స్పందన లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీంకోర్టు సూచించింది. రాజ్యాంగంలోని 200వ అధికారణ ప్రకారం మంత్రిమండలి సలహా సూచనల మేరకు గవర్నర్లు తప్పనిసరిగా వ్యవహరించాల్సి ఉంటుందని, రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేసే అధికారం గవర్నర్లకు లేదని మార్చి 8న ఇచ్చిన తీర్పులో సుప్రీం ధర్మాసనం తెలిపింది. నిర్దిష గడువులోగా గవర్నర్ చర్య తీసుకోకుంటే గవర్నర్ చర్య జ్యుడిషియల్ స్క్రూటినీని ఎదుర్కోవలిసి వస్తుందని హెచ్చరించింది. కాగా, గవర్నర్ తొక్కిపెట్టిన 10 బిల్లులకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పది చట్టాలను నోటిఫై చేసింది. ఇందుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేయడం రాజ్యాంగ చరిత్రలో ఇదే మొదటిసారి. శాసన సభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ సమ్మతించకపోవడం, పునఃపరిశీలనకు కూడా పంపకపోవడంపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, గవర్నర్ తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుపడుతూ ఆ 10 బిల్లులకు మార్చి 8న క్లియరెన్స్ ఇచ్చింది. ఈ క్రమంలో దేశ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ అనుమతి లేకుండా 10 బిల్లులు ఆమోదం పొందాయి. తమిళనాడుకు చెందిన పెండింగ్ బిల్లులు ఆమోదించినట్లుగా ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. తాజాగా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండానే 10 చట్టాలను నోటిఫై చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. అసెంబ్లీ ఆమోదం తెలిపిన బిల్లులను గవర్నర్ తన దగ్గరే ఉంచుకున్నారని.. దీనికి ఎలాంటి సమాధానం ఇవ్వలేదని ఆరోపిస్తూ స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వెనక్కి పంపిన బిల్లులను తిరిగి పంపితే.. రెండోసారి ఆమోదించి పంపినా ఆమోదం తెల్పలేదని పేర్కొంది. దీంతో సుప్రీం ధర్మాసనం.. ఆ బిల్లులు ఆమోదించినట్లుగా పేర్కొంది. ఈ సందర్భంగా గవర్నర్ తీరును తీవ్రంగా తప్పుపట్టింది. బిల్లులు ఆమోదించకుండా ఎందుకు తొక్కిపెట్టారని నిలదీసింది. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చరిత్రాత్మకమని తమిళనాడు సీఎం స్టాలిన్ అభివర్ణించిన సంగతి తెలిసిందే.

## ఇసుక దోపిడీ కోసం గుండ్లకమ్మ గేట్లు ధ్వంసం

**వైకాపా నేతలపై మంత్రి గొట్టిపాటి సంచలన ఆరోపణలు**

**బాపట్ల, (నినాదం):** ఇసుక దోపిడీ కోసమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గుండ్లకమ్మ గేట్లను విరగొట్టారని అంటూఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సంచలన ఆరోణలు చేశారు.. అధికారంలో ఉండగా వైకాపా నేతలు అనేక అరచకాలకు పాల్పడ్డారని మండిపడ్డారు.బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలో పర్యటించిన ఆయన.. బల్లికురవలో ఈర్ల గంగమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం సాగునీటి సంఘాల కమిటీ- సభ్యులతో మాట్లాడి దిశానిర్దేశర చేవారు.. ఎండాకాలం పూర్తి అయ్యేలోపు కాలువ పూడికతీత, మరమత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇక, ఈ సందర్భంగా మంత్రి గొట్టి పాటి మాట్లాడుతూ.. వ్యవసాయం సీజన్ నాటికి పంట కాలువలు రైతులకు అందుబాటు-లో ఉండేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.. గుండ్లకమ్మ చుట్టు- పక్కల గ్రామాల ప్రజలతో పాటు- రైతాంగాన్ని కాపాడుకుంటాం అన్నారు.. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక దోపిడీ కోసమే గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లను విరగొట్టారని ఆరోపించారు.. గుండ్లకమ్మ నుంచి వైసీపీ నేతలు కోట్లాది రూపాయిల ఇసుక దోపిడీ చేశారని విమర్శించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరమత్తుల కోసం నిధులు కేటాయించింది. గుండ్లకమ్మ ప్రాజెక్టులో 3 టీ-ఎంసీల నీటిని నిల్వ చేసి 20 లక్షల చేపపిల్లలను వదిలామని వెల్లడించారు.. జలాశయం మీద ఆధారపడి జీవించే వారికి జీవనోపాధి కలిస్తున్నాం అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు..

## వనజీవి రామయ్య మృతికి
# పలువురు సంతాపం

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఇరు రాష్ట్రాల సిఎంలు**



**హైదరాబాద్, (నినాదం):** వనజీవి రామయ్య మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన మరణ వార్త తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు, మాజీ సిఎం కెసిఆర్ తదితరులు తీవ్ర సంతాపం తెలిపారు. పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ప్రకృతి లేనిదే మనుగడ లేదని బలంగా నమ్మిన వ్యక్తి ఆయన అని చెప్పారు. వ్యక్తిగా మొక్కలు నాటి సమాజాన్నే ప్రభావితం చేసిన వ్యక్తి రామయ్య అన్నారు. ఆయన మరణం సమాజానికి తీరని లోటు- అని పేర్కొన్నారు. రామయ్య సూచించిన మార్గం నేటి యువతకు ఆదర్శమన్నారు. వనజీవి రామయ్య మరణం పట్ల భారాస అధినేత కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. పచ్చదనం పరిరక్షణ కోసం వనజీవి చేసిన కృషిని స్మరించారు. ఆయన మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యా వరణవేత్తను కోల్పోయిందన్నారు. పర్యావరణం కోసం ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని వివరించారు. హరితహారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆయన అందించిన సహకారం గొప్పదన్నారు. రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బెంగాల్లో వక్ఫ్ చట్టం అమలు కాదు

**కోల్‌కతా:** వక్ఫ్ సవరణ చట్టం పశ్చిమ బెంగాల్‌లో అమలు కాదని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం విస్పష్టంగా ప్రకటిం చారు. రాష్ట్రంలో హింసాత్మక నిరసనల నడుమ మమత ఈ ప్రకటన చేశారు. ప్రాణం విలువైనది, రాజకీయాల కోసం అల్లర్లను ప్రేరేపించకండి. అల్లర్లను ప్రేరేపించేవారు సమాజానికి హాని చేస్తున్నారని మమత 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. కొత్త చట్టంపై శుక్రవారం నిరసనలు వెల్లువెత్తినప్పుడు మాల్డా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో దౌర్జన్య సంఘటనలు ప్రజ్వరిల్లగా పోలీసు వ్యాన్లతో సహా అనేక వాహనాలకు నిప్పు పెట్టారు, భద్రతా దళాలపై రాళ్లు రువ్వారు, రోడ్లపై అవరోధాలు ఏర్పాటు- చేశారు. అనేక మందిని ఆగ్రహానికి గురి చేసిన ఆ చట్టాన్ని మేము చేయలేదని గుర్తు ఉంచుకోండి. ఆ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం చేసింది. కనుక మీకు కావలసిన సమాధానానికి కేంద్ర ప్రభుత్వాన్నే అడగండి' అని సిఎం అన్నారు. 'ఈ విషయమై మా వైఖరిని మేము స్పష్టం చేశారు. మేము ఆ చట్టాన్ని సమర్థించడం లేదు. మన రాష్ట్రంలో ఆ చట్టం అమలు జరగదు. మరి అల్లర్లు దేని గురించి' అని ఆమె అన్నారు. అల్లర్లను ప్రేరేపించేవారిపై చట్టపరమైన చర్య తీసుకోనున్నట్లు మమత స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనం కోసం మతాన్ని దుర్వినియోగం చేయజూస్తున్నారు. వారి మాటలకు లొంగకండని ఆమె అన్నారు. వక్ఫ్ చట్టం బెంగాల్‌లో అమలు చేయ బోమని పునరుద్ఘాటించారు.నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగి.. రోడ్లను దిగ్బంధించారు. వారిని ఆపడానికి ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై రాళ్లతో దాడులు చేయగా హింసాత్మక పరిస్థితి నెలకొంది. దీంతో 110 మందికి పైగా నిరసనకారులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. ఈనేపథ్యంలో మమత ఎక్స్ వేదికగా స్పందించారు. కాగా శుక్రవారం నుంచి కొనసాగుతోన్న నిరసనలపై భాజపా విమర్శలు గుప్పించింది. ఆందోళనలను అదుపులోకి తీసుకురావడానికి అవసరవయితే కేంద్ర సహాయం తీసుకోవాలని సూచించింది. ఇది నిరసన చర్యగా కనిపించట్లేదని.. సమాజంలోని ఇతర వర్గాలలో గందరగోళాన్ని వ్యాప్తి చేయడానికి కొన్ని అవాంఛనీయ శక్తులు చేస్తున్న ప్రయత్నాలని మండిపడింది.

## దమ్ముంటే ఆ ఎంపి ఎవరో చెప్పండి

**కెటిఆర్‌కు ఎంపి డికె అరుణ సవాల్**



**విజయవాడ, (నినాదం):** సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కాకరేపుతోంది.. మాజీ మంత్రి కేటీఆర్ ఈ వ్యవహారంలో కాంగ్రెస్, బీజేపీపై ఆరోపణలు గుప్పించారు.. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూనే.. ఓ బీజేపీ ఎంపీకి కూడా సంబంధం ఉందని కామెంట్ చేశారు.. ఈ నేపథ్యంలో కేటీఆర్‌పై బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఫైర్ అయ్యారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆమె.. కేటీఆర్‌కి దమ్ముంటే ఆ ఎంపీ పేరు చెప్పాలి కదా అని సవాల్ చేశారు.. ఎవరి గురించి మాట్లాడాడో చెప్పకుండా... ఒక ఎంపీ అని గాలివార్త చెప్తే సరిపోదు కదా. అని నిలదీశారు.. దక్షిణాదిపై భారతీయ జనతా పార్టీ ఫోకస్ పెట్టింది.. తెలంగాణలో మొన్న ఎన్నికల్లో విజయవంతంగా ఎనిమిది మంది ఎంపీలు గెలిచాం... ఆంధ్రాలో కూడా బీజేపీ ఎంపీలు గెలిచారన్న డీకే అరుణ.. ఆంధ్రలో ఎన్డీఏ ప్రభుత్వం ఉంది... తెలంగాణలో బీజేపీ స్వతంత్రంగా అధికారంలోకి రాబోతుందన్నారు.. ఏపీలో కూడా మళ్లీ ఎన్డీఏ అధికారంలోకి వస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఇద్దరూ ఒక్కటే కాబట్టి... తమిళనాడులో జరిగిన స్టాలిన్ సమావేశానికి వెళ్లారని విమర్శించారు.. తమిళనాడులో తండ్రీ కొడుకులే ఉండాలనుకుంటున్నారు కాబట్టి.. ఏదేదో కామెంట్ చేస్తున్నారు అంటూ ఎంపీ డీకే అరుణ మండిపడ్డారు..

## 85వేల వీసాలు ఇచ్చిన చైనా..

"భారత్‌లోని చైనా ఎంబసీ, కాన్సులేట్లు ఈ ఏడాది ఏప్రిల్ 9 వరకు భారతీయులకు 85వేలకుపైగా వీసాలు జారీ చేశాయి. చైనాను సందర్శించడానికి మరింతమంది భారత స్నేహితులకు స్వాగతం. సురక్షిత, స్నేహపూర్వక, స్ఫూర్తివంతమైన చైనాను అన్వేషించండి" అని ఫీహాంగ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మార్చిలో కూడా ఆయన ఈ తంహా పోస్టు చేశారు. అప్పటికే 50వేల వీసాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో వీసా ధరలపై తగ్గింపును డ్రాగన్ మరో ఏడాది పొడిగించిన సంగతి తెలిసిందే. 2025 డిసెంబరు 31 వరకు వీసా ఫీజుల తగ్గింపు కొనసాగుతుందని వెల్లడించింది. గంట ప్రయాణం ఒక్క నిమిషంలో.. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన వంతెనచైనాను సందర్శించే విదేశీయుల ప్రయాణ విధానాలను క్రమబద్ధీకరించడం కోసం ఈ చర్యలు చేపట్టామని దౌత్య కార్యాలయం అప్పట్లో వెల్లడించింది. గతేడాది ఈ వీసా ధరలను తగ్గించారు. అప్పటినుంచి సింగిల్ ఎంట్రీ వీసాలకు రూ. 2,900, డబుల్ ఎంట్రీ వీసాలకు రూ. 4,400 వసూలుచేస్తున్నారు. ఆరు నెలల గడువు ఉండే మల్టిపుల్ ఎంట్రీ వీసాకు రూ. 5900, సంవత్సరం, అంతకంటే పైబడి గడువు ఉండే మల్టీ ఎంట్రీ వీసా రూ. 8,800 చెల్లించాల్సి ఉంటుంది.గత అక్టోబర్ నుంచి చైనా నుంచి సానుకూల వైఖరి కనిపిస్తోంది. వాస్తవాధీన రేఖ వెంబడి ఉద్రిక్తతలను తగ్గించుకోవడం కోసం భారత్ , చైనా ఆ నెలలోనే కీలక గస్తీ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. దీని ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఇటీవల భారత ఆర్థిక వృద్ధి అమోఘం అంటూ చైనా కాన్సుల్ జనరల్ జువీ కొనియాడిన సంగతి తెలిసిందే. హిందీ చినీ భాయ్ భాయ్' అంటూ భారత్ సాధించిన విజయాలను ప్రస్తావించారు. ఇక అమెరికా ప్రతీకార సుంకాల వేళ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌కు స్నేహహస్తం చాచారు. భారత్‌తో కలిసి ఉమ్మడి భవిష్యత్తు లక్ష్యంగా పనిచేసే సమాజాన్ని నిర్మించాలని ఆశిస్తున్నట్టు చెప్పారు.

## అంబేద్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే

ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై రాష్ట్రస్థాయి కార్యాచరణ సమావేశానికి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరితో పాటు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హాజరయ్యారు. ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ... 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమసమాజ స్థాపనకు కృషి చేశారు. 2014 ఎన్నికల్లో విపక్షాలు మా పట్ల దుష్ప్రచారం చేశాయి. అంబేద్కర్‌ను గౌరవించింది బీజేపీ మాత్రమే. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయి. నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే. డీకే శివకుమార్ ముస్లిం మైనారిటీ-లకు 4??? అదనపు రిజర్వేషన్ ఇవ్వడానికి రాజ్యాంగాన్ని మార్చేస్తాం అన్నారు. శివకుమార్‌కు రాజ్యాంగం పట్ల ఉన్న గౌరవం ఇదేనా.. మీకోసం మార్చేస్తారా?' అని మండిపడ్డారు. అంబేద్కర్ జయంతి వేడుకలు రేపటి నుంచి 25వ తేదీ వరకూ జరపాలని నిర్ణయం తీసుకున్నాం. అంబేద్కర్ ఆశయాలను గ్రామగ్రామాలకూ తీసుకెళ్ళాలని నిర్ణయించారు. బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారనే కాంగ్రెస్ దుష్ప్రచారం వల్ల వచ్చిన అనుమానాలు లేకుండా చేయడానికే ఈ వేడుకలు. అంబేద్కర్‌ను ఓడించాలని నెహ్రూ అప్పట్లో ఆదేశించారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ రాజ్యాంగానికి తూట్లు- పొడిచింది. మోడీ దేశ అభివృద్ధి కోసం రాజ్యాంగ సవరణలు చేశారు. పార్టీ అధికారం కోసం ఏనాడూ బీజేపీ రాజ్యాంగ సవరణలు చేయలేదు. మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధి ధ్యేయంగా అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నది బీజేపీ. ఎన్డీఏ ప్రభుత్వ కృషిని గురించి ప్రజలకు తెలిసేలా చేయడం, అంబేద్కర్ స్ఫూర్తి తెలిపేలా చేయడం మా ధ్యేయం' అని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.

## ఉగ్రదాడులు జరిగే ప్రమాదం

**రాణాను విచారిస్తున్న సమయంలో నిఘా వర్గాల హెచ్చరిక**

**న్యూఢిల్లీ, (నినాదం):** దేశంలో ఉగ్రదాడులు జరగొచ్చని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ మేరకు రైల్వేశాఖను అప్రమత్తం చేశాయి. డ్రోన్, ఐఈడీతో దాడులు జరగవచ్చని సూచించాయి. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో హింస చెలరేగింది. రెండు చోట్ల రైల్వే స్టేషన్‌లోకి చొరబడి రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. వక్ఫ్ చట్టం వ్యతిరేకంగా అల్లర్లు సృష్టిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నా.. దీని వెనుక కుట్ర దాగి ఉన్నట్లుగా గవర్నర్ ఆనంద్ బోస్ అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఇప్పటికే పోలీసులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని అలర్ట్ చేశారు. ఉగ్రవాదులు నదీమార్గాల ద్వారా దేశంలోకి చొరబడ వచ్చని నిఘా వర్గాలు తెలిపాయి. ముంబై దాడుల నిందితుడు తహవూర్ రాణాను అమెరికా నుంచి ఢిల్లీకి తీసుకొచ్చాక.. నిఘా వర్గాలు హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే జమ్మూకాశ్మీర్‌లోని బోర్డర్‌లో ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నించగా.. ఇద్దరు ఉగ్రవాదులను మటుబెట్టారు. ఈ ఘటనలో ఒక సైనికుడు కూడా అమరుడయ్యాడు. నదీమార్గాల్లో తీవ్రవాదులు చొరబడవచ్చని చెప్పాయి. ముంబయి ఉగ్రదాడి కీలక కుట్రదారు తహవ్వుర్ రాణాను అమెరికా నుంచి భారత్‌కు తీసుకువచ్చి విచారిస్తోన్న తరుణంలో ఈఅలర్ట్ రావడం గమనార్హం.2008 నవంబర్ 26న 10మంది పాకిస్తానీ ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా ముంబయికి చేరుకొని.. సీఎస్ఎంటీ, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్ తదితర ప్రాం తాల్లో దాడులకు పాల్పడ్డారు. నవంబర్ 29 వరకు మారణ హోమం కొనసాగింది.ఈ ఘటనల్లో 18మంది భద్రతా సిబ్బంది సహా 166మంది ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయ పడ్డారు. అప్పటి యాంటీ టె-ర్రరిజం స్క్వాడ్ (ఏటీ-ఎస్) చీఫ్ హేమంత్ కర్కరే, ఆర్మీ మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్, ముంబయి అదనపు పోలీస్ కమిషనర్ అశోక్ కామ్టే, సీనియర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ విజయ్ సలాస్కర్‌లు అమరుల య్యారు. రాణా పాకిస్తాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి.

## జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

జమిలి ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందన్నారు. అధికారం పోతేకొన్నిపార్టీలు తట్టుకోలేకపోతున్నాయని, సంయ మనం కోల్పోతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలని వెంకయ్యనాయుడు సూచించారు. అలాగే రాజకీయనేతలు సంయమనంతో మాట్లాడా లని, నిందలు, అసభ్య పదజాలం ఉపయో గించే సంస్కృతి మంచిది కాద న్నారు.గత ఎన్నికలలో బూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవ రో మీకే తెలుసు అంటూ సెటైర్లు వేశారు. అసెంబ్లీలో అభివృద్ధి, సిద్ధాంతాలు, సమస్య లపై చర్చల కంటే నేతల బూతులు ఎక్కువ య్యాయి.. అసెంబ్లీలో బట్టలు చించుకుని కొట్టుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇంట్లో ఉండే అమ్మను, భార్యను తమ నేతలతో బూతులు తిట్టించి కొందరు రాక్షసానందం పొందారన్న ఆయ న.. నువ్వేనా.. మేం అంతే అంటూ మరి కొద్దిమంది బూతులు మాట్లాడుతున్నారని అన్నారు.

గత ఎన్నికలలో భూతులు మాట్లా డిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు.. ప్రజలు అందరూ ఆ నేతల బూతులు వినలేక.. పోలింగ్ బూత్ లోకి వెళ్లి ఓటు వేసి ఓడించారు.. బూతులు కంటే పోలింగ్ భూత్ గొప్పది..

బలమైనది అని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు ప్రజలకు అం దుబాటులో ఉండాలి.. భాషను జాగ్రత్తగా వాడాలి అని వెంకయ్య నాయుడు సూచిం చారు.. ఇక, ఉచిత పథకాలకు నేను వ్యతి రేకం... చదువు, వైద్యం మాత్రమే ఉచితంగా ఇవ్వాలి.. కానీ, ఉచితపథకాల వల్ల నష్టం తప్ప లాభం ఉండదు అన్నారు.. మరోవైపు, ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల సమ యం ఆదా,ఖర్చు ఆదాఅవుతుందన్నారు..

ఎన్నికల ఖర్చు వేలకోట్లుకు చేరింది.. నేను ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో ప్రజలు విరాళంగా కొంత డబ్బులు ఇచ్చారు.. నేను రూపాయల జేబులో నుండి తీయ లేదు.. ఒక్క రూపాయి జేబులో వేసుకోలేదని గుర్తుచేసుకున్నారు.. రాజకీయాల్లో కులం, ధనం, మతం లేకుండా చేయాలి.. కానీ, కులం, డబ్బులు, క్రిమినల్స్‌కి ఇప్పుడున్న పార్టీలు ప్రధాన్యత ఇస్తున్నాయన్నారు. ఇది విపరీత పరిణామాలకు దారితీస్తోందని గుర్తించాలని అన్నారు.

## టిటిడి గోశాలపై దుష్ప్రచారం

**మాజీ చైర్మన్ భూమనపై మండిపడ్డ మంత్రి ఆనం**

**కడప, (నినాదం):** టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్వీ గోశాలలో గోవులు మృతిచెందాయంటూ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఫైర్ అయ్యారు.. కడపలో మీడియాతో మాట్లాడిన ఆయన.. తిరుమలలో అన్ని పూజా కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయి... ఆగమ శాస్త్రము ప్రకారం అన్ని పూజా కార్యక్రమాలు చేపడుతున్నాం.. గోశాలలో కొన్ని ఆవులు చనిపోయాయని చేస్తున్న ప్రచారం గోబెల్స్ ప్రచారం మాత్రమేనని స్పష్టం చేశారు.. గోవుల విలువ తెలియని వ్యక్తులు ఈ ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోవును తల్లిగా భావిస్తారు... తల్లి లాంటి గోవుల పరిస్థితిని సీఎం, డిప్యూటీ- సీఎం ప్రతిరోజు పరిశీలిస్తున్నారు.. టీటీడీ గోశాలలో 230 మంది పరిచారకులు పనిచేస్తున్నారు... గోశాలలో అన్ని వసతులు ఉన్నాయని తెలిపారు. గోవులు వయసు పైబడి, అనారోగ్యంతో చనిపోయే ఘటనలను భూతద్దంలో చూపిస్తున్నారన్నారు మంత్రి ఆనం.. టీ-టీ-డీని, ప్రభుత్వాన్ని విమర్శించడమే వారు పనిగా పెట్టు-కున్నారని.. ఇది వారి అజ్ఞానానికే నిదర్శనం.. తల్లి గురించి మాట్లాడుతున్నారు మీరు.. మీకు మీ నాయకుడికి తల్లి గురించి తెలుసా? ఈ కొడుకుకు నేను ఎందుకు తల్లిగా ఉన్నానని బాధపడిన పరిస్థితి ఉంది కదా? అని ప్రశ్నించారు. అమ్మ అన్న పదానికి అర్థం తెలియని వ్యక్తి మీ నాయకుడు... టీ-టీ-డీలో ఎంత అవినీతిని మూట కట్టకున్నారో మీకు తెలుసా...? అని నిలదీశారు.. సనాతన ధర్మం గురించి, హిందూ ధర్మం గురించి నీ కుటు-ంబంలో నువ్వు అమలు చేస్తున్నావా..? అంటూ భూమన కరుణాకర్ రెడ్డిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విరుచుకు పడ్డారు..

## స్కంలకు టారిఫ్ సబ్సిడీ నిధుల విడుదలకు ప్రభుత్వం అనుమతి



**అమరావతి:** ఏపీలోని డిస్కంలకు టారిఫ్ సబ్సిడీ నిధుల విడుదలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మూడు ప్రాంతాల్లోని విద్యుత్ పంపిణీ సంస్థలకు రూ. 4,470 కోట్లు విడుదల చేసింది. వినియోగదారులకు బదలాయిస్తున్న టారిఫ్ సబ్సిడీ భరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2025-26 ఏడాది తొలి త్రైమాసికానికి నిధుల విడుదలకు పాలనా అనుమతి లభించింది. ప్రజలపై టారిఫ్‌ల భారం పడకుండా సబ్సిడీ మొత్తం బదలాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డిస్కం ఖాతాల్లో మొత్తం జమ చేయాలని పవర్ కోఆర్డినేషన్ కమిటీని ఆదేశించింది.


## కులాలు, మతాల మధ్య చిచ్చుపెడితే..

**మంత్రి కొల్లు రవీంద్ర మాస్ వార్నింగ్..**



**అమరావతి, (నినాదం):** కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఏపీ ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. సాక్షి ఛానెల్, పత్రికలో తప్పుడు కథనాలు ప్రసారం చేయిస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో క్రైస్తవులు, ముస్లింలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అందుకు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి, తిరుమలలో గోవుల మృతి అంశాలను వాడుకుంటున్నారని మంత్రి కొల్లు మండిపడ్డారు.

## నేషనల్ హెరాల్డ్
# ఆస్తుల జప్తుకు సిద్ధం



ఇప్పుడు ఆస్తుల జప్తుకు సిద్ధం అయ్యింది. ఢిల్లీ, ముంబయి, లక్నోల్లోని ఆస్తులపై ఈమేరకు నోటీసులను అతికించినట్లు ఇడి ఓ ప్రకటనలో తెలిపింది. సంబంధిత ఆస్తులను ఖాళీ చేయాలని, లేదా వాటికి వచ్చే అద్దెలను బదిలీ చేయాలని అందులో పేర్కొంది. పీఎంఎల్ఏ చట్టం కింద ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) ప్రచురణకర్తగా ఉంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ సహా కొందరు పార్టీ నేతలు ప్రమోటర్లుగా ఉన్న 'యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్' దానికి యాజమాన్య సంస్థ. కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయి పడ్డ రూ. 90 కోట్లను వసూలు చేసుకునే విషయంలో 'యంగ్ ఇండియన్'లో ఆర్థిక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా 2023 నవంబరులో సంబంధిత స్థిరాస్తులతోపాటు ఏజేఎల్‌లో ఈక్విటీ- షేర్ల రూపంలో ఉన్న 'యంగ్ ఇండియన్'కు చెందిన రూ. 90.21 కోట్లు జప్తు చేసింది. ఈ కేసులో సోనియా, రాహుల్ గాంధీలతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత పవన్ కుమార్ బన్సల్‌లను ఈడీ ఇప్పటికే విచారించింది. వారి స్టేట్‌మెంట్లనూ రికార్డు చేసింది. తాజాగా సంబంధిత స్థిరాస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసింది.

## సిట్టింగ్ జడ్జితో పిఆర్‌ఎసి వేయాలి

**గవర్నర్‌ను కోరిన ఉద్యోగుల సంఘం**

**అమరావతి, (నినాదం):** గత వైకాపా ప్రభుత్వం ఉద్యోగులను వేధించిందని ఏపీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.ఆర్. సూర్యనారాయణ అన్నారు. ఈ మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యోగులకు రూ. 25 వేల కోట్ల బకాయిలు అందాల్సి ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 6,200 కోట్లు- చెల్లించిందని చెప్పారు. ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. విశ్రాంత ఐఏఎస్‌తో కూడిన పీఆర్సీ వద్దు. సిట్టింగ్ జడ్జి లేదా ముగ్గురు సభ్యులతో పీఆర్సీ సంఘం వేయాలన్నారు. పీఆర్సీ ఇచ్చేంత వరకు ఐఆర్ ప్రకటించాలి. కనీసం ఒక్క డీఏ అయినా ప్రకటించాలి. సీపీఎస్ అంశంపై ఓ స్పష్టత ఇవ్వాలని గవర్నర్‌ను కోరారు.

## వనజీవి రామయ్య మృతిపై జగన్ దిగ్భ్రాంతి



తాడేపల్లి: వనజీవి రామయ్య మృతిపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు ఆయన చేసిన కృషి మరువలేనిది అంటూ ప్రశంసలు కురిపించారు.వనజీవి రామయ్య మృతిపై వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ..'ప్రకృతి ప్రేమికుడు, ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య గారి మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు ఆయన చేసిన కృషి మరువలేనిది. కోటి మొక్కలకుపైగా నాటి పుడమి తల్లికి ఆయన అందించిన సేవలు రేపటి తరానికి స్ఫూర్తిదాయకం. వనజీవి రామయ్యగారి ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తూ నివాళులు' అర్పించారు.

## వనజీవి మృతికి ప్రధాని దిగ్భ్రాంతి

**సంతాపం తెలుపుతో ఎక్స్‌లో పోస్ట్**

**న్యూఢిల్లీ, (నినాదం):** పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుస్థిరత కోసం గళం వినిపించిన వ్యక్తిగా రామయ్య గుర్తుండిపోతారని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలుగులో పోస్టు చేశారు. లక్షలాది మొక్కలు నాటడానికి,వాటిని రక్షించడానికి రామయ్య తన జీవితాన్ని అంకితమిచ్చారు. ఆయన అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల గాఢమైన ప్రేమనూ, భవిష్యత్ తరాలపట్ల బాధ్యతను ప్రతిబింబిస్తాయి. ఆయన చేసిన కృషి.. యువతలో మరింత సుస్థిరమైన హరిత గ్రహాన్ని నిర్మించాలనే తపనను ప్రేరేపిస్తూనే ఉంటుంది. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి' అంటూ రాసుకొచ్చారు.


## రేపటి నుంచి ప్రత్యేకంగా సమ్మర్ ట్రైన్స్



విశాఖపట్నం నుంచి బెంగళూరుకు ప్రతి ఆదివారం ప్రత్యేకంగా ట్రైన్స్ ఉంటాయి. అలాగే తిరుపతికి కూడా బుధవారం అందుబాటులో ఉండనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. కర్నూలుకు మంగళవారం ప్రత్యేకంగా ట్రైన్స్ ప్రారంభం కానున్నాయి. అలాగే హైదరాబాద్ నగరం నుంచి కూడా ఏపీకి ప్రత్యేక ట్రైన్స్ కూడా ప్రారంభం త్వరలోనే కాబోతున్నట్లు సమాచారం. ఆ దిశగా అధికారులు అడుగులు వేస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఏప్రిల్ మాసం చివర్లో రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ అలాగే తెలంగాణలలో అన్ని పాఠశాలలకు సెలవులు ఉండనున్నాయి. సమ్మర్ హాలిడేస్ ప్రారంభం.. కాగానే చాలామంది... తీర్థయాత్రలకు వెళ్తారు. విహారయాత్రలకు కూడా కొంతమంది వెళతారు. ఈ నేపథ్యంలోనే ప్రత్యేకంగా 42 ట్రైన్స్.. అందుబాటులోకి తీసుకువస్తున్నారు.

## నిడదవోలులో వైసిపికి షాక్

**జనసేన వశమైన మున్సిపాలిటీ**



**కాకినాడ,, (నినాదం):** తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మున్సిపాలిటీ జనసేన కైవసం చేసుకుంది. మున్సిపాలిటీలో 28 మంది కౌన్సిలర్లు ఉండగా.. ఇందులో 27 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ఒక తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ ఉండేవారు. అయితే, జనసేన పార్టీకి ఒక్క కౌన్సిలర్ కూడా లేకపోయినా మున్సిపాలిటీ జనసేన పార్టీ ఖాతాలోకి చేరింది. గత నెల 20వ తేదీన వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు 17 మంది సంతకాలతో ఛైర్మన్ ఆదినారాయణపై కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం నోటీ-సు ఇచ్చారు. అయితే, ఆ నోటీ-సు ఇచ్చినవారిలో ముగ్గురు కౌన్సిలర్లు జనసేన పార్టీలో చేరడంతో అవిశ్వాస తీర్మానానికి ఇచ్చిన నోటీ-సును జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తిరస్కరించారు. దీంతో నిడదవోలు మున్సిపాలిటీ జనసేన వశమైంది.. జనసేన పార్టీలో చేరిన 14 మంది కౌన్సిలర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి కందుల దుర్గేష్.. పార్టీ సిద్ధాంతాలు, డిప్యూటీ- సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆశయలకు ఆకర్షితులై.. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ తో కలిపి 14 మంది కౌన్సిలర్లు పార్టీలో చేరారని తెలిపారు. వీరందరి సహకారంతో నిడదవోలు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు మంత్రి కందుల దుర్గేష్. అయితే, నిడదవోలు కూడా జనసేన ఖాతాలోకి వెళ్లిపోవడంతో.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలినట్టు అయ్యింది..

## ప్రముఖ కథక్ నృత్యకారిణి
# కుముదిని లఖియా కన్నుమూత

**అహ్మదాబాద్, (నినాదం):** ప్రముఖ కథక్ నృత్యకారిణి కుముదిని లఖియా(95) కన్నుమూశారు. శనివారం ఉదయం అహ్మదాబాద్‌లో ఆమె మృతిచెందినట్లు కుటుంబసభ్యులు పేర్కొన్నారు. కుముదిని గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 1930లో జన్మించారు. ఈ నృత్య కళారూపాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు 1967లో అహ్మదాబాద్‌లో కదంబ సెంటర్ ఫర్ డ్యాన్స్ సంస్థను స్థాపించారు. ఇందులో ఆమె చేసిన కృషికి గాను 2025లో భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ పురస్కారంతో సత్కరించింది. అంతకుముందే పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డును కూడా అందుకున్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిలో అనుమానాల్లేవు

- అతను ప్రమాదంలోనే మరణించాడు
- ప్రయాణం మధ్యలో తరచూ మద్యం సేవించాడు
- ఐజి అశోక్ కుమార్



**రాజమండ్రి, (నినాదం):** పాస్టర్ ప్రవీణ్ మృతిపై వివిధ రకాలుగా దర్యాప్తు చేపట్టి అసలు విషయాలు గుర్తించామని, అతను కేవలం రోడ్డు ప్రమాదంలోనే మరణించాడని నిర్ధారణ అయ్యిందని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి రాజమహేంద్రవరంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఆయన హైదరాబాద్, కోదాడ, ఏలూరులో మద్యం దుకాణాలకు వెళ్లారు. దారిలో ఆయనకు 3 సార్లు చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయని వివరించారు. కీసర టోల్‌ప్లాజా వద్ద ఆయన అదుపుతప్పి కింద పడిపోయారు. సాయం చేసేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది వెళ్లారు. రామవరప్పాడు జంక్షన్ వద్ద ప్రవీణ్ పరిస్థితిని ఆటో డ్రైవర్ చూశారు. ట్రాఫిక్ ఎస్సై సూచనతో పార్కులో రెండు గంటలు నిద్రపోయారు. కండిషన్ బాగోలేదు, వెళ్లవద్దని చెప్పినా ఆయన వినలేదు. హెడ్‌లైట్ పగిలిపోవడంతో రైట్‌సైడ్ బ్లింకర్ వేసుకునే ప్రయాణించారు. ఏలూరులో ఆయన మద్యం కొనుగోలు చేశారు. మద్యం దుకాణానికి వచ్చినప్పటికే ప్రవీణ్ కళ్లజోడు పగిలిపోయి ఉంది. కొంతమూరు పైవంతెనపై కూడా ఆయన వేగంగా వెళ్లారు. ప్రమాదం జరిగిన స్థలంలో బుల్లెట్ వాహనం రోడ్డు పక్కకు దూసుకుపోయింది. ఆయన బుల్లెట్‌ను ఏ వాహనం కూడా ఢీకొనలేదు. బైక్‌కు, పక్కన వెళ్తున్న కారుకు చాలా గ్యాప్ ఉంది. ప్రమాద స్థలంలో రోడ్డు పనులు జరుగుతున్నాయి. కంకర రాళ్లు ఉన్నాయి. బుల్లెట్ పైకి ఎగిరి పాస్టర్ ప్రవీణ్‌పై పడిందని ఫోరెన్సిక్ నివేదిక చెప్పింది. ప్రమాదం జరిగినప్పుడు బండి ఫోర్త్‌గేర్‌లో ఉంది. ఇతర వాహనాలను ఢీకొనలేదని ఫోరెన్సిక్ నిపుణులు స్పష్టం చేశారని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ కేసుపై ఐజీ అశోక్ కుమార్, ఎస్పీ నర్సింహ కిషోర్‌లు శనివారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలు వెల్లడించారు. ఈ సంద ర్భంగా ఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. పాస్టర్ పగడాల ప్రవీణ్ గతనెల 24వ తేదీన మృతిచెందారని అన్నారు. టెక్నాలజీని ఉపయో గించుకొని ఈ కేసు దర్యాప్తు చేశామని చెప్పా రు. 26న డాక్టర్లు పోస్టుమార్టం చేశారని అన్నారు. హైదరాబాద్ ఫోరెన్సిక్స్ ల్యాబోరేటరీకి పంపామని తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ హైదరాబాద్ నుంచి బయలుదేరి రాజ మండ్రి వచ్చే వరకు సీసీ పుటేజ్ సేకరిం చామన్నారు. ఆయన ఫోన్‌లో మాట్లాడిన వారందరినీ విచారణ చేశామన్నారు. ప్రవీణ్ ఫోన్‌పే చేసిన వివరాలు సేకరించామని చెప్పారు.ఆయన కుటుంబ సభ్యులను విచారణ చేశామని తెలిపారు. ప్రవీణ్ దారిలో వెళ్తుండగా పలువురితో మాట్లాడారు. పలువురు సాక్షులను ప్రశ్నించి సమాచారం రాబట్టాం. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించాం. ప్రవీణ్ మృతిపై ఆయన కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయలేదు. సోషల్ మీడియాలో మాట్లాడిన వారు ఎలాంటి ఆధా రాలూ ఇవ్వలేదు. పోలీసుల దర్యాప్తుపై నమ్మకం ఉందని ప్రవీణ్ కుటుంబ సభ్యులు చెప్పారు. సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే. ప్రవీణ్ దారిలో ఆరు సార్లు యూపీఐ పేమెంట్లు చేశారు. ఆయన

నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం । తెలంగాణ
13 ఏప్రిల్ 2025
www.ninadam.co.in

# ప్రశ్నించే తత్వం రావాలంటే హక్కులు తెలియాలే

- రాజ్యాంగంపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు
- రాజ్యాంగంలో ఏముందో తెలియకపోవడం బాధాకరం
- మనువాద సిద్ధాంతాలను అమలు చేస్తున్న బీజేపీ
- అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస పార్టీ
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్






**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,ఏప్రిల్ 12(నినాదం):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రజలకు తెలిస్తేనే ప్రశ్నించే తత్వం వస్తుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బహుజన సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ స్తూపాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం, హక్కుల గురించి అవగాహన లేకుంటే ధైర్యం ఉండదన్నారు. ఈ క్రమంలోనే రాజ్యాంగంలోని విషయాలు ప్రజలకు తెలిస్తే మనల్ని ప్రశ్నిస్తారనే కుట్రలు దాగి ఉన్నాయన్నారు. రాజ్యాంగ నిర్మాణం జరిగి 75ఏండ్లు గడుస్తున్న రాజ్యాంగం కోసం ప్రజల్లోకి తీసుకెళ్లే పరిస్థితులు రావడం బాధాకరమన్నారు. అయితే ఇన్నేండ్లుగా పరిపాలన చేస్తున్న ప్రభుత్వాలకు రాజ్యాంగంపై చిత్తశుద్ధి లేదని, అసెంబ్లీ, పార్లమెంట్‌లో రాజ్యాంగం గురించి మాట్లాడటం, అవసరమైతే ఆర్టికల్ గురించి చెప్పడం తప్ప ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఆలోచన చేయలేదన్నారు. ప్రజలకు రాజ్యాంగం గురించి తెలియజేయాలనే తపనతోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. దేశంలోని ప్రజలకు సమాన హక్కులు కల్పించాలని, సమానంగా జీవించాలని రాజ్యాంగంలో పొందుపర్చి ఉందన్నారు.అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అగ్రవర్ణాలకు మనువాద సిద్ధంతాలను నూటికి నూరు శాతం అమలు చేస్తూ ఒక్క మతం కోసమే పని చేస్తుందన్నారు. కేవలం హిందుత్వాని ఎలా పెంచాలనే ఆలోచన తప్ప విద్యావకాశాలు, వ్యవసాయ రంగాలను ఎలా కాపాడాలనే ఆలోచన చేస్తలేదని ఆయన విమర్శించారు. ఆర్థికంగా విద్యాపరంగా పేదరికరంగాల్లో 50అంశాల్లో మనం వెనుకబడిపోయామని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఈ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అనేక అబద్ధాలు ఆడుతుందన్నారు. ఆనాడు గరీబ్ హటావ్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పాలనలో పేదరికం పోయిందా అని ఆయన ప్రశ్నించారు. ఈనాడు రాష్ట్రంలో సైతం అనేక అబద్ధాలు, మాయమాటలతో అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిందన్నారు. ప్రజలకు ఇచ్చిన ఒక్క వాగ్దానం కూడా పూర్తిగా అమలు చేయలేదని, ఈ ప్రభుత్వం మూలంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని ఆయన అన్నారు. అంబేద్కర్ వారసులు రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

**రాజ్యాంగాన్ని అవమానపర్చింది రెండు పార్టీలే..**
**– పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే, మంథని**

రాజ్యాంగానికి తూట్లు పొడిచింది కాంగ్రెస్ పార్టీ అయితే అవమానపర్చింది బీజేపీ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం కాటారం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ స్తూపాన్ని ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు అవమానపర్చిన రెండు పార్టీలు ఈనాడు రాజ్యాంగం బుక్కు పట్టుకోకుండా అంబేద్కర్ పేరు ఎత్తకుండా ఉండలేకపోతున్నారని అన్నారు. ఈనాడు బీజేపీ పార్టీ అంబేద్కర్ జయంతి అభియాన్ అనే కార్యక్రమాన్ని చేపట్టితే సంవిధాన్ బచావ్ అంటూ రాహుల్ గాంధీ యాత్రను చేపట్టారని ఆయన తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ఆనాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలో ఏముందో తెలుసుకోకపోతే చరిత్ర సృష్టించలేమని అన్నారు. 1950లో అమలులోకి వచ్చిన రాజ్యాంగం గురించి తెలియకుండా చేసింది కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానపర్చింది కూడా ఆ పార్టీనేనని అన్నారు. అదే పార్టీ ఈనాడు రాజ్యాంగం బుక్కు పట్టుకుని తిరుగుతాండ్లని ఎద్దేవా చేశారు. ఆనాడు అంబేద్కర్ అణగారిన వర్గాల గురించి ఆలోచన చేసి రాజ్యాంగం రాసి ఉండకపోతే ఈనాడు అగ్రవర్ణాలు, భూస్వాముల ముందు చెప్పులు చేతపట్టుకుని నడిచేవాళ్లమని ఆయన అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తే ఆర్టికల్ 19 బావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్నారని, ఈ రాష్ట్రంలో ముఖ్యంగా మంథని నియోజకవర్గంలో జరుగుతోందన్నారు. రాహుల్ గాంధీ పిలుపునిచ్చిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో ఎక్కడా మంథని ఎమ్మెల్యే కనబడటం లేదని, అభిమానులు ఇచ్చిన అంబేద్కర్ చిత్రపటాన్ని బలవంతంగా పట్టుకుంటున్నారని ఆయన అన్నారు. 40ఏండ్లు ఒక్క కుటుంబానికి అధికారం ఇచ్చిన ప్రజలకు ఏం చేశామనే ఆలోచన చేయడం లేదని, ఏం చేసిండ్లో ఎమ్మెల్యే చెప్పడం లేదని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాల్లో ఆలోచన, చైతన్యం తీసుకువచ్చేందుకే తమ ప్రయత్నాలు చేస్తున్నామని, ఏదైనా సాధించాలనే తపన, ఆలోచన లేకపోతే ఈ జన్మ వృధా అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఈ క్రమంలోనే అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణలు, రాజ్యాంగ స్తూపాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మహనీయుల మాసం సందర్భంగా దీక్ష చేపట్టిన ప్రతి ఒక్కరు గడపగడపకు వెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలన్నారు. భవిష్యత్ తరాల కోసమే తమ ఆలోచన ఉంటుందని, మహనీయుల చరిత్రను చాటి చెప్పి చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# మొరాయిస్తున్న సర్వర్.. పరేషాన్ అవుతున్న యువత

- గడువు సమీపిస్తుండడంతో ఆందోళన
- నేడు రేపు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినాలు
- ఇంకా దరఖాస్తు చేయని నిరుద్యోగులు ఎందరో
- ప్రభుత్వం గడువు పెంచేనా... మరోసారి అవకాశం కల్పించేనా..!




**కోదాడ,(నినాదం) :** కోదాడ నియోజకవర్గంలోని పలు మండలాల్లో నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస్ యువ కేంద్రం ద్వారా రుణం పొందాలనే ఆశతో మీసేవ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. యువత వారి ఆశలపై నీళ్లు చల్లేలా గత రెండు రోజులుగా మీసేవ సెంటర్లల్లో సర్వర్ మొరాయిస్తోంది. దీంతో గడువు సమీపిస్తుండటంతో ఏ చేయాలో పాలుపోని స్థితిలో యువత తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్నప్పటికీ, వాటి కాపీలను మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించడానికి వెళ్లిన వారికి కార్యాలయానికి తాళం వేసి ఉండటం మరింత నిరాశకు గురిచేస్తోంది. మండలకేంద్రంలో గ్రామాల నుంచి వచ్చిన యువతీ, యువకులు అధికారులు లేకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో వెను తిరుగుతున్నారు.

**కేవలం మిగిలింది రెండు రోజులే..**

ఇప్పటికే కుల, ఆదాయ ధృవపత్రాలు సకాలంలో అందక సతమతమవుతున్న నిరుద్యోగులకు, ఈ సర్వర్ సమస్య మరింత గుదిబండలా మారింది. కనీసం నెట్వర్క్ సక్రమంగా ఉన్నా కొంతమంది అయినా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేదని వారు వాపోతున్నారు. ఇక మిగిలింది కేవలం రెండు రోజులే. అందులో ఆదివారం సెలవు దినం సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు. దీంతో శనివారం ఒక్కరోజే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉండటంతో మీసేవ కేంద్రాలకు భారీగా తరలివచ్చిన యువత సర్వర్ బిజీగా ఉండటంతో నిస్సహాయంగా ఎదురుచూస్తున్నారు. "ఎన్ని ఆశలతో లోన్ కోసం ఎదురుచూస్తున్నాం! సర్వర్ సరిగా లేకపోతే మేమేలా దరఖాస్తు చేసుకోవాలి? ప్రభుత్వం ఇచ్చిన గడువు కూడా దగ్గరపడుతోంది. మాకు వేరే దారి లేదు," అంటూ తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు నిరుద్యోగ యువతీ,యువకులు.

**ఇక కొద్ది గంటలే సమయం...**

గడువు ముగియడానికి కేవలం కొద్ది గంటలే ఉండటంతో, అర్హులైన నిరుద్యోగ యువత రుణం కోసం దరఖాస్తు చేసుకోలేకపోతామోనని భయపడుతున్నారు.

ఈ నేపథ్యంలో, ప్రభుత్వం వెంటనే స్పందించి మీసేవ కేంద్రాల్లోని సర్వర్ సమస్యను పరిష్కరించాలని, దరఖాస్తు గడువును కనీసం ఈ నెల చివరి వరకు పొడిగించాలని నిరుద్యోగ యువత విజ్ఞప్తి చేస్తున్నారు. లేకపోతే, ఎన్నో ఆశలు పెట్టుకున్న తమ భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుందని వారు ఆందోళన చెందుతున్నారు.

**దరఖాస్తు గడువు పెంచాలి..**
**– బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం గడువును పెంచాలి .రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఈ బిసి నిరుద్యోగులు ఉపాధి కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని వరుసగా సెలవులు ఉండటంతో దరఖాస్తు చేసుకోవడానికి ఆన్లైన్ సర్వర్లు పనిచేయకపోవడంతో దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారని అందుకని ప్రభుత్వం పునరాలోచించి గడువు పెంచాలి. దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామంది పేదవారు ఉన్నారని వారందరికీ లక్ష రూపాయల ప్రభుత్వం మంజూరు చేయాలని ప్రభుత్వాలు ఏర్పడిన నాటి నుంచి పేదవారికి ఉపాధి రుణాలు అందలేదు.


**Unity Small Finance Bank Limited**
కార్పొరేట్ కార్యాలయము: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098
UNITY Small Finance Bank

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1. బాబు రావు ట్రాన్స్‌పోర్ట్, 2. సూర్యవంశీ దీపక్ 3. సూర్యవంశీ రత్నశీల<br>రుణ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005012766<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 10-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 09.12.2024<br>05-12-2024 నాటికి రూ. 26,03,019.31/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల మూడు వేల పంతొమ్మిది మరియు పైసలు ముప్పై ఒక్కటి మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి సర్కిల్ క్రింద కుత్బుల్లాపూర్ మండలం, సూరారం గ్రామంలోని సూరారం గ్రామం-1 వద్ద ఉన్న సర్వే నెం.108లోని 80.0 చ.గ.లు లేదా 66.88 చ.మీ.ల (వార్డు నెం.1 మరియు బ్లాక్ నెం.6 క్రింద కవర్ చేయబడి ఉన్నది) విస్తీర్ణము గల శిథిలావస్థమైన ఇంటి నెం. 06-384 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: ఇం.నెం. 6-339/1, పడమర: 30-0 వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇంటి నెం. 6-384/1, దక్షిణం: ఇంటి నెం. 6-385. | |
| 1) గంగ ఎలక్ట్రికల్స్ 2) జవ్వాజీ శ్రీనివాస్ 3) జవ్వాజీ జ్యోతి<br>రుణ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005013947<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 08-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 06.01.2025<br>03/01/2025 నాటికి రూ.1,01,58,316.36/- (రూపాయలు ఒక కోటి ఒక లక్ష యాభై ఎనిమిది వేల మూడు వందల పదహారు మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ (పూర్వపు బాలాపూర్ గ్రామ పంచాయతీ క్రింద) క్రింద, బాలాపూర్ రెవెన్యూ మండలం (పూర్వపు సరూర్ నగర్ రెవెన్యూ మండలం), బాలాపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.లు 348 మరియు 349 లలోని 250.83 చ.మీ.లకు సమానమైన 300 చ.గ.ల విస్తీర్ణము గల భూమితో 891 చ.అ.ల ఆర్.సి.సి. రూఫ్ ప్లింత్ ఏరియా కలిగిన ప్లాట్ నెం.లు 20 మరియు 20ఎ లోని ఇంటి నెం. 4-122 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: 25 వెడల్పు రోడ్, పశ్చిమం: ప్లాట్ నెం. 29 మరియు 30, ఉత్తరం: సర్వే నం.348 మరియు 349 లోని పొరుగువారి భూమి, దక్షిణం: ప్లాట్ నెం.21. | |
| 1) కౌండిన్యా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ 2) నాగరాజ్ గౌడ్ కె 3) కొప్పుల పెంటమ్మ<br>రుణ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005004703<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 09-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 09.01.2025<br>09/01/2025 నాటికి రూ.1509769.20/- (రూపాయలు పదిహేను లక్షల తొమ్మిది వేల ఏడు వందల అరవై తొమ్మిది మరియు ఇరవై పైసలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా తూప్రాన్, జెడ్‌పి మెదక్ ఎంపి తూప్రాన్, జిపి నాగులపల్లి పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, తూప్రాన్ మండలం, నాగులపల్లి గ్రామం వద్ద ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ 720.00 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియాలోని 245.81 చ.మీ.లకు సమానమైన లేదా 294.0 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం ఏరియా, జిపిహెచ్ నెం. 1-16 గల ఆర్.సి.సి. గృహము గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: సి సి రోడ్, పశ్చిమం: కె. రామచంద్రన్ రెడ్డి యొక్క ఖాళీ ప్రదేశం, ఉత్తరం: మెయిన్ రోడ్డు, దక్షిణం: చిట్టబోయిన దుర్గయ్య మరియు మల్లేష్ ఇల్లు. | |
| 1) మదీనా కిరణ్ అండ్ జనరల్ స్టోర్స్ 2) మహమ్మద్ అక్బర్ 3) మహమ్మద్ జుబేదా బేగం<br>రుణ ఖాతా నంబర్లు: - USFBWARLOAN000005007036<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 10-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 10.01.2025<br>10/01/2025 నాటికి రూ.2633296.80/- (ఇరవై ఆరు లక్షల ముప్పై మూడు వేల రెండు వందల తొంభై ఆరు మరియు ఎనభై పైసలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: వర్ధన్నపేట్ ఆర్ఓ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, వరంగల్, రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని, వరంగల్ జిల్లా, వర్ధన్నపేట్ (మం), కత్రియాల్ (గ్రా) వద్ద ఉన్న 242.00 చదరపు గజాలు లేదా 202.33 చదరపు మీటర్ల విస్తీర్ణం గల భూమిలోని సర్వే నెం. 566లో ఉన్న ఇం.నెం. 1-54/4 గల భూమి మరియు భవనము యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: కత్రియాల నుండి కదారిగూడెంకు పోవు రోడ్డు, దక్షిణం: బందారి యెల్లయ్య యొక్క ఓపెన్ ప్లేస్, తూర్పు: బందారి రాములు ఓపెన్ ప్లేస్, పడమర: బందారి యెల్లయ్య ఓపెన్ ప్లేస్. | |
| 1) మహాదేవ్ పేపర్ ప్రొడక్ట్స్, 2) ప్రశాంత్ పైల్లా 3) పైల్లా ప్రసన్న<br>రుణ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005007509 & USFBHYDMSME000000760<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 09-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 06.01.2025<br>05/01/2025 నాటికి రూ. 71,66,003.93/- (రూపాయలు డెబ్బై ఒకటి లక్షల అరవై ఆరు వేల మూడు మరియు తొంభై మూడు పైసలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: జి.పి. మోరిపిరాల, యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మాకూర్ (మం) మండలం, మోరిపిరాల గ్రామం, ఆత్మాకూర్ గ్రామం వద్ద ఉన్న 1011.717 చ.మీ.లకు సమానమైన లేదా 1210 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం ఏరియా, సర్వే నెం. 134/2/1లోని ఖాళీ భూమి (నివాస/వాణిజ్య జోన్) గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: పన్నాల ఇంద్రారెడ్డి భూమి, దక్షిణం: సామ సంజీవ రెడ్డి భూమి, తూర్పు: 33 అ.ల రోడ్డు, పడమర: పన్నాల ఇంద్రా రెడ్డి భూమి. | |
| 1) సాబా ఎంటర్‌ప్రైజెస్ 2) ఎండి అల్లాబక్ష్ 3) పర్విన్ బేగం 4) షామా ఎంటర్‌ప్రైజెస్<br>రుణ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005008752<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 09-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 06.01.2025<br>03/01/2025 నాటికి రూ.95,68,234.80/- (రూపాయలు తొంభై ఐదు లక్షలు అరవై ఎనిమిది వేల రెండు వందల ముప్పై నాలుగు మరియు ఎనభై పైసలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: ఆస్తి 1: రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి కూకట్‌పల్లి సర్కిల్ క్రింద, బాలానగర్ మండలం, ఫిరోజ్‌గూడ గ్రామం, గౌతమ్ నగర్ వద్ద ఉన్న బ్లాక్ నెం.6, 900 చ.అ.ల కట్టుబడి ప్రదేశం (గ్రౌండ్ + 2 అంతస్తులు) కలిగిన 55.0 చదరపు గజాలు లేదా 45.90 చదరపు మీటర్ల విస్తీర్ణం గల సర్వే నెం.19 భాగములోని ప్లాట్ నెం. 180/భాగములో ఇంటి నెం. 7-8-307/1/ఎస్ఆర్ & నెం. 7-8-307/1 యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: ప్లాట్ నెం.181, పడమర: ప్లాట్ నెం.180లోని భాగము, ఉత్తరం: 30-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: 10-0" వెడల్పు రోడ్డు. ఆస్తి 2: తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి (ఆర్ఓ), ఎస్.ఆర్.ఓ. యొక్క రిజిస్ట్రేషన్ అధికార పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి (పూర్వపు మెదక్) జిల్లా, పటాన్‌చెరు మండలం, ఇస్నాపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.లు 288, 289, 290, 291, 292, 293, 294, 315, 316 & 333 లోని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ (హెచ్ఎండిఎ) ఫైల్ పై అప్లికేషన్ నెం. 000454/SKP/LT/U2/HMDA/31122016 లోని లేఅవుట్ పర్మిట్ నెం. 000031/LO/PLG/HMDA/2020 తేది: 22-01-2020 క్రింద కవర్ చేయబడిన విర్తుసా సెలోసియా నెస్ట్‌లోని 300 చ.గజాలు లేదా 250.84 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఖాళీ ప్లాట్ నెం.170 యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: ప్లాట్ నెం.156, పశ్చిమం: 30-0 వెడల్పు రోడ్, ఉత్తరం: 30- 0" వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.169. | |
| 1) శివ సాయి వెజిటేబుల్ మార్కెట్ 2) యెనాబోయిన కృష్ణ 3) యెనాబోయిన కలమ్మ<br>రుణ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005003243<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 09-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 10.01.2025<br>07/01/2025 నాటికి రూ.10,27,560.96/- (రూపాయలు పది లక్షలు ఇరవై ఏడు వేల ఐదు వందల అరవై మరియు తొంభై ఆరు పైసలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: జి.పి ఐస్నాపూర్ క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, ఐస్నాపూర్ గ్రామం వద్ద ఉన్న 280 చ.అ.లు ఆర్.సి.సి. రూఫ్ ఏరియా మరియు 306 చ.అ.ల ఎ.సి. షీట్ రూఫ్ ఏరియా, 200.64 చ.అ.లకు సమానమైన లేదా 240 చ.గ.ల విస్తీర్ణము గల రెండు గదులు, ఒక హాలు మరియు ఓపెన్ ప్లేస్ కలిగి ఉన్న అస్సెస్‌మెంట్ నెం. 443, నెం. 3-29 (గ్రామకంఠం) గల గృహం యావదాస్తి. (మరియు ఇక్కడ జతపరచబడిన ప్రణాళిక) సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: 18-0" వెడల్పు రోడ్డు. దక్షిణం: బెజ్జెంకి దామోదర్ రెడ్డి ఇల్లు, తూర్పు: 20-0" వెడల్పు రోడ్డు. పశ్చిమం: నరల చంద్రయ్య ఇల్లు. | |
| 1) శ్రేయాన్స్ మటన్ అండ్ చికెన్ సెంటర్ 2) మొగిలి చినరాజయ్య 3) మొగిలి లత<br>రుణ ఖాతా నంబర్లు: - USFBWARLOAN000005010007<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 10-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 09.01.2025<br>09/01/2025 నాటికి రూ. 1577512.44/- (రూపాయలు పదిహేను లక్షలు డెబ్బై ఏడు వేల ఐదు వందల పన్నెండు మరియు పైసలు నలభై నాలుగు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్ రిజిస్ట్రేషన్ ములుగు వారి కార్యాలయ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కర్కపల్లి ఘన్‌పూర్ ములుగు మండలం, లక్ష్మారెడ్డిపల్లి గ్రామం వద్ద ఉన్న ఇం.నెం. 5-144 గల 637.33 చ.అ.ల ఎసిసి రూఫ్ ప్లింత్ ఏరియా కట్టుబడి ప్రదేశముతో 348.05 చ.మీ.లకు సమానమైన 416.28 చ.గ.ల విస్తీర్ణము గల భూమి యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: గడ్డం రాజశేఖర్ ఇల్లు, పడమర: దేవనూర్ శంకరయ్య యొక్క ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ముస్కుల రాజిరెడ్డి యొక్క ఖాళీప్రదేశం, దక్షిణం: జిపి రోడ్డు. | |
| 1) స్రవంతి డైరీ ఫార్మ్ 2) ప్రవీణ్ తిరుమల్ రెడ్డి 3) పుదోట స్రవంతి<br>రుణ ఖాతా నంబర్లు: - USFBWARLOAN000005002916, USFBWAR-LOAN000005006367 & USFBHYDLOAN000005012424<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 10-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 21.01.2025<br>21/01/2025 నాటికి రూ. 1,30,65,480.70/- (రూపాయలు ఒక కోటి ముప్పై లక్షలు అరవై ఐదు వేల నాలుగు వందల ఎనభై మరియు డెబ్బై పైసలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: ఆస్తి నం. 1: శ్రీ/శ్రీమతి/మెస్సర్స్ పుదోట శ్రావణ్‌కి చెంది ఉండి మరియు యజమానింపబడుతున్న తెలంగాణ 506330, వరంగల్ జిల్లా, గీసుకొండ మండలం, మరియాపురం గ్రామం, దోకల్ హవేలీ రెవెన్యూ, సర్వే నెం. 4641ఎ/12 (కొత్తది) 4541ఎ (పాతది) గల ఆస్తి యావత్తు. సరిహద్దులు:-ఉత్తరం: తుమ్మ జోగి రెడ్డి భూమి, దక్షిణం: రోడ్, తూర్పు: చర్చి యొక్క వ్యవసాయం భూమి, పడమర: రోడ్డు. ఆస్తి నెం.2 వరంగల్ రూరల్, సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలో మరియాపురం గ్రామ పంచాయతీ రోడ్డు పరిధిలోని వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం, ఊకల్ రెవెన్యూ గ్రామం హవేలీ వద్ద ఉన్న 791.70 చ.అ.ల ప్లింత్ ఏరియా మంగళూర్ టైల్స్, 347.33 చ.గ.లు (లేదా) 250.36 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 464లోని ఇంటి నెం. 1-402 గల ఖాళీ ప్రదేశముతో మంగళూర్ టైల్స్‌తో గృహం యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: తిరుమలరెడ్డి శౌరీలమ్మ ఇల్లు, పశ్చిమం: తిరుమలరెడ్డి మర్రెడ్డి ఇల్లు, ఉత్తరం: తిరుమలరెడ్డి మర్రెడ్డి యొక్క ఓపెన్ ప్లేస్, దక్షిణం: అల్లం స్లీవమ్మ యొక్క ఓపెన్ ప్లేస్. ఆస్తి నెం.3 రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (రూరల్) అధికరా పరిధిలోని వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం, మరియాపురం గ్రామ పంచాయతీ బోర్డు, ఊకల్ హవేలీ రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న జిపి ఇం.నెం. 1-40 మరియు 1-4ఎ గలఖాళీ ప్రదేశముతో ఆర్ సి సి ఇల్లు యావదాస్తి. విస్తీర్ణం: 241-11 చదరపు గజాలు, జోర్! 201-50 50, మీటర్లు, ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా: 167-50 చదరపు అడుగులు, ఆర్.సి.సి. మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా: 667-50 చదరపు అడుగులు. తనఖా ప్రకారం సరిహద్దులు: తూర్పు: తిరుమలరెడ్డి ఫ్రాన్సిస్ రెడ్డి ఇల్లు, పడమర: 2400 వెడల్పు రోడ్, ఉత్తరం: తిరుమలరెడ్డి మర్రెడ్డి ఇల్లు, దక్షిణం: ఎ.స్లీవమ్మ ఇల్లు. | |
| 1) శ్రీనివాస గార్మెంట్స్ 2) జెల్లా శ్రీనివాసులు 3) జెల్లా కృష్ణవేణి<br>రుణ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005008530<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 09-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 09.01.2025<br>09/01/2025 నాటికి రూ. 2,105,667.69/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల ఐదువేల ఆరువందల అరవై ఏడు మరియు పైసలు అరవై తొమ్మిది మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: తెలంగాణ, మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మండలం, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ, కండ్లకోయ గ్రామం వద్ద ఉన్న గ్రామకంఠం ఏరియాలోని 750.00 చ.అ.ల (గ్రౌండ్, మొదటి, రెండవ అంతస్తులు) ప్లింత్ ఏరియాతో 40 చదరపు గజాలు లేదా 33.44 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఇంటి నెం. 1-92 పిటిఐఎన్ 1230200195 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: అంజనేయులు ఇల్లు, పశ్చిమం: 60 వెడల్పు రోడ్డు, ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఓపెన్ ప్లేస్. | |
| 1) విఘ్నేష్ ఎంటర్‌ప్రైజెస్ 2) చింతల సురేష్ 3) చింతల స్వరూప<br>రుణ ఖాతా నంబర్లు: - USFBWARLOAN000005003736<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 10-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 10.01.2025<br>10/01/2025 నాటికి రూ. 3431971.35/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షలు ముప్పై ఒకటి వేల తొమ్మిది వందల డెబ్బై ఒకటి మరియు ముప్పై ఐదు పైసలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: సబ్ జిల్లా ఘన్‌పూర్ స్టేషన్ (2102) మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ అధికార పరిధి క్రింద చిన్నపెండియాల గ్రామ పంచాయతీ పరిధిలోని జనగాం జిల్లా, చిల్పూర్ మండలం, చిన్నపెండియాల గ్రామం వద్ద ఉన్న ఇంటి నెం. 8-38, సర్వే నెం. 21/సి గల 575 చ.అ.ల ఆర్.సి.సి. కట్టుబడిప్రదేశముతో భవనము, 177.811 చ.మీ.లకు సమానమైన 212.66 చ.గ.ల విస్తీర్ణము గల ఓపెన్ ప్లేస్‌తో గృహం యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: పూజారి ఉమా ఓపెన్ ప్లేస్, దక్షిణం: గ్రామ పంచాయతీ రోడ్డు, తూర్పు: ఎడ్ల నర్సయ్య ఇల్లు, పశ్చిమం: చుక్కా రవి ఇల్లు. | |

తేది: 13.04.2025, ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి- యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


# కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పోయింది



- పభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ శ్రేణులు ఒడిసి పట్టుకొని ప్రజలకు వివరించాలి
- పెబ్బేరు మండల రజతోత్సవ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసం పోయిందని ప్రభుత్వ వైఫల్యాలను టిఆర్ఎస్ రేణులు ఒడిసి పట్టుకొని ప్రజలకు వివరించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు శనివారం పెబ్బేరు మండల రజతోత్సవ సన్నాహక సమావేశం వనం రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పెబ్బేరు పట్టణాన్ని, మండలాన్ని నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి చేశామని అన్నారు.కేసీఆర్ పై అబద్ధపు ప్రచారం, మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఆరు గ్యారంటీలు, 420హామీలలో ఏ ఒక్కటి అమలు చేయకుండా అబద్దాలపై ప్రభుత్వం నడుపుతుందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో 20వేల మెగావాట్ల ఉత్పతి చేసి నిరంతరం విద్యుత్ ఇచ్చామని, నేడు 23వేల మెగావాట్ల కరెంట్ ఉత్పత్తి ఉన్న కోతలతో పంటలు ఎండిపోయి రైతులు నానా హరిగోసా పడుతున్నారని విమర్శించారు. గురుకుల పాఠశాలను కేసీఆర్ కార్పొరేట్ స్థాయిలో నడిపితే నేడు గురుకులాలు విద్యార్థుల ఆత్మహత్యలకు నిలయంగా మారాయని ఆరోపించారు. రైతు భరోసా, రైతు భీమా, రైతు రుణ మాఫీ,ఆసరా పింఛన్లు రూ.4000, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, మహిళలకు రూ.2500, నిరుద్యోగ భృతి విద్యార్థులకు విద్యా భరోసా, విద్యార్థినిలకు స్కూటీలు, 2లక్షల ఉద్యోగాల వంటి హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో ఆత్మకూరు, పెబ్బేరు రెండు ఆర్.డి.ఓ కార్యాలయాల కోసం కృషి చేశామని, రాబోవు ప్రభుత్వంలో ఖచ్చితంగా పెబ్బేరు లో ఆర్.డి.ఓ కార్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ప్రభుత్వాన్ని మెడలు వంచి అమలు చేసేందుకు తలపెట్టిన వరంగల్ రజతోత్సవ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కేసీఆర్ కు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, వైస్ చైర్మన్ కర్రెస్వామి, దిలీప్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మండల అధ్యక్షులు వెంకటస్వామి, జగన్నాతం నాయుడు, పెద్దింటి వెంకటేష్, ఎద్దుల సాయికుమార్, రాజశేఖర్, గౌడ్ నాయక్, కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎల్లా రెడ్డి, ఎల్లస్వామి, వేణు, మాజీ మార్కెట్ చైర్మెన్ విశ్వరూపం, సునీల్ వాల్మీకి, మాజిద్, వడ్డే రమేష్, శివ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు


# ఘనంగా వీర హనుమాన్ విజయయాత్ర



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 12(నినాదం న్యూస్) :** హనుమాన్ జయంతి పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వీర హనుమాన్ విజయ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ పాల్గొన్నారు. దీంతో జిల్లాలో ఒక్కసారిగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి

- రెండు జాతీయ పార్టీలు ఒకటి చెప్పులు మోస్తది, ఇంకోటి సంచులు మోస్తది
- బీఆర్ఎస్‌పై కోపంతో కాళేశ్వరం పక్కన పెట్టారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శాసనసభ్యులు కేటీఆర్



**కరీంనగర్, ఏప్రిల్ 12(నినాదం న్యూస్)** బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. . ఈ సందర్భంగా గులాబీ శ్రేణులు దండుగా కదిలి వచ్చి సభను విజయవంతం చేయాలన్నారు కేటీర్ అన్నారు. 25సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ధన్యవాదములు తెలిపారు.టీఆర్ఎస్ పార్టీకి ఈ సంవత్సరం కీలకం అవుతుంది అన్ని, పార్టీలు,మా పార్టీ కి శాపనార్తలు పెట్టారు. పార్టీలు వచ్చినవి పోయినవి కానీ ప్రజల లో నిలబడిన పార్టీ ఒకటి తెలుగుదేశం,తరువాత బిఆర్ఎస్అని జెండా మారలేదు ఏ ఎజెండా ఒక్కటే ప్రతి సంవత్సరం లాగే, ఈ సంవత్సరం వార్షికోత్సవ సభ కు ప్రభుత్వం మాకు అనుమతి ఇప్పటికి ఇవ్వలేదు అన్నారు. 1250ఎకరాల లో మీటింగ్ 10ఎకరాలలో పార్కింగ్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని,2వేల మంది మా పార్టీ వాలంటీర్ లను నియమించమని తెలిపారు. మే నెలలో బిఆర్ఎస్ సభ్యత్వం ఉంటుందని, దసరా వరకు పార్టీ అధ్యక్షున్ని ఎన్నుకుంట మని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. 500 మంది చొప్పున మొత్తం రెండు వేల మందికి శిక్షణ కార్యక్రమం రెండు రోజులు ఉంటుందని అన్నారు. సంస్కృత కార్యక్రమలు ఉంటాయని, రెండు ఢిల్లీ పార్టీలు ఒక్కటి చెప్పులు మోసే పార్టీ మరొకటి సంచులు మోస్తదన్నారు. వాపోయారు. ఎల్ఎండి లో ఇప్పుడు 7టిఎంసి ల నీరు ఉన్నది ఎర్రటి ఎండలలో కూడా మా ప్రభుత్వం లో మత్తలు పడ్డావి ,కెసిఆర్ పై కోపం తో కాళేశ్వరం ను పక్కన పెట్టినారు సుంకి శాల టన్నలు కూలి పోయింది ఎస్ఎల్బిసి కూలి 8మంది చనిపోయారు కేవలం మా పార్టీ మీద కోపం తో కాళేశ్వరం రిపేర్ చేయడం లేదు. ఎచ్చియు భూములు కుదపెట్టి 10వేల కోట్లు తెచ్చినారు పీసీసీ ప్రెసిడెంట్ చెప్పిండు సఎం ఒక్కటీ చెప్పుతాడు ఏది నిజం చెప్పాలన్నారు. మీటింగ్ లో 10 లక్షల వాటార్ ప్యాకెట్స్. మజ్జిగ కూడా అందుబాటులో ఉచ్చమని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ ఏంఎల్ఏ లు రసమయి బాలకిషన్, పుట్ట మధు, విద్యసాగర్ రావు, కోరుకంటి చందర్, సతీష్ బాబు, ఏంఎల్ఏ లు గంగుల కమలాకర్, కౌశిక్ రెడ్డి, సంజయ్ కుమార్, ఎల్ రమణ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం సేకరణలో అస్పష్ట విధానం !

సంపాదకీయం

ధాన్యం కావచ్చు...పండిరచిన పంటలు ఏవైనా కావచ్చు...ఏటా రైతులకు తిప్పలు తప్పడం లేదు. పాలకులు మాటలే తప్ప క్షేత్రస్థాయిలో పథకాలు అమలు కావడం లేదు. కనీస మద్దతు ధరలు ప్రకటించినా వాటిని అమలు చేయడంలో శ్రద్ధ చూపడం లేదు. తాలు పేరుతో, దడవాయి పేరుతో దోచేస్తున్నారు. పంటలకు సకాలంలో రుణాలు అందడం లేదు. బ్యాంకులు కూడా పైకి చెప్పినంతగా ఉదారంగా ఉండడం లేదు. పంటరుణాలను ప్రైవేట్ వ్యక్తుల నుంచే తెచ్చుకోవాల్సి వస్తోంది. దళారులు కొన్న తరవాతే ప్రభుత్వ అధికారులు రంగప్రవేశం చేస్తారు. పంటల కోసం తెచ్చిన పెట్టుబడి అప్పులు తీర్చే తొందరలో ధాన్యాన్ని, పంటలను వచ్చిన రేటుకు, అంటే దళారు రేటుకు అమ్ముకోక తప్పడం లేదు. ఇదంతా క్షేత్రస్థాయిలో అధికారులకు తెలుసు. మార్కెట్ కమిటీలు పెట్టినా,సహకార సంఘాలు ఉన్నా.. ధాన్యం చేతికొచ్చే సమయానికి తిప్పలు పడక తప్పడం లేదు. పంట పెట్టినా ఇదే దుస్థితి ఉంది. కొనుగోళ్ల విషయంలో ఆందోళనలు రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా ఉందే తప్ప రైతులను ఆదుకునే విధానంలా ఉండడం లేదు. ఇందులో అన్ని పార్టీలు ఎవరికివారు తమ వంతు రాజకీయ లాభం కోరే పాత్ర పోషిస్తూ రక్తి కట్టిస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసాలకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా కనిపిస్తోంది. జానికి కేంద్రం తీరు కూడా ఏ మాత్రం సరిగా లేదు.ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. ధాన్యం కొనుగోళ్లే కాదు..అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. రైతులు బతకడానికి కష్టపడుతున్నారు. మనలను బతికించడానికి వారు వ్యవసాయం చేస్తున్నారు. కేంద్రం పెట్రో, డీజిల్,గ్యాస్ ధరలతో మొత్తంగా అన్ని సరుకుల ధరలు పెంచుతూ పోతున్నది. సామాన్యులు నానాయాతనలు పడుతున్నా పట్టించుకోవడం లేదు. అలాగే ధాన్యం ధరలను ఏటేటా పెంచడం లేదు. ఎవరికి వారు ధాన్యం ధరలు నిర్ణయించుకుని పరిస్థితి లేదు.నిజానికి రైతులు వ్యవసాయంపై జాతీయ విధానం రావాల్సిందే. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శక విధానం రావాలి. వ్యవసాయ దిగుమతులను తగ్గించుకుని..ఎగుమతులను పెంచుకోవాలి. వంటనూనెలను దిగుమతి ఆపేయాలి. దేశీయంగా నూనెలకు ప్రోత్సాహం ఇవ్వాల్సింది. ఇవన్నీ చర్చించడానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అన్ని రాష్ట్రాల్లో ఏకాభిప్రాయం రావాలి. కానీ అలా జరగడం లేదు. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చూసుకుంటున్నారే తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదు. రైతుల పట్ల ఎవరికివారు వివక్ష చూపడం లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతున్న ధాన్యం కొనుగోళ్ల మాత్రం సజావుగా సాగడం లేదు. ఇప్పుడు వడగళ్ల వానల కాలం. ధాన్యం కల్లాల్లోకి చేరకముందే తడిసి ముద్దవుతోంది. కల్లాల్లో కొన్నిసార్లు తడిసి కొట్టుకు పోతోంది. ఇదంతా దీనంగా రైతుల పరిస్థితి ఉంది. మార్కెట్లో పత్తి, మిర్చి, వరి తదితర పంటలు వచ్చినా.. ట్రాక్టర్లు బారులు తీరినా సక్రమంగా అమ్ముకుని ఇంటికి చేరుతామన్న ధైర్యం రైతుల్లో ఏ రోజూ కనిపించడం లేదు. పంజాబ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరహాలోనే దేశమంతటా ఒకే విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్రం తెలిపినా..ఏటేటా మాత్రం ధాన్యం అమ్మకాల వ్యవహారం ప్రహసనంగా మారుతోంది. తెలంగాణలో డీసెంట్రలైజ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం (డీసీపీ)లో బియ్యం సేకరిస్తున్నామని.. పంజాబ్ నుంచి నాన్ డీసీపీ విధానంలో సెంట్రల్ పూల్ ద్వారా బియ్యం సేకరించి ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ నేటిదాకా ఒకే విధానం అమల్లో ఉందని కేంద్ర అధికారులు చెప్పారు. తెలంగాణ అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తోందని గుర్తు చేశారు. తెలంగాణతోపాటు దక్షిణ భారతదేశం నుంచి ఎఫ్‌సీఐ సేకరించే బాయిల్డ్ రైస్‌ను సెంట్రల్ పూల్ కింద కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు పంపిస్తామని అధికారులు తెలిపారు. తెలంగాణ కూడా పశ్చిమ బెంగాల్, బిహార్‌లకు బాయిల్డ్ రైస్‌ను పంపుతుంది. తెలంగాణలో బాయిల్డ్ రైస్ వినియోగం లేనందున మొత్తం బియ్యాన్ని ఎఫ్‌సీఐకే పంపిస్తూ వస్తోంది. దేశంలో బాయిల్డ్ రైస్ బియ్యానికి డిమాండ్ లేకుండా పోయింది. అంతుకే రా రైస్ మాత్రమే సేకరిస్తున్నారు. నిజంగానే జాతీయ విధానం రావాలంటే అందుకు ప్రత్యామ్నాయంగా ఆయా రాష్ట్రాలను కలుపుకుని పోరాడాలి. అందుకే వరి,మిర్చి తదితరు పంటల కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏటా విమర్శల పర్వం కొనసాగుతూనే ఉంది. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని.. రైతులకు భరోసా కల్పించాలి. దీనిని కడవరకు ముందుకు తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాలదే. పడిరచిన పంటలకు గిట్టుబాటు ధరలు రావాలి. అసలే వడగళ్ల సీజన్‌లో ధాన్యం తడిసినా, చేలో నష్టపోయినా తక్షణం పరిహారం అందాలి. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వారితోనే చర్చించాలి. వారే తమ సమస్యలను వివరించగలరు. పాలకులు ఇన్నేళ్లయినా రైతుల సమస్యలపై అవగాహన కలిగి ఉండడం లేదు. ఈ విధానం పోవాలి. కేంద్ర,రాష్ట్రాలు కలసి పంటల కొనుగోళ్లపై సమగ్రంగా చర్చించాలి. రైతులకు ఏది చేస్తే లాభమో దానిని అనుసరించాలి. దానినే ఖరారు చేయాలి. అప్పుడే మార్పులు రాగలవు.

## విలువల కోసం పాటు పడిన ధీరుడు బి.పి.మండల్

మనస్సాక్షిని వంచింపలేక, విలువలకై పరితపించి, తాము నమ్మిన సిద్ధాంతాల నుండి దూరం కాలేక, ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమై, కుల తత్వాన్ని ఎట్టి స్థితిలో నూ ప్రదర్శింపక భారత దేశ చరిత్ర లో ప్రత్యేక స్థానాన్ని పొందిన మాన వతా వాది బి.పి.మండల్ గా ప్రసిద్ధులైన బిందేశ్వర ప్రసాద్ మండల్. భారత పార్లమెంట్ సభ్యులుగా , బీహార్ ముఖ్య మంత్రిగా, వెనకబడిన తరగుతుల కమిషన్ చైర్మన్ గా, పదవి లేవైనా , లక్ష్య సిద్ధికై వాటిని తృణప్రాయంగా భావించి ఆదర్శనీయులు అయినా రాయన. ధనిక జమీందారీ కుటుం బంలో జన్మించినా, వెనక బడిన వర్గా ల అభ్యున్నతికి రాజీలేని సిద్ధాంత పర పోరాటాలు చేసి, బీ సీ ల బాంధవునిగా చిర స్థాయిగా నిలిచి పోయారు మండల్. 1918 ఆగస్టు 25 న బీహార్ లోని బనారస్ లో యాదవ భూస్వామ్య కుటుం బంలో జన్మించి మాధేపురా జిల్లాలో ని మోరో గ్రామంలో పెరిగిన మండ ల్ మండే పురంలో ప్రాథమిక విద్యను, దర్భాంగాలో ఉన్నత విద్యను పూర్తి చేశారు. 1930లో పాట్నాలో ఇంటర్ పూర్తి చేసి, కలకత్తా ప్రసిడెన్సీ కళాశాలలో ఉన్నత విద్యాభ్యాసం కోసం చేరి, అనివార్య కారణాల వల్ల చదువు వదిలి పెట్టారు. 23వ ఏట జిల్లా కౌ కౌన్సిల్ కు , 1945 – 51 మధ్య మాధేపురాలో జీతం లేకుండా స్వచ్ఛందంగా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గా పని చేశారు. జాతీయ కాంగ్రెస్లో చేరి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు . బీహార్ శాసనసభకు 1952లో ఎన్నికై, అధికార పార్టీలో ఉంటూ, బీహార్ లోని కుర్మీలనే బీసీలపై రాజపు త్రుల దాడిని నిరసించి, తమ నియోజక వర్గంలో పామా గ్రామంలో దళితులపై, మైనా రిటీలపై పోలీసుల అత్యాచారాల గురించి మాటాడాలని మండల్ భా వించారు. కాని అధికార పక్షంలో ఉండి మాటాడ కూడదని ని సిఎం ఆదేశిస్తే, నమ్మిన విలువల కోసం పార్టీ నుండి వైదొలిగి, రామ్ మనోహర్ లోహియా , జయప్రకాశ్ నారాయణ్ స్ఫూర్తి ద్వారా సంయుక్త సోషలిస్టు పార్టీలో చేరి, ప్రతిపక్ష పాత్ర పోషించ డానికి వెనకాడలేదు. 1967లో సోషలిసు అభ్యర్థుల ఎంపికపై ఆయన సల్పిన కృషి, ప్రచారం కారణంగా 1962లో కేవలం 7 సీట్లకే పరిమితంగా ఉన్న పార్టీకి 1967 లో 69 సీట్లు రావడం ఆయన చిత్తశుద్ధికి తార్కాణం. బీహార్ ని ప్రప్రథమ కాంగ్రెసేతర ప్రభుత్వంలో ఎంపీ అయి ఉండీ, ఆరోగ్య మంత్రిత్వ బాధ్యతలు స్వీకరిం చారు. ప్రభుత్వంతో విభేదాల వల్ల కాంగ్రెస్ పార్టీ బయటి మద్దతు పొంది, 1968 ఫిబ్రవరి 1న ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్ మద్దతు పొంది ఉన్నా, సీనియర్ కాంగ్రెస్ నేతల అవినీతిపై అయ్యర్ కమిషన్ ద్వారా విచారణ జరిపిం చడంలో వెనకాడలేదు. కమిషన్ నివేదికను బయట పెట్ట రాదనే నాటి ప్రధాని ఇందిర ఒత్తిడితో రాజీ పడక పోవడం మూలాన అవిశ్వా సం, ఫలితంగా రాజీనామా చేయాల్సి వచ్చినా వెరవలేదు. "ఓట్లు సంపాదించడానికి కులపర విజ్ఞపులు చేసినా, ప్రభుత్వ నిర్ణయాలలో కులతత్వం సహించేది లేదని" స్పష్టం చేసిన ధీశాలి, నిష్పక్షపాతి ఆయన. 1967 మార్చి 5న సోషిత్ దళ్ (అణ గారిన ప్రజల పార్టీ) స్థాపించి, 1967 నుండి 70 వరకు లోకసభ సభ్యుడిగా, 1972 లో తిరిగి ఎన్నికై, నాటి సిఎం పాండే, మిథిలా విశ్వవిద్యాలయంలో కింది స్థాయి ఉద్యోగం నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఒకే కులానికి చెందిన వారిని నింపాలని ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 1974లో శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి, జయ ప్రకాశ్ నారాయణ్ నేతృ త్వంలో చేరి, అవినీతి వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషిం చారు. 1977లో జనతా పార్టీ పక్షాన లోకసభకు ఎన్నికై, 79 వరకు కొనసాగారు. ఎమర్జెన్సీ అనంతరం అధికారానికి వచ్చిన జనతా ప్రభుత్వం ఇందిరా గాంధీ పై కక్ష సాధింపును వ్యతిరేకించారు. ఇది మండల్ ఆదర్శ వ్యక్తిత్వ ఒక పార్శ్వం కాగా, సామాజిక, విద్య తదితర రంగాల్లో ఇతర వెకబడిన వర్గాల సమానత్వాన్ని ఆయన స్వప్న సాకారానికి అనన్య సామాన్య కృషి మరో పార్శ్వం. సామాజిక, ఆర్థిక, విద్యా మూలాలను కనుగొని, బీసీ కులాల వారు దేశంలో 52 శాతం ఉన్నారని, వారికి న్యాయ పరంగా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పిం చాలని కృషి చేశారు. 1979 జనవరి 1 న నాటి ప్రధాని మొరార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులతో పౌర హక్కుల కమిషన్ నియమించగా, మండల్ చైర్మన్ గా, 1980 డిసెం బర్ 31న నివేదిక అందజేశారు. అన్ని ప్రభుత్వ, విద్యా సంస్థలు ఇతర వెనక బడిన తరగతులు బిసి) అభ్యర్థులకు రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించాలని సిఫార్సు చేశారు. రిజర్వేషన్లు 50శాతం, మించరాదనే సుప్రీం కారు ఆదేశాలను అనుసరించి, ఎస్సీ ఎస్టీ లతో కలిపి 49 శాతం ఉండేలా బీసీ లకు 27శాతం రిజర్వేషన్లు ఉండాలని కమిటీ ద్వారా సిఫార్సు చేశారు. తర్వాత వచ్చిన ఇందిర ప్రభుత్వం అమలు చేయక పో గా దశాబ్దం తర్వాత విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రధాన మంత్రిత్వ పాలనలో అమలుకు నోచుకుంది.

# నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు

## మద్దతు ధరలను పట్టించుకోని అధికారులు - దళారులకు తక్కువ ధరలకే అమ్ముకోవాల్సిన దుస్థితి

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు నత్తనడకన సాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 20 రోజుల నుంచి వరి కోతలు సాగుతున్నాయి. ఇప్పటివరకు 12 వేల ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయి.43 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. కాని ఇందులో వంద మెట్రిక్ టన్నుల ధాన్యం కూడా నేటికీ కొనుగోలు చేయలేదు. ధాన్యం సేకరణకు జిల్లాలో 225 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు– చేసినా రైతులకు ఉపయోగపడడం లేదు. ఈ నెల మూడు నుంచి కొనుగోళ్లను ప్రారంభించామని అధికారులు ప్రకటించినప్పటికీ కేంద్రాల్లో పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించకపోవడంతో కొనుగోళ్లు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం సవాలక్ష నిబంధనలు విధించడం, కొనుగోలు కేంద్రాలకు సిబ్బంది రాకపోవడంతో అన్నదాతలకు దిక్కుతోచడం లేదు. వాతావరణ మార్పులు, ధాన్యం నిల్వ చేసుకునే వెసులుబాటు– లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇప్పటి వరకూ కేవలం 98 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ ఏడాది రబీ సీజన్‌లో కాకినాడ జిల్లాలో 1.62 లక్షల ఎకరాల్లో 1.45 లక్షల మంది రైతులు వరిని పండిరచారు. 5.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, తేమ శాతం తదితర నిబంధనల వల్ల రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. మరోపక్క సిబ్బంది కూడా కొనుగోలు కేంద్రాలకు పూర్తిస్థాయిలో రావడం లేదు. గత ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వేతనాలు కూడా ఇవ్వకపోవడంతో చాలామంది విధులకు గైర్హాజరవుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో కొన్నిచోట్ల సిబ్బంది హాజరవుతున్నప్పటికీ కొనుగోళ్లు మాత్రం నత్తనడకనే సాగుతున్నాయి. ఇప్పటి వరకు రెండు కేంద్రాల నుంచి 98 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయడం కేంద్రాల పనితీరుకు నిదర్శనం. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సరిగా పనిచేయకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం సాధారణ రకం క్వింటాలు రూ.2,300, ఎ–గ్రేడ్ రకానికి రూ.2,320 మద్దతు ధరగా ప్రకటించింది. ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం 75 కిలోలకు సాధారణ రకానికి రూ.1725, ఎ–గ్రేడ్ రకానికి రూ.1740 రావాల్సి ఉంది. కానీ దళారులు రూ.1,400 మించి కొనుగోలు చేయడం లేదు. కోతలు కోసిన తర్వాత తేమ శాతం ఎక్కువగా చూపించి రూ.1000కే అడుగుతున్నారని పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని పలువురు రైతులు చెబుతున్నారు. బస్తాపై రూ.340 నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చి నిబంధనలను సడలించి మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతాంగం కోరుతోంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఇంకా సేకరించడం లేదని రైతులు వాపోతున్నారు. సాధారణ రకం మద్దతు ధర ప్రకారం (75 కిలోలు) రూ.1,740 అని చెబుతున్నారు. ప్రయివేటు వ్యాపారులకు రూ.1,400కు అమ్ముకోవాల్సి వచ్చింది. ఒక్కో బస్తాపై



రూ.340 నష్టపోవాల్సి వచ్చింది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనలు సడలించి మద్దతు ధర అందించి రైతులను ఆదుకోవాలి.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది ఎవరూ అందుబాటులో ఉండడం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయివేటు– వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. తేమ శాతం పేరుతో వారు తక్కువ ధర చెల్లిస్తున్నారు. వాతావరణ మార్పులు, ధాన్యం దాచుకునే వీలు లేకపోవడంతో తక్కవ రేటుకే అమ్ముకోవాల్సి వస్తోంది.

# దివికేగిన వనజీవి...

**ఖమ్మం, (నినాదం):** రామయ్య మృతితో ప్రకృతి ప్రేమికులు శోక సంద్రంలో మునిగిపోయారు. రామయ్యను కడసారి చూడటానికి జనం భారీగా తరలి వచ్చారు. బీఆర్‌ఎస్ మాజీ ఎంపీ సంతోష్, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సహా పలువురు రాజకీయ నేతలు రామయ్య మృతిపట్ల సంతాపం తెలిపారు. 1937, జూలై 1న దరిపెల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు రామయ్య జన్మించారు. ఆయన ఇంటిపేరు దరిపల్లి రామయ్య అయినప్పటికీ వనజీవిగా మార్చుకున్నారు. ఆయనను చెట్ల రామయ్య అనికూడా పిలుస్తారు. 50 ఏండ్లుగా అలుపెరగకుండా విత్తనాలు చల్లుతూ మొక్కలు పెంచేందుకు ప్రయత్నించారు. వేసవిలో విత్తనాలు సేకరించి తొలకరి రాగానే వాటిని ఆయా ప్రాంతాల్లో చల్లుతుండేవారు. ఇలా 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా చెప్పగలరు వనజీవి. మూడు కోట్ల మొక్కలు నాటాలన్నదే తన లక్ష్యమని వనజీవి రామయ్య చెప్తుండేవారు. తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతి సాంఘీకశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశంగా చేర్చింది. అదేవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నది.రామయ్యకు భార్య జానమ్మ, నలుగురు సంతానం. ఓవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే.. నాలుగు దశాబ్దాలకు పైగా మొక్కలు నాటుతూ వచ్చారు. మనుమళ్లు, మనుమరాళ్లకు కూడా ఆయన చెట్ల పేర్లే పెట్టారు. ఒకామె పేరు చందనపుష్ప, ఇంకో మనుమరాలు హరిత లావణ్య. కుబంధపుష్ప అని ఇంకో పాపకు పెట్టాడు. మరో మనవరాలికి వనశ్రీ అని నామకరణం చేశారు. కోటికిపైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్య సేవలకుగాను పలు సంస్థలు అవార్డులతో సత్కరించాయి. 2005లో సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుంచి మనమిత్ర అవార్డులో ఇచ్చింది. యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. 1995లో భారత ప్రభుత్వం నుంచి వనసేవా అవార్డు లభించింది.

### రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయం

జీవితాంతం మొక్కలు నాటుతూ వన జీవిగా పేరు తెచ్చుకున్న పద్మశ్రీ వనజీవి రామయ్య గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. అయితే ఆయన మరణ వార్త తెలుసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు. మొక్కలు నాటి వాటిని జీవితాంతం రక్షించారు. రామయ్య కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి అంటూ పేర్కొన్నారు మోదీ. చెట్లను నాటి, వాటి రక్షణ కోసం వనజీవి రామయ్య తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మోదీ.. రామయ్య అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల ప్రేమ, భవిష్యత్తు తరాల పట్ల బాధ్యతను తెలియజేస్తుందన్నారు. ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన మరణ వార్త తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు, మాజీ సిఎం కెసిఆర్ తదితరులు తీవ్ర సంతాపం తెలిపారు. పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి పొంగులేటి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు, పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ విచారం వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య లక్ష్యం మహోన్నత మైనదని అన్నారు. మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారిన దర్పల్లి రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రపంచ పర్యావరణం కోసం సాగిన మానవ కృషిలో వనజీవిగా ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని కేసీఆర్ అన్నారు. అడవులు, పచ్చదనం అభివృద్ధి దిశగా నాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన.. తెలంగాణకు హరితహారం ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దర్పల్లి రామయ్య అందించిన సహకారం గొప్పదని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తు తరాలకు మనం అందించే సంపద హరిత సంపదే కావాలని, భౌతిక ఆస్తులు కావని పునరుద్ఘాటించారు. పచ్చని అడవులను ధ్వంసం చేస్తూ, వన్యప్రాణులకు నిలువనీడ లేకుండా ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న పర్యావరణ వ్యతిరేక ధోరణులను నిలువరించడానికి, వర్తమాన పరిస్థితుల్లో వేలాది వనజీవి రామయ్యల అవసరం ఉన్నదని స్పష్టం చేశారు. వనజీవి మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణ వేత్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేసారు. శోకంలో మునిగిన వారి కుటుంబ సభ్యులకు అభిమానులకు పర్యావరణ పరిరక్షకులకు కేసీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వనజీవి రామయ్య మృతి రాష్ట్రానికి, దేశానికి తీరని లోటని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కోటి మొక్కల ప్రధాత మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వనజీవి రామయ్య ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పారని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. వనజీవి మృతిపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్‌ఎస్ వద్దిరాజు రవిచంద్రం సంతాపం వ్యక్తంచేశారు. పద్మశ్రీ వనజీవి రామయ్యను కోల్పోవడం చాలా బాధాకరమని మాజీ ఎంపీ సంతోష్ కుమార్ అన్నారు. చెట్ల పెంపకం, పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితం చేసిన నిజమైన ప్రకృతి యోధుడని చెప్పారు. రామయ్య కుటు–ంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వనజీవి మృతిపట్ల సిద్దిపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంతాపం తెలిపారు. ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, వనజీవి దరిపెల్లి రామయ్య మృతి తీరని లోటన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుం బ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వృక్షో రక్షతి రక్షితః అన్న సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించి, మొక్కలను బిడ్డలవలే పెంచారు. ఇంటిపేరునే వనజీవిగా మార్చుకొని కోట్లాది మొక్కలకు ప్రాణం పోశారు. పర్యావరణ హితమే తన ఊపిరిగా భావించిన ఆయ న, ఆరోగ్యం సహకరించకున్నా మొక్కలు నాటే ఉద్యమాన్ని మాత్రం ఆపలేదు. వారి జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి. అలాంటి గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు.



## హత్య కాదు...ప్రమాదమే!

దారిలో ఆయనకు 3 సార్లు చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయని వివరించారు. కీసర టోల్‌ప్లాజా వద్ద ఆయన అదుపుతప్పి కింద పడిపోయారు. సాయం చేసేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది వెళ్లారు. రామవరప్పాడు జంక్షన్ వద్ద ప్రవీణ్ పరిస్థితిని ఆటో డ్రైవర్ చూశారు. ట్రాఫిక్ ఎస్సై సూచనతో పార్కులో రెండు గంటలు నిద్రపోయారు. కండిషన్ బాగోలేదు, వెళ్లవద్దని చెప్పినా ఆయన వినలేదు. హెడ్‌లైట్ పగిలిపోవడంతో రైట్ సైడ్ బ్లింకర్ వేసుకునే ప్రయాణించారు. ఏలూరులో ఆయన మద్యం కొనుగోలు చేశారు. మద్యం దుకాణానికి వచ్చినప్పటికే ప్రవీణ్ కళ్లజోడు పగిలిపోయి ఉంది. కొంతమూరు పైవంతెనపై కూడా ఆయన వేగంగా వెళ్లారు. ప్రమాదం జరిగిన స్థలంలో బుల్లెట్ వాహనం రోడ్డు పక్కకు దూసుకుపోయింది. ఆయన బుల్లెట్‌ను ఏ వాహనం కూడా ఢీకొనలేదు. బైక్‌కు, పక్కన వెళ్తున్న కారుకు చాలా గ్యాప్ ఉంది. ప్రమాద స్థలంలో రోడ్డు పనులు జరుగుతున్నాయి. కంకర రాళ్లు ఉన్నాయి. బుల్లెట్ పైకి ఎగిరి పాస్టర్ ప్రవీణ్‌పై పడిరదని ఫోరెన్సిక్ నివేదిక చెప్పింది. ప్రమాదం జరిగినప్పుడు బండి ఫోర్త్‌గేర్‌లో ఉంది. ఇతర వాహనాలను ఢీకొనలేదని ఫోరెన్సిక్ నిపుణులు స్పష్టం చేశారని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ కేసుపై ఐజీ అశోక్ కుమార్, ఎస్పీ నర్సింహ కిషోర్‌లు శనివారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలు వెల్లడిరచారు. ఈ సందర్భంగా ఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. పాస్టర్ పగడాల ప్రవీణ్ గతనెల 24వ తేదీన మృతిచెందారని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఈ కేసు దర్యాప్తు చేశామని చెప్పారు. 26వ తేదీన డాక్టర్లు పోస్టుమార్టం చేశారని అన్నారు. హైదరాబాద్ ఫోరెనిక్స్ ల్యాబోరేటరీకి పంపామని తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ హైదరాబాద్ నుంచి బయలుదేరి రాజమండ్రి వచ్చే వరకు సీసీ పుటేజ్ సేకరించామని అన్నారు. ఆయన ఫోన్‌లో మాట్లాడిన వారందరినీ విచారణ చేశామన్నారు. ప్రవీణ్ ఫోన్ పే చేసిన వివరాలు సేకరించామని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులను విచారణ చేశామని తెలిపారు. ప్రవీణ్ దారిలో వెళ్తుండగా పలువురితో మాట్లాడారు. పలువురు సాక్షులను ప్రశ్నించి సమాచారం రాబట్టాం. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించాం. ప్రవీణ్ మృతిపై ఆయన కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయలేదు. సోషల్ మీడియాలో మాట్లాడిన వారు ఎలాంటి ఆధారాలూ ఇవ్వలేదు. పోలీసుల దర్యాప్తుపై నమ్మకం ఉందని ప్రవీణ్ కుటుంబ సభ్యులు చెప్పారు. సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే. ప్రవీణ్ దారిలో ఆరుసార్లు యూపీఐ పేమెంట్లు చేశారు. ఆయన శరీరంలో మద్యం ఆనవాళ్లు ఉన్నాయని ఎఫ్‌ఎస్‌ఎల్ నివేదిక చెప్పిందని ఐజి వివరించారు.

# జలియన్ వాలా బాగ్ సంస్మరణ దినం

1919, ఏప్రిల్ 13... భారత దేశ చరిత్రలో దుర్దినం. బ్రిటిష్ పాలకుల దమన కాండకు పరాకాష్టగా చరిత్ర సాక్ష్యంగా నిలిచిన చీకటి దినం. భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో అత్యంత దురదృష్టమైన, హేయమైన సంఘటన జలియన్ వాలాబాగ్ ఉదంతం. నాటి బ్రిటిష్ పాలకుల కిరారక్ చర్యలు వంద లాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన నేపద్యం. శతాబ్ద కాలం గడిచినా చెరగని నెత్తుటి మరకల జ్ఞాపకం. పంజాబ్, బెంగాల్ లో నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులు తున్న అసంతృప్తి (ముఖ్యంగా బాంబే మిల్ వర్కర్స్ లో), మొదలైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి యైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు. రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుస రించి బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. ఈ చట్టం ద్వారా తిరుగుబాట్లను అణిచి వేయడానికి వైస్రాయ్ లకు విశేష అధికారాలను కట్టబెట్టారు. ప్రెస్ నోళ్ళను కట్టేయడానికీ, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగుబాటుదారులుగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశ మైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టం పై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. జలియన్ వాలాబాగ్ దురంతం భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో జరిగిన అత్యంత దురదృష్టమైన సంఘటన. 1919, ఏప్రిల్ 13న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ లోగల స్వర్ణ దేవాలయం పక్కనే ఉన్న జలియన్ వాలాబాగ్ తోట లో దాదాపు 20 వేలమంది ప్రజలు సమావేశమైనారు. అది వైశాఖ మాసం, సిక్కులకు ఆధ్యాత్మిక నూతన సంవత్సరం. వారు అక్కడ సమావేశమవడానికి ముఖ్య కారణం, ప్రముఖ నేతలు ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉపన్యాసాలను వినడం, అనేక విమర్శలకు గురైన రౌలట్ చట్టం క్రింద సత్యపాల్, సైఫుద్దీన్ కిచ్లూ లను అక్రమంగా నిర్బంధించ డాన్ని, వారికి ప్రాంత బహిష్కరణ శిక్ష విధించడానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సార్వజనీన సమావేశం. వివిధ విభాగాలకు చెందిన 90 మంది సైనికులు (ఇండియన్ ఆర్మీ), వారితో బాటు రెండు ఆయుధా లతో కూడిన సురక్షిత వాహనాలు అక్కడికి వచ్చాయి. ఇరుకైన సందుల కారణంగా వాహనాలు బాగ్ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాలతోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసి ఉన్నాయి. ఏప్రిల్ 13, 1919 న బ్రిటీష్ సైనికులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశ మైన నిరాయుధులైన స్త్రీ, పురుష లు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. పంజాబ్ అమృత్ సర్ లోని 1919 ఏప్రిల్ 13 న జలియన్ వాలా భాగ్ లో శాంతియుతంగా వేల మంది సామన్య పౌరులు సమావేశం అయి ఉండగా పోలీసులతో చుట్టుముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడినవారని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు. తన ఆఫీసులో బ్రిగేడియర్ జనరల్ రెజినాల్డ్ డయ్యర్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం అతనికి తిరుగుబాటు విప్లవకారుల సేన ఎదురైనందున కాల్పులు జరుపవలసి వచ్చింది. డయ్యర్‌కు పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ మైకేల్ ఓడ్వయర్ ఇచ్చిన టెలిగ్రాములో "నీ చర్య సరైనదే. దానిని లెఫ్టినెంట్ గవర్నర్ సమర్ధిస్తున్నాడు" అని వ్రాసి ఉంది. ఈ ఉదంతంపై విచారణ జరపడానికి 1919లో "హంటర్ కమిషన్" ఏర్పరచారు. ఆ కమిషన్ సమక్షంలో డయ్యర్ – తనకు ఆ మీటింగ్ గురించి 12:40కి తెలిసిందనీ, దానిని నిలపడానికి తానేవిధమైన ప్రయత్నమూ చేయలేదనీ, అక్కడ సమావేశమైన గుంపు గనుక కనిపిస్తే కాల్పులు జరపాలనే ఉద్దేశంతోనే తాను అక్కడికి వెళ్ళాననీ – చెప్పాడు. "బహుశా కాల్పులు జరుపకుండా గుంపును చెదరగొట్టడం సాధ్యం అయ్యుండవచ్చునని నేను భావిస్తున్నాను. కాని వాళ్ళంతా మళ్ళీ తిరిగివచ్చి నన్ను అవహేళన చేసేవారు. నేను చేతగాని వాడిన య్యుండేవాడిని." —హంటర్ కమిషన్ సమక్షంలో డయ్యర్ పేర్కొన్నాడు. అంతే గాకుండా ఆ స్థలంలోనికి వాహనాలు వెళ్ళగలిగితే తాను మెషిన్ గన్లతో కాల్పులు జరిపించి ఉండేవాడినని, కాని ఇరుకైన సందులలోకి సాయుధ వాహనాలు వెళ్ళడం కుదరలేదని చెప్పాడు. భారతదేశంలో దీనికి ప్రతిగా తీవ్రమైన ఆగ్రహావేశాలు వ్యక్తమ య్యాయి. పంజాబ్ లో జరుగు తున్న స్వాతంత్ర్యోద్యమానికి మరింత ఆజ్యం పోసింది. 1920 లో గాంధీజీ ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా సహాయ నిరాకరణో ద్యమం ప్రారంభించడానికి నాంది పలికింది. భగత్ సింగ్ విప్లవ కారుడిగా మారడానికి కూడా ఈ సంఘటనే కారణం. విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్, బ్రిటీష్ ప్రభుత్వం తనకిచ్చిన సర్ బిరుదును ఇంగ్లండు ప్రభువుకు తిరిగి ఇచ్చివేశాడు. మొత్తమ్మీద ఈ సంఘటన స్వాతంత్ర్యోద్యమానికి మరింత స్ఫూర్తినిచ్చి వేగవంతం చేసింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

## ఇసుక దోపిడీ కోసం గుండ్లకమ్మ గేట్లు ధ్వంసం

• వైకాపా నేతలపై మంత్రి గొట్టిపాటి సంచలన ఆరోపణలు



బాపట్ల, ఏప్రిల్12(నినాదం న్యూస్): ఇసుక దోపిడీ కోసమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గుండ్లకమ్మ గేట్లను విరగొట్టారని అంటూఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సంచలన ఆరోణలు చేశారు.. అధికారంలో ఉండగా వైకాపా నేతలు అనేక అరచకాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజక వర్గంలో పర్యటించిన ఆయన.. బల్లికురవలో ఈర్ల గంగమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం సాగునీటి సంఘాల కమిటీ సభ్యులతో మాట్లాడి దిశానిర్దేశర చేవారు.. ఎండాకాలం పూర్తి అయ్యేలోపు కాలువ పూడికతీత, మరమత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇక, ఈ సందర్భంగా మంత్రి గొట్టి పాటి మాట్లాడుతూ.. వ్యవసాయం సీజన్ నాటికి పంట కాలువలు రైతులకు అందుబాటు-లో ఉండేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.. గుండ్లకమ్మ చుట్టు- పక్కల గ్రామాల ప్రజలతో పాటు- రైతాంగాన్ని కాపాడుకుంటాం అన్నారు.. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక దోపిడీ కోసమే గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లను విరగొట్టారని ఆరోపించారు.. గుండ్లకమ్మ నుంచి వైసీపీ నేతలు కోట్లాది రూపాయిల ఇసుక దోపిడీ చేశారని విమర్శించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరమత్తుల కోసం నిధులు కేటాయించింది. గుండ్లకమ్మ ప్రాజెక్టులో 3 టీ-ఎంసీల నీటిని నిల్వ చేసి 20 లక్షల చేపపిల్లలను వదిలామని వెల్లడించారు.. జలాశయం మీద ఆధారపడి జీవించే వారికి జీవనోపాధి కలిస్తున్నాం అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు..

## దమ్ముంటే ఆ ఎంపి ఎవరో చెప్పండి

• కేటీఆర్‌కు ఎంపి డికె అరుణ సవాల్



విజయవాడ, ఏప్రిల్12(నినాదం న్యూస్): సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కాకరేపుతోంది.. మాజీ మంత్రి కేటీఆర్ ఈ వ్యవహారంలో కాంగ్రెస్, బీజేపీపై ఆరోపణలు గుప్పించారు.. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూనే.. ఓ బీజేపీ ఎంపీకి కూడా సంబంధం ఉందని కామెంట్ చేశారు.. ఈ నేపథ్యంలో కేటీఆర్‌పై బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఫైర్ అయ్యారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆమె.. కేటీఆర్ కి దమ్ముంటే ఆ ఎంపీ పేరు చెప్పాలి కదా అని సవాల్ చేశారు.. ఎవరి గురించి మాట్లాడాడో చెప్పకుండా... ఒక ఎంపీ అని గాలివార్త చెప్తే సరిపోదు కదా. అని నిలదీశారు.. దక్షిణాదిపై భారతీయ జనతా పార్టీ ఫోకస్ పెట్టింది.. తెలంగాణలో మొన్న ఎన్నికల్లో విజయవంతంగా ఎనిమిది మంది ఎంపీలు గెలిచాం... ఆంధ్రాలో కూడా బీజేపీ ఎంపీలు గెలిచారన్న డీకే అరుణ.. ఆంధ్రలో ఎన్డీఏ ప్రభుత్వం ఉంది... తెలంగాణలో బీజేపీ స్వతంత్రంగా అధికారంలోకి రాబోతుందన్నారు.. ఏపీలో కూడా మళ్లీ ఎన్డీఏ అధికారంలోకి వస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఇద్దరూ ఒక్కటే కాబట్టి... తమిళనాడులో జరిగిన స్టాలిన్ సమావేశానికి వెళ్లారని విమర్శించారు.. తమిళనాడులో తండ్రీ కొడుకులే ఉండాలనుకుంటున్నారు కాబట్టి.. ఏదేదో కామెంట్ చేస్తున్నారు అంటూ ఎంపీ డీకే అరుణ మండిపడ్డారు..

## అంబేడ్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే..

• 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు

• బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి




విజయవాడ, ఏప్రిల్12(నినాదం న్యూస్): డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను గౌరవించింది భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం అని, 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే అని పురంధేశ్వరి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై రాష్ట్రస్థాయి కార్యాచరణ సమావేశానికి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరితో పాటు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హాజరయ్యారు. ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ... 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమసమాజ స్థాపనకు కృషి చేశారు. 2014 ఎన్నికల్లో విపక్షాలు మా పట్ల దుష్ప్రచారం చేశాయి. అంబేద్కర్‌ను గౌరవించింది బీజేపీ మాత్రమే. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయి. నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే. డీకే శివకుమార్ ముస్లిం మైనారిటీ-లకు 4??? అదనపు రిజర్వేషన్ ఇవ్వడానికి రాజ్యాంగాన్ని మార్చేస్తాం అన్నారు. శివకుమార్‌కు రాజ్యాంగం పట్ల ఉన్న గౌరవం ఇదేనా.. మీకోసం మార్చేస్తారా?' అని మండిపడ్డారు. అంబేద్కర్ జయంతి వేడుకలు రేపటి నుంచి 25వ తేదీ వరకూ జరపాలని నిర్ణయం తీసుకున్నాం. అంబేద్కర్ ఆశయాలను గ్రామగ్రామాలకూ తీసుకెళ్ళాలని నిర్ణయించారు. బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారనే కాంగ్రెస్ దుష్ప్రచారం వల్ల వచ్చిన అనుమానాలు లేకుండా చేయడానికే ఈ వేడుకలు. అంబేద్కర్‌ను ఓడించాలని నెహ్రూ అప్పట్లో ఆదేశించారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ రాజ్యాంగానికి తూట్లు-పొడిచింది. మోడీ దేశ అభువృద్ధి కోసం రాజ్యాంగ సవరణలు చేశారు. పార్టీ అధికారం కోసం ఏనాడూ బీజేపీ రాజ్యాంగ సవరణలు చేయలేదు. మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధి ధ్యేయంగా అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నది బీజేపీ. ఎన్డీఏ ప్రభుత్వ కృషిని గురించి ప్రజలకు తెలిసేలా చేయడం, అంబేద్కర్ స్ఫూర్తి తెలిపేలా చేయడం మా ధ్యేయం' అని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.

## అమోనియా లీక్...

• పలువురు కార్మికులకు అస్వస్థత



నెల్లూరు, ఏప్రిల్12(నినాదం న్యూస్): జిల్లాలో అమోనియా లీక్ ఘటన కలకలం సృష్టించింది. టీపీ గూడూరు మండలం అనంతపురం గ్రామంలో అమోనియా లీకైంది. వాటర్‌బేస్ కంపెనీలో అమోనియా గ్యాస్ లీక్ కావడంతో.. ఊపిరాడక కార్మికులు హుటాహుటిన పరుగులు తీశారు. ఈ ఘటనలో 10 మంది కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. అనంతపురం చుట్టుపక్కల గ్రామాలకు సైతం అమోనియా గ్యాస్ భారీగా వ్యాపించింది. అమోనియా గ్యాస్ లీక్‌తో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ముందు జాగ్రత్తగా అందరూ మాస్కులు ధరించారు. జనాలు ఇళ్లలోనే ఉండి తలుపులు, కిటికీలు వేసుకున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

• ఎన్నికల ఖర్చు భారీగా తగ్గించుకోవచ్చు
• గతంలో ఒకే దఫాలో ఎన్నికలు జరిగాయి
• కేవలం రాజకీయ కోణంతోనే జమిలిపై వ్యతిరేకత
• తిరుపతిలో ఒకేదేశం-ఒకే ఎన్నిక సదస్సులో వెంకయ్య



తిరుపతి, ఏప్రిల్12(నినాదం న్యూస్): జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఒకప్పుడు ఎన్నికలన్నీ కలిసే జరిగాయన్న విషయం మరచి మాట్లాడుతున్నారని అన్నారు. కలసి ఎన్నికలు జరగడం దేశానికి మంచిదన్నారు. తిరుపతిలో 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' అంశంపై నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు. సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని చెప్పారు. కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. జమిలి ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని, సంయమనం కోల్పోతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలని వెంకయ్యనాయుడు సూచించారు. అలాగే రాజకీయనేతలు సంయమనంతో మాట్లాడాలని, నిందలు, అసభ్య పదజాలం ఉపయోగించే సంస్కృతి మంచిది కాదన్నారు. గత ఎన్నికలలో బూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు అంటూ సెటైర్లు వేశారు. అసెంబ్లీలో అభివృద్ధి, సిద్ధాంతాలు, సమస్యలపై చర్చల కంటే నేతల బూతులు ఎక్కువయ్యాయి.. అసెంబ్లీలో బట్టలు చించుకుని కొట్టుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇంట్లో ఉండే అమ్మను, భార్యను తమ నేతలతో బూతులు తిట్టించి కొందరు రాక్షసానందం పొందారన్న ఆయన.. నువ్వే నా.. మేం అంతే అంటూ మరికొద్దిమంది బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. గత ఎన్నికలలో భూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు.. ప్రజలు అందరూ ఆ నేతల బూతులు వినలేక.. పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఓటు వేసి ఓడించారు.. బూతులు కంటే పోలింగ్ భూత్ గొప్పది.. బలమైనది అని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.. భాషను జాగ్రత్తగా వాడాలి అని వెంకయ్య నాయుడు సూచించారు.. ఇక, ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం... చదువు, వైద్యం మాత్రమే ఉచితంగా ఇవ్వాలి.. కానీ, ఉచితపథకాల వల్ల నష్టం తప్ప లాభం ఉండదు అన్నారు.. మరోవైపు, ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల సమయం ఆదా, ఖర్చు ఆదా అవుతుందన్నారు.. ఎన్నికల ఖర్చు వేలకోట్లుకు చేరింది.. నేను ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో ప్రజలు విరాళంగా కొంత డబ్బులు ఇచ్చారు.. నేను రూపాయల జేబులో నుండి తీయలేదు.. ఒక్క రూపాయి జేబులో వేసుకోలేదని గుర్తుచేసుకున్నారు.. రాజకీయాల్లో కులం, ధనం, మతం లేకుండా చేయాలి.. కానీ, కులం, డబ్బులు, క్రిమినల్స్‌కి ఇప్పుడున్న పార్టీలు ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. ఇది విపరీత పరిణామాలకు దారితీస్తోందని గుర్తించాలని అన్నారు.

## ఎపిలో ఇంటర్ ఫలితాలు విడుదల

• ప్రథమంలో 70..ద్వితీయలో 83శాతం ఉత్తీర్ణత
• ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్



అమరావతి, ఏప్రిల్12(నినాదం న్యూస్): ఏపీ ఇంటర్ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది నమోదైందని పేర్కొన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇంటర్‌లో మంచి ఫలితాలు వచ్చేందుకు అధ్యాపకులు, సిబ్బంది కృషి చేశారని కొనియాడారు. ఇంటర్ తొలి ఏడాది ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు అగ్రస్థానం దక్కింది. రెండో ఏడాది ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు ప్రథమ స్థానం లభించింది. తొలి ఏడాది ఫలితాల్లో 54 శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లాకు చివరి స్థానం వచ్చింది. రెండో ఏడాది ఫలితాల్లో 73 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి జిల్లా ఆఖరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్ట్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి రిలీజ్ అయ్యాయి. ఈ పరీక్షల్లో పదేళ్లలో కంటే అత్యధిక శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. శనివారం ఉదయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ఏపీ ఇంటర్ ఫలితాలను విడుదల చేశారు. ఈసారి అత్యధికంగా పాస్ పర్సంటేజ్ నమోదు అవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 70 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. రెండో సంవత్సరంలో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. ప్రతీఏడు లాగే ఈ ఏడాది కూడా ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయిగా నిలిచింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో బాలికలు 71 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 64 శాతం ఉత్తీర్ణత పొందారు. అలాగే ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 81 శాతంతో బాలికలు ఉత్తీర్ణత పొందగా.. బాలురు 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇదిలా ఉండగా.. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఇంటర్మీడియట్ బోర్డు కీలక సమాచారం ఇచ్చింది. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై ఇంటర్ బోర్డు అధికారులు ముఖ్య ప్రకటన చేశారు. మే 12 నుంచి ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ జరుగనుంది. మే 12 నుంచి 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు సప్లిమెంటరీ పరీక్షల కోసం ఫీజు చెల్లించాల్సిందిగా బోర్డు తెలిపింది. ఏప్రిల్ 22 వరకు చివరి తేదీగా ప్రకటించింది. అలాగే సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగనున్నాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి ఆందోళన పడకుండా.. సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని అధికారులు కోరుతున్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిలో అనుమానాల్లేవు

• అతను ప్రమాదంలోనే మరణించాడు
• ప్రయాణం మధ్యలో తరచూ మద్యం సేవించాడు
• వివరాలు వెల్లడించిన ఐజి అశోక్ కుమార్



రాజమండ్రి, ఏప్రిల్12 (నినాదం న్యూస్): పాస్టర్ ప్రవీణ్ మృతిపై వివిధ రకాలుగా దర్యాప్తు చేపట్టి అసలు విషయాలు గుర్తించామని, అతను కేవలం రోడ్డు ప్రమాదంలోనే మరణించాడని నిర్ధారణ అయ్యిందని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి రాజ మహేంద్రవరం లో ఆయన వివరాలు వెల్లడించారు. ఆయన హైదరాబాద్, కోదాడ, ఏలూరులో మద్యం దుకాణాలకు వెళ్లారు. దారిలో ఆయనకు 3 సార్లు చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయని వివరించారు. కీసర టోల్‌ప్లాజా వద్ద ఆయన అదుపుతప్పి కింద పడిపోయారు. సాయం చేసేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది వెళ్లారు. రామవరప్పాడు జంక్షన్ వద్ద ప్రవీణ్ పరిస్థితిని ఆటో డ్రైవర్ చూశారు. ట్రాఫిక్ ఎస్సై సూచనతో పార్కులో రెండు గంటలు నిద్రపోయారు. కండిషన్ బాగోలేదు, వెళ్లవద్దని చెప్పినా ఆయన వినలేదు. హెడ్‌లైట్ పగిలిపోవడంతో రైట్‌సైడ్ బ్లింకర్ వేసుకునే ప్రయాణించారు. ఏలూరులో ఆయన మద్యం కొనుగోలు చేశారు. మద్యం దుకాణానికి వచ్చినప్పటికే ప్రవీణ్ కళ్లజోడు పగిలిపోయి ఉంది. కొంతమూరు పైవంతెనపై కూడా ఆయన వేగంగా వెళ్లారు. ప్రమాదం జరిగిన స్థలంలో బుల్లెట్ వాహనం రోడ్డు పక్కకు దూసుకుపోయింది. ఆయన బుల్లెట్‌ను ఏ వాహనం కూడా ఢీకొనలేదు. బైక్‌కు, పక్కన వెళ్తున్న కారుకు చాలా గ్యాప్ ఉంది. ప్రమాద స్థలంలో రోడ్డు పనులు జరుగుతున్నాయి. కంకర రాళ్లు ఉన్నాయి. బుల్లెట్ పైకి ఎగిరి పాస్టర్ ప్రవీణ్‌పై పడిందని ఫోరెన్సిక్ నివేదిక చెప్పింది. ప్రమాదం జరిగినప్పుడు బండి ఫోర్త్‌గేర్‌లో ఉంది. ఇతర వాహనాలను ఢీకొనలేదని ఫోరెన్సిక్ నిపుణులు స్పష్టం చేశారని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ కేసుపై ఐజీ అశోక్ కుమార్, ఎస్పీ నర్సింహ కిషోర్‌లు శనివారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. పాస్టర్ పగడాల ప్రవీణ్ గతనెల 24వ తేదీన మృతిచెందారని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఈ కేసు దర్యాప్తు చేశామని చెప్పారు. 26వ తేదీన డాక్టర్లు పోస్టుమార్టం చేశారని అన్నారు. హైదరాబాద్ ఫోరెనిక్స్ ల్యాబోరేటరీకి పంపామని తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ హైదరాబాద్ నుంచి బయలుదేరి రాజమండ్రి వచ్చే వరకు సీసీ పుటేజ్ సేకరించామని అన్నారు. ఆయన ఫోన్‌లో మాట్లాడిన వారందరినీ విచారణ చేశామన్నారు. ప్రవీణ్ ఫోన్ పే చేసిన వివరాలు సేకరించామని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులను విచారణ చేశామని తెలిపారు. ప్రవీణ్ దారిలో వెళ్తుండగా పలువురితో మాట్లాడారు. పలువురు సాక్షులను ప్రశ్నించి సమాచారం రాబట్టాం. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించాం. ప్రవీణ్ మృతిపై ఆయన కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయలేదు. సోషల్ మీడియాలో మాట్లాడిన వారు ఎలాంటి ఆధారాలూ ఇవ్వలేదు. పోలీసుల దర్యాప్తుపై నమ్మకం ఉందని ప్రవీణ్ కుటుంబ సభ్యులు చెప్పారు. సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే. ప్రవీణ్ దారిలో ఆరుసార్లు యూపీఐ పేమెంట్లు చేశారు. ఆయన శరీరంలో మద్యం ఆనవాళ్లున్నాయని ఎఫ్ఎస్ఎల్ నివేదిక చెప్పిందని ఐజి వివరించారు.

## వైభవంగా ఒంటిమిట్ట కోదండరాముని రథోత్సవం



తిరుపతి, ఏప్రిల్12(నినాదం న్యూస్): ఒంటిమిట్ట శ్రీకోదండ రామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండ రాములవారు రథాన్ని అధిష్టించి గ్రామవీధుల్లో విహరించారు. భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఇంజినీరింగ్ అధికారులు, భక్తులు పాల్గొన్నారు. కాగా నిన్న రాత్ని వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీతారాముల కల్యాణం తరువాత గజవాహనంపై సీతారాములు భక్తులకు దర్శనమిచ్చారు. సీతారాములు మాత్రమే కలిసి విహరించే ఈ వాహనానికి ఎంతో విశిష్టత ఉంది. వాహన సేవలో టీటీడీ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## డిస్కంలకు నిధుల విడుదలకు ప్రభుత్వం ఆమోదం

అమరావతి, ఏప్రిల్12(నినాదం న్యూస్): డిస్కంలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పంది .. డిస్కంలకు టారిఫ్ సబ్సిడీ నిధులు విడుదల చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. డిస్కంలకు టారిఫ్ సబ్సిడీ విడుదలకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. మూడు ప్రాంతాల్లోని విద్యుత్ పంపిణీ సంస్థలకు రూ.4,470 కోట్లు విడుదల ద్వారా వినియోగదారులకు బదలాయిస్తున్న టారిఫ్ సబ్సిడీ భరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి సర్కార్ నిర్ణయం తీసుకుంది.. 2025-26 ఏడాది తొలి త్రైమాసికానికి నిధులు విడుదలకు పాలనా అనుమతి మంజూరు చేసింది.. ప్రజలపై టారిఫ్ ల భారం పడకుండా సబ్సిడీ మొత్తం బదలాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.. డిస్కంల ఖాతాల్లో మొత్తం జమ చేయాలని పవర్ కోఆర్డినేషన్ కమిటీ-కి ఆదేశాలు వెళ్లాయి.. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు..

## రాజమండ్రి జైలుకు మాజీ ఎంపి గోరంట్ల మాధవ్

అమరావతి, ఏప్రిల్12(నినాదం న్యూస్): మాజీ ఎంపీ, వైసీపీ నేత గోరంట్ల మాధవ్‌ను పోలీసులు రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఉదయం 5 గంటల 20 నిమిషాల సమయంలో మాధవ్‌తో పాటు మరో ఐదుగురిని 14 రోజుల రిమాండ్ నిమిత్తం రాజమండ్రి జైలు అధికారులకు అప్పగించారు. పోలీసుల అదుపులో ఉన్న నిందితుడిపై దాడి చేయడంతో పాటు విధి నిర్వహణలో ఉన్న పోలీసులను అడ్డుకున్న కేసులో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు గుంటూరు కోర్టు రిమాండ్ విధించింది. గోరంట్ల మాధవ్‌ను మొదట నెల్లూరు జైలుకు రిమాండ్ కోసం పంపాలని న్యాయమూర్తి ఆదేశించినప్పటికీ.. అక్కడ ఇబ్బందులు ఉన్నాయని పోలీసులు కోర్టుకు తెలిపారు. దీంతో న్యాయమూర్తి ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా పోలీసులు సంతకాలు చేసిన అనంతరం రాజమండ్రి జైలుకు తీసుకువచ్చారు.

## సిట్టింగ్ జడ్జితో పిఆర్‌సి వేయాలి

అమరావతి, ఏప్రిల్12 (నినాదం న్యూస్): గత వైకాపా ప్రభుత్వం ఉద్యోగులను వేధించిందని ఏపీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.ఆర్. సూర్యనారాయణ అన్నారు. ఈ మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యోగులకు రూ. 25 వేల కోట్ల బకాయిలు అందాల్సి ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 6,200 కోట్లు చెల్లించిందని చెప్పారు. ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. విశ్రాంత ఐఏఎస్‌తో కూడిన పీఆర్‌సీ వద్దు. సిట్టింగ్ జడ్జి లేదా ముగ్గురు సభ్యులతో పీఆర్‌సీ సంఘం వేయాలన్నారు.

## టిటిడి గోశాలపై దుష్ప్రచారం

• మాజీ ఛైర్మన్ భూమనపై మండిపడ్డ మంత్రి ఆనం



కడప, ఏప్రిల్12(నినాదం న్యూస్): టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్వీ గోశాలలో గోవులు మృతిచెందాయంటూ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఫైర్ అయ్యారు.. కడపలో మీడియాతో మాట్లాడిన ఆయన.. తిరుమలలో అన్ని పూజా కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయి... ఆగమ శాస్త్రము ప్రకారం అన్ని పూజా కార్యక్రమాలు చేపడుతున్నాం.. గోశాలలో కొన్ని ఆవులు చనిపోయాయని చేస్తున్న ప్రచారం గోబెల్స్ ప్రచారం మాత్రమేనని స్పష్టం చేశారు.. గోవుల విలువ తెలియని వ్యక్తులు ఈ ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోవును తల్లిగా భావిస్తారు... తల్లి లాంటి గోవుల పరిస్థితిని సీఎం, డిప్యూటీ సీఎం ప్రతిరోజు పరిశీలిస్తున్నారు.. టీటీడీ గోశాలలో 230 మంది పరిచారకులు పనిచేస్తున్నారు... గోశాలలో అన్ని వసతులు ఉన్నాయని తెలిపారు. గోవులు వయసు పైబడి, అనారోగ్యంతో చనిపోయే ఘటనలను భూతద్దంలో చూపిస్తున్నారన్నారు మంత్రి ఆనం.. టీటీడీని, ప్రభుత్వాన్ని విమర్శించడమే వారు పనిగా పెట్టు-కున్నారని.. ఇది వారి అజ్ఞానానికే నిదర్శనం.. తల్లి గురించి మాట్లాడుతున్నారు మీరు.. మీకు మీ నాయకుడికి తల్లి గురించి తెలుసా? ఈ కొడుకుకు నేను ఎందుకు తల్లిగా ఉన్నానని బాధపడిన పరిస్థితి ఉంది కదా? అని ప్రశ్నించారు. అమ్మ అన్న పదానికి అర్థం తెలియని వ్యక్తి మీ నాయకుడు... టీటీడీలో ఎంత అవినీతిని మూట కట్టకున్నారో మీకు తెలుసా...? అని నిలదీశారు.. సనాతన ధర్మం గురించి, హిందూ ధర్మం గురించి నీ కుటు-ంబంలో నువ్వు అమలు చేస్తున్నావా..? అంటూ భూమన కరుణాకర్ రెడ్డిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విరుచుకు పడ్డారు.

## నిడదవోలులో వైసిపికి షాక్

• జనసేన వశమైన మున్సిపాలిటీ




కాకినాడ, ఏప్రిల్12(నినాదం న్యూస్): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మున్సిపాలిటీ జనసేన కైవసం చేసుకుంది. మున్సిపాలిటీలో 28 మంది కౌన్సిలర్లు ఉండగా.. ఇందులో 27 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ఒక తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ ఉండేవారు. అయితే, జనసేన పార్టీకి ఒక్క కౌన్సిలర్ కూడా లేకపోయినా మున్సిపాలిటీ జనసేన పార్టీ ఖాతాలోకి చేరింది. గత నెల 20వ తేదీన వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు 17 మంది సంతకాలతో ఛైర్మన్ ఆదినారాయణపై కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం నోటీ-సు ఇచ్చారు. అయితే, ఆ నోటీ-సు ఇచ్చినవారిలో ముగ్గురు కౌన్సిలర్లు జనసేన పార్టీలో చేరడంతో అవిశ్వాస తీర్మానానికి ఇచ్చిన నోటీ-సును జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తిరస్కరించారు. దీంతో నిడదవోలు మున్సిపాలిటీ జనసేన వశమైంది.. జనసేన పార్టీలో చేరిన 14 మంది కౌన్సిలర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి కందుల దుర్గేష్.. పార్టీ సిద్ధాంతాలు, డిప్యూటీ- సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయలకు ఆకర్షితులై.. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ తో కలిపి 14 మంది కౌన్సిలర్లు పార్టీలో చేరారని తెలిపారు. వీరందరి సహకారంతో నిడదవోలు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు మంత్రి కందుల దుర్గేష్. అయితే, నిడదవోలు కూడా జనసేన ఖాతాలోకి వెళ్లిపోవడంతో.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలినట్టు అయ్యింది..

## టిటిడి గోశాలపై దుష్ప్రచారం తగదు

• భూమన వ్యాఖ్యలకు మంత్రినారాయణ ఖండన



అమరావతి, ఏప్రిల్12 (నినాదం న్యూస్): తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని ఎస్వీ గోశాలలో ఆవుల మరణాలపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రాజకీయలబ్ధి కోసం ఇలాంటి ఆరోపణలు నీచమని అన్నారు. తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారం చేయడం ద్వారా మత విద్వేషాలను రెచ్చగొట్టి అలజడి సృష్టించేందుకు కుట్ర చేస్తున్నారని ఆక్షేపించారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేస్తూ టిటిడి ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. తితిదే గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను చూసుకుంటున్నారని చెప్పారు. గోవుల బాగోగులను తితిదే పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. గత ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే ఇప్పుడు గోశాలలో అధునాతన సదుపాయాలు కల్పించినట్లు నారాయణ తెలిపారు. వాటికి సకాలంలో దాణా తదితరాలు అందుతున్నాయని, వైద్యులు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. కారీ భూమన తమ హయాంలో ఏమైనా జరిగివుంటే ఇప్పుడు చెబుతున్నారేమో అని మంత్రి అన్నారు.

## ప్రాక్టికల్స్‌ను బహిష్కరించిన ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** ఈనెల 16నుండి తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో జరిగే ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు ప్రైవేట్ కళాశాల మేనేజ్ మెంట్ అసోసియేషన్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అంబీర్ హరిప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సంఘం సూచన మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ విషయమై నిరసనను తెలియపరిచాలని అన్నారు. దాంట్లో భాగంగా పలుమార్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సంఘ ప్రతినిధుల ద్వారా కళాశాలల ఇబ్బందులను, గోడు ను విన్నవించామన్నారు. దానితోపాటు నేరుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో కూడా పలుమార్లు చర్చలు జరిపినా గాని ఫలితం మాత్రం శూన్యం అని తెలిపారు. రీయింబర్స్మెంట్ విషయంలో వారు చేస్తున్న జాప్యం వలన ప్రైవేట్ కళాశాలల అద్దె చెల్లించలేక,లెక్చరర్ ల జీతభత్యాలు ఇవ్వలేక యాజమాన్యాలు ఇబ్బందులు అగమ్యగోచరంగా మారాయన్నారు. ప్రభుత్వ మొండి వైఖరి పట్ల నిరసనగా ఏమి చేయాలో తెలియని దయనీయ స్థితిలో బహిష్కరణనే మార్గమని నిర్ణయించుకున్నామని తెలిపారు. అందుకు గాను ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా మా కళాశాలలో ఈనెల 16 నుండి జరిగే ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నామని తెలిపారు.

## హనుమాన్ శోభాయాత్ర బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలో హనుమాన్ శోభాయాత్ర బందోబస్తు ఏర్పాట్లను పోలీసు కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షించారు. శనివారం నగరంలోని నీలకంఠేశ్వర్ దేవాలయం నుండి ఆర్ఆర్?చౌరస్తా వరకు గల జరిగే శోభయాత్రను సీపీ పర్యవేక్షించారు. కంఠేశ్వర్ వద్ద నుంచి ప్రారంభమైన శోభయాత్రలో సీపీ పాల్గొని పోలీసు అధికారులకు, సిబ్బందికి బందోబస్తుపై సలహాలు, సూచనలు ఇచ్చారు. బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో శోభయాత్ర ప్రతి ఒక్కరు నిర్వహించుకోవాలని,ఎవరు కూడా ఎక్కడ కూడా ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని అన్నారు. ప్రజలు ఎవ్వరు కూడా ఎలాంటి రూమర్సులను నమ్మకూడదని,శోభయాత్ర పూర్తిగా సీసీ కెమెరాల నిఘా మధ్య నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్లో ఏర్పాటు చేసినటువంటి దాదాపు 225 సీసీ,కెమెరాల ఫుటేజ్ విభాగము ద్వారా హనుమాన్ శోభయాత్రను వీక్షించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## కాషాయవర్ణమైన ఇందూర్

• హనుమాన్ విజయయాత్ర ర్యాలీని ప్రారంభించిన ఎంపీ అరవింద్



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో హనుమాన్ శోభయాత్రను శ్రీ నీలకంటేశ్వర ఆలయం వద్ద నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ శనివారం మధ్యాహ్నం ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తతో పాటు హనుమాన్ భక్తులు , హనుమద్దీక్ష స్వాములు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. హనుమాన్ విజయాత్ర ర్యాలీ సందర్భంగా నగరం కాషాయవర్ణమైంది. కాషాయద్వజాలను ధరించిన దీక్ష స్వాములు, భక్తులు జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. శ్రీరాముని, ఆంజనేయస్వామి ప్రతిమలతో రథం వెంటరాగా నగరంలోని న్యాల్ కల్ చౌరస్తాలో గల హనుమాన్ మందిరం వరకు ర్యాలీ సాగింది. వందలాది మంది భక్తులతో శోభయాత్ర భారీగా కొనసాగింది. యువకులు జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ నినదిస్తూ శోభయాత్రలో నృత్యాలు చేశారు. హనుమాన్, శ్రీరాముడు, చత్రపతి శివాజి, శివుడు, దత్తాత్రేయుడు, తెలంగాణ తల్లి విగ్రహాలతో భారీ గా శోభయాత్ర సాగింది. శోభయాత్ర ప్రాంతాల్లో ప్రజలు భారీగా తరలివచ్చారు. భక్తుల కోసం పలు స్వచ్చంద సంస్థలు, సంఘాల ఆధ్వర్యంలో శీతలపానియాలు అందజేశారు. అదేవిధంగా నగరంలో జరిగే హనుమాన్ విజయాత్ర కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్య ఆత్మక ప్రాంతాల్లో పికెటింగ్ ఏర్పాటు చేశారు. విజయ యాత్ర జరిగే ప్రాంతాలను ట్రాఫిక్ రద్దీని పురస్కరించుకొని వాహనాలను దారి మళ్లించారు. పలు ప్రాంతాల్లో దుకాణ సముదాయాలను మూసి వేయించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పరిధిలో 1300 మంది పోలీసులతో బందోబస్తు పర్యవేక్షిస్తున్నట్టు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు.

## కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ చిత్రపటానికి మంత్రి తుమ్మల నివాళి



**ఖమ్మం, ఏప్రిల్12( నినాదం న్యూస్):** సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ గుండెపోటుతో మరణించగా ఈరోజు శ్రీనివాస నగర్ లోని వారి నివాసం లో వారి చిత్ర పటానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార చేనేత,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంత్రి వెంట ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల చట్టాలపై అవగాహన కలిగిఉండాలి

• మాజీ ఎంపిపి కొండ్రు మంజు భార్గవి



**ఆళ్లపల్లి, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** ఆదివాసి సన్నాహక సమావేశం మండల కేంద్రంలోని మైలారం పాఠశాల ప్రాంగణంలో ఏఇడబ్ల్యూసీఏ జిల్లా కార్యదర్శి జోగా రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆదివాసీలకు అవసరమైన ఆదివాసి కమ్యూనిటీ హాల్ కొమరం భీం విగ్రహం త్వరలో ఏర్పాటు చేసుకోవాలని కార్యచరణ గురించి చర్చించారు. ప్రతి ఆదివాసి వ్యక్తి విద్యార్థి ఉద్యోగి ఎవరైనా తమ హక్కులు ప్రభుత్వ చట్టాలు రక్షణలు ఉపశమనం అవకాశాల గురించి అవగాహన కలిగి ఉండాలి ఎందుకంటే తమ హక్కులు తెలుసుకున్నప్పుడే వాటిని రక్షించుకోవచ్చు అధికారులు ప్రభుత్వ కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది చట్టబద్ధమైన హక్కులను వినియోగించుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం సూచించుకో వచ్చు వహ 1/70 చట్టం పైసా చట్టం అటవీ హక్కుల చట్టం ఆదివాసీలకు చెందిన చట్టాలకు పకడ్బందీగా అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గౌరబోయిన సుబ్బారావు, గొగ్గెల గాదేరాజు, ఈసం సాంబశివరావు, జోగసారయ్య, ఈసం సమ్మయ్య, బట్టు సురేష్, ఊకే కిషోర్ బాబు, గొగ్గెల బొజ్జయ్య, గొగ్గెల లక్ష్మయ్య, తాటి సత్యం, మోకాల వెంకటేశ్వర్లు, కొమరం వెంకటకృష్ణ, ఈసం సారయ్య పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య స్ఫూర్తితో.. మనమంతా మొక్కలు నాటాలి

• రామయ్య పార్థివదేహం వద్ద నివాళులర్పించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం, ఏప్రిల్ 12(నినాదం న్యూస్):** పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా మొక్కలు నాటి సంరక్షించాలని, అదే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో స్వర్గస్థులైన పద్మశ్రీ వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వనజీవి రామయ్య ప్రకృతి ప్రేమికుడిగా దేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సాధించారని, ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదుతో సత్కరించిందని, జీవితంలో చివరి క్షణం వరకు మొక్కలు నాటారని మంత్రి తెలిపారు. పద్మశ్రీ వనజీవి రామయ్య వృక్షో రక్షతి రక్షితః అంటూ జీవితాంతం మొక్కలు పెంపకంతో గడిపారని, మొక్కలు పెంచితే మానవ సమాజానికి మంచిదని, పచ్చదనం ఉంటేనే మనుషులు బతుకుతారు అని నమ్మి రామయ్య, చదువు లేకపోయినా, చిన్న కుటుంబం ఐనా మొక్కలు పెంచడం కోసం జీవితాన్ని అర్పించారని మంత్రి తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ వనజీవి రామయ్యకు ఏది అవసరమైనా ఆ సహాయం అందించడం జరిగిందని అన్నారు. సామాన్యులు మంచి పని సంకల్పం చేసుకొని చేస్తే ఏ స్థాయికి వెళ్తారో చెప్పేందుకు వనజీవి రామయ్య ఉదాహరణ అని అన్నారు. వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా ఆయన గుర్తుగా తలా ఒక మొక్క నాటి సంరక్షించాలని, అప్పుడు రామయ్య ఆత్మ శాంతిస్తుందని మంత్రి పేర్కొన్నారు. వనజీవి రామయ్య స్ఫూర్తి మనమందరం కొనసాగించాలని, ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలు ఐనా ప్రతి ఒక్కరూ పెంచాలని మంత్రి పిలుపునిచ్చారు.వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, రూరల్ తహసీల్దార్ రాం ప్రసాద్, ప్రజాప్రతినిధులు, నగర కార్పొరేటర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి..

• ఖమ్మం ప్రకాష్‌నగర్‌లో కోల్డ్‌స్టోరేజ్ ప్రారంభోత్సవం

• రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల, ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం, ఏప్రిల్12(నినాదం న్యూస్):** దొరన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డితో కలిసి ఖమ్మం నగరంలో పర్యటించారు. ముందుగా ప్రకాష్ నగర్ లో ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజ్ ను ప్రారంభించిన తదుపరి ఖమ్మం నగర 58వ డివిజన్ దొరన్న కాలనీ లో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు ఒక కోటి రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్మార్ట్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా దొరన్న కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ దొరన్న కాలనీలో కావలసిన మేరకు పెండింగ్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మొదటి విడతలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరాయంగా కొనసాగుతుందని పేదలకు దశల వారీగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. దొరన్న కాలనీలో ప్రజలకు అవసరమైన అన్ని పనుల, వసతులను ప్రజా ప్రభుత్వంలో పూర్తి చేసుకుంటామని అన్నారు. పేదల కోసం ప్రతిపాదించిన ప్రతి పని పూర్తయ్యేందుకు ఎంపీతో కలిసి కృషి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, గత 16 నెలలుగా ఖమ్మం నగరం అభివృద్ధి చెందుతుందని అన్నారు. సి.ఎం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేదలకు రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాల నిర్మాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ దొరన్న కాలనీలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మంత్రి రోడ్డు నిర్మాణ పనులు, డ్రైయిన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. ఖమ్మం నగరం నలుమూలల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణం, వెలుగుమట్ల అర్బన్ పార్క్, ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి చేపట్టారని మేయరు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, 58వ డివిజన్ కార్పొరేటర్ దొరేపల్లి శ్వేత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ షఫీ ఉల్లా, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## రామయ్య భౌతికకాయం వద్ద నివాళులు



**ఖమ్మం, ఏప్రిల్12( నినాదం న్యూస్):** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బానోతు రాములు అనారోగ్యంతో శనివారం తెల్లారిజామున మరణించడం జరిగింది. వారి భౌతిక కాయానికి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పూలమాలదేసి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మేమున్నామని భరోసా కల్పించారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షకుడు పద్మశ్రీ వనజీవి రామయ్య చనిపోవడం చాలా దురదృష్టకరమైన విషయమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా తన సతీమణితో కూడి పర్యావరణ పరిరక్షణకు నడుం కట్టి కోటికి పైగా మొక్కలు నాటించి ఎందరికో మార్గదర్శకులు అయ్యారు. వారు మన ప్రాంత వాసి అయినప్పటికీ. వారి పేరు ఖండాంతరాలలో వ్యాపించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఎవరైనా కాలాగర్భంలో కలిసిపోవడమే కానీ నిరంతరం ప్రకృతినే ప్రేమిస్తూ, తద్వారా మానవ మనుగడ ను కాపాడుతూ చివరకు ఆ ప్రకృతిలోనే కలిసిపోయిన మహానుభావుడు వన జీవి రామయ్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్ భూక్యా నాగేంద్ర బాబు, పాటిబండ్ల ప్రసాద్, సోమన్న పోయిన మల్లికార్జున్, నాగండ్ల జగ్గయ్య, అంబడిపూడి చిన్న వెంకటేశ్వర్లు ధనియాకుల రామన్న, బొగ్గారపు రామచంద్రయ్య, సేలం పుల్లయ్య బానోత్ భీముడు బానోత్ చందు,బానోత్ గోరియా బానోతు నాగులు భానోత్ బాసు,బానోతు రాము దేరంగుల తిరుపయ్య రాయల నాగ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.5 కోట్లతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం



• రఘునాథపాలెం మండలంలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, ఏప్రిల్12(నినాదం న్యూస్):** రూ 2.5 కోట్లతో వేర్ హౌస్ గోదాం సముదాయం లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి రఘునాథపాలెం మండలంలో పర్యటించారు. జింకలతండ గ్రామంలో 20 వేల మెట్రిక్ టన్నుల గోదాముల సముదాయంలో 2 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. నిధులు కోటి 50 లక్షలతో జింకల తండ రోడ్డు నుండి పోలీస్ ఫైరింగ్ రేంజ్ వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మండలంలో ఉన్న భూముల వివరాలు అందించాలని అన్నారు. 2.5 కోట్లతో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని, అదే విధంగా రెడ్కో తో చర్చించి గోదాం పైన సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. మండల హెడ్ క్వార్టర్ లో గోదాములకు మరింత డిమాండ్ వస్తుందని, సమీపంలో మరింత సామర్థ్యంతో గోదాముల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారుచేయాలని అన్నారు. అనంతరం మంత్రి వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాం సముదాయ ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, రఘునాథపాలెం తహసీల్దార్ విల్సన్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేసిన బిజెపి నాయకులు





**చేవెళ్ల, ఏప్రిల్12(నినాదం న్యూస్):** ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఏప్రిల్ 14న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ పార్టీ పిలుపు మేరకు దేశంలోని గ్రామ గ్రామాన వాడ వాడల ఉన్నటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను శుభ్రపరచాలని పిలుపుమేరకు,చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ఆధ్వర్యంలో స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పరిసర ప్రాంతాల్లో చుట్టుపక్కల ఉన్న చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు.అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నీళ్లతో కడిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోత్తముడని, వారి జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ప్రతి ఒక్కరూ ఆశయ సాధన కోసం కృషి చేస్తూ చేస్తూ వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, చేవెళ్ల మండల అధ్యక్షులు అత్తెలి అనంతరెడ్డి, యువ నాయకులు డాక్టర్ మల్లారీ వైభవ్ రెడ్డి, కృష్ణ గౌడ్, అద్దెట్ల శీను, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

• సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం



**ఖమ్మం, ఏప్రిల్12(నినాదం న్యూస్):** ప్రజలపై భారాలు వేస్తూ కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్న పాలకుల విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసి పోరాటాలు నిర్వహించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. శనివారం ఖమ్మం నగరంలోని నర్సింహాస్వామి గుడి వద్ద జరిగిన 43, 52 డివిజన్ల సిపిఐ శాఖ మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి -వచ్చిన పాలకులు ప్రజలపై భారాలు వేస్తూ దేశాన్ని సంక్షోభంలోకి నెట్టివేశారని ఆయన విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలపై భారాలు వేస్తూ కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం కలిగేవిధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. దేశంలోని సంపదను, సహజ వనరులను కొద్ది మంది వ్యక్తులకు -దారాదత్తం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. మతం పేరుతో ప్రజల మధ్య విభజన తెచ్చి స్వేచ్ఛ, ప్రజాస్వామ్యంను ఖూనీ చేస్తూ రాజ్యాంగ -విలువలకు తిలోదకాలు ఇస్తున్నాయన్నారు. వంద ఏళ్ల చరిత్ర కలిగిన సిపిఐ అనేక పోరాటాల ద్వారా ప్రజలకు అనేక హక్కులను సాధించిపెట్టిందన్నారు. దేశంలో రోజు రోజుకు పెరిగిపోతున్న అసమానతలు, సమస్యల నేపథ్యంలో కమ్యూనిస్టుల అవసరం రోజు రోజుకు పెరుగుతుందన్నారు. కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే పేద ప్రజలకు రక్షణగా ఉంటుందన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతం చేయడం ద్వారా బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించి పాలకుల విధానాలను తిప్పికొట్టాలని బాగం పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు కటుకూరి సతీష్ రెడ్డి, ఎండి రెహ్మాన్ అధ్యక్షత వహించగా రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, నగర కార్యదర్శి ఎస్కే జాని మియా, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, మహ్మద్ సలాం, మేకల శ్రీనివాసరావు, ఏపూరి లతాదేవి, తాటి వెంకటేశ్వర్లు, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ నిర్వాహకుడి అరెస్ట్

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్) :** ఆన్ లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఓ యువ కుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్ తెలిపారు. సిఐ కథనం ప్రకారం నగరంలోని లతీఫ్ కాలనీకి చెందిన షేక్ ఆసిఫ్ అలీ గత కొన్ని రోజు లుగా ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహి స్తున్నాడు. విశ్వస నీయ సమాచారం మేరకు సీఐ సురేష్ కుమార్, ఆరో టౌన్ ఎస్ఐ వెంకటరావు ఆధ్వర్యంలో అర్సపల్లి బైపాస్ రోడ్డులోని ఇండియన్ పెట్రోల్ బంకులో వ్యక్తిని అరెస్ట్ చేశారు. అప్పటికే నిందితుడు ఆన్ లైన్ లో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా తాను ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహించడానికి నిజామాబాద్ లో కొంత మంది యువకులకు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని మాయ మాటలు చెప్పి వారితో ఆన్ లైన్ లో డబ్బులు వసూలు చేసుకుని క్రికెట్ బెట్టింగ్ ఆడించేవాడినని ఆసిఫ్ అలీ ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ సురేష్‌కుమార్ తెలిపారు.



## బస్సు సౌకర్యం కల్పించండి

• మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేసిన చేవెళ్ల నియోజకవర్గం పామేన భీమ్ భరత్



**చేవెళ్ల, ఏప్రిల్ 12(నినాదం న్యూస):** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్ శనివారం నగరంలోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించారు. చేవెళ్ల నియోజకవర్గం లోని వివిధ గ్రామాలలో బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, షాబాద్ మండలం మాచినపల్లి గ్రామనికి రాజేంద్రనగర్ టూ మాచనపల్లి, షాద్నగర్ టు మాచలపల్లి కి బస్సు సౌకర్యం కల్పించాలని, నవాబ్ పేట మండలం ముఖరక్ పూర్ గ్రామానికి శంకర్పల్లి రూటు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నవాబ్ పేట మండలం అధ్యక్షులు వెంకటయ్య, మండల సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ అశ్విని, సర్దార్ నగర్ గ్రామ అధ్యక్షుడు కళాల్ లక్ష్మణ్ గౌడ్, సీనియర్ నాయకులు రమేష్ యువ నాయకుడు మహేష్,మిరియాల రమేష్ మాజీ సర్పంచ్ సత్తయ్య కొళ్ల యాదయ్య కొళ్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు : మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**మహదేవపూర్ ఏప్రిల్ 12, ( నినాదం న్యూస్) :** అంబేద్కర్ అంటే అందరి వాడని అన్ని వర్గాలకు హక్కులు కల్పించిన ఘనత ఆయనదేనని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో సూరారంలో మాజీ సర్పంచ్ నాగుల సుజాత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ భూపాలపల్లి మాజీ జెడ్పి చైర్పర్సన్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అంటే అన్ని వర్గాలకు చెందినవాడని కుట్రలతోనే ఒక్క వర్గానికి అంటగడుతున్నారని, ఆనాడు రాజ్యాంగం రాసింది అంబేద్కర్ అని చెప్పిన తర్వాత కూడా ఆయనను ఒక్క సామాజిక వర్గానికి అంటగట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎన్నికల నిర్వహణ విద్యా విధానం మహిళలు విద్యార్థులు కార్మికులకు ఏ విధమైన హక్కులు ఉండాలని చెప్పింది అంబేద్కర్ అని ఆయన వివరించారు. ప్రపంచ మేధావిగా పేరుగాంచిన అంబేద్కర్ను దూరం చేయాలని ఎన్ని కుట్రలు చేసినా ఫలించవని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా రచించారని కేవలం ఎస్సీలకు మాత్రమే మేలు చేస్తే బీసీ రిజర్వేషన్ ఎలా సాధ్యమయ్యాయి అని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అడిగే హక్కు





ఎక్కడి నుంచి వచ్చిందని ఆర్టికల్ 3 ప్రకారమే మనం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకుందాం అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచు కోవాలని తెలిపారు. రాజ్యాంగాన్ని పాఠ్యాంశాలలో చేర్చి విద్యార్థుల దశలోనే రాజ్యాంగం తెలిసి ఉంటే మన హక్కులు తెలుస్తాయని ప్రశ్నించే తత్వం వస్తుందని రాజ్యాంగంలో ఏముందో తెలియకపోవడం మూలంగానే ప్రశ్నించలేకపోతున్నారని ఈనాడు అన్ని వర్గాలలో చైతన్య వచ్చిందని తెలిపారు.

**అంబేద్కర్ను అర్థం చేసుకోవాలి: మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**

రాజ్యాంగం అందించడమే కాకుండా మేధావిగా గుర్తింపు పొందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని ఆయన గురించి తెలుసుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తో కలిసి అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈనాడు అంబేద్కర్ అంటే తెలియని వాళ్ళు కేవలం ఎస్సీల కోసమే ఆలోచన చేసిందని అన్న ఆలోచన మాట్లాడుతున్నారని అంబేద్కర్ ఏ ఒక్కరి వాడు కాదనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లయినా రాజ్యాంగం గురించి తెలియకపోవడం అంబేద్కర్ను అర్థం చేసుకోకపోవడం బాధాకరమన్నారు ఓట్లు వస్తే ఇక్కడి పరిస్థితులు ఎలా ఉంటాయో ఓట్ల తర్వాత ఎలా ఉంటాయో అర్థం చేసుకోవాలని అన్నారు రాజ్యాంగ ఫలాలు అందాలనే మహనీయులు ఆలోచన చేసిండ్లు ఆ ఫలాలు ఎంత అని చర్చించకపోతే పరిస్థితులు మారవన్నారు. సూరారం మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి తన సొంత ఖర్చులతో ప్రధాన కూడలిలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమని విగ్రహ ఏర్పాటుకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,అలీమ్ ఖాన్, పెండ్యాల మనోహర్, ఆన్కారి ప్రకాష్, మేచినేని రవీందర్రావు, లింగాల రామయ్య,తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### -ఎమ్మెల్యే రామచంద్రు నాయక్



**దోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 12(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేయాలని దోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ కార్యకర్తలను ఆదేశించారు.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామంలో సహజ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు..అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రమంతట పదివేల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని,ధాన్యం కోతలు మొదలు కాకముందే కొనుగోలు కేంద్రాలను మొదలుపెట్టి దళారుల చేతిలో రైతులు మోసపోకుండా కాంగ్రెస్ పార్టీ రైతులను ఆదుకుంటుందన్నారు... నియోజకవర్గంలో వచ్చే నెల నుండి 3,500 ఇండ్లను నిరుపేద అర్హులైన ప్రజలకు అందజేస్తామన్నారు.. వచ్చే స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలని ప్రజలకు వివరించాలన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు యుగంధర్ రెడ్డి,అధికారులు అగ్రికల్చర్ ఏవో వీర సింగ్,ఏపీఎం రాములు నాయక్,గ్రామ కార్యదర్శి రమేష్,మహిళ సంఘం సిఏ కొప్పుల రాణి, సమత,మాధవి,ఏ ఈ ఓ శ్వేత,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ నాయక్,వీరారం గ్రామ పార్టీ అధ్యక్షులు హరి సింగ్,కాంగ్రెస్ గ్రామ నాయకులు బుర్ర నవీన్, మహేష్ నాయక్,బావు సింగ్, మంగీలాల్ నాయక్,రామచందర్, సూర్య,సిరి,శంకర్,యాదగిరి, లింగయ్య, చిన్నారి,వీరయ్య, బుర్ర వెంకన్న,రవి,గోపి,దుస్సలింగమల్లు, వెంకన్న, వీరన్న,సైదుల్,నరేష్, మహేష్,కాంగ్రెస్ కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు...

## మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలి

### -పర్యావరణ సమతుల్యతను కాపాడాలి

### -ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధామ్ సింగ్ పిలుపు

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్)**



ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దాంసింగ్ పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్) కు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 3,4 ఆధ్వర్యంలో ఆరవ రోజు సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లతో కలిసి వారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుఖ సంతోషాలతో ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకునేందుకు పర్యావరణ సమతుల్యతను కాపాడాలని కోరారు. ప్రతి ఒక్కరు తమవంతుగా ప్రత్యేక శ్రద్ధతో మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత కూడా చేపట్టాలన్నారు. పెంచిన మొక్కలు ఆరోగ్యంగా ఉంటే మన జీవితం కూడా ఎటువంటి రోగాల బారిన పడకుండా ఉంటుందని పేర్కొన్నారు. పెరుగుతున్న మొక్కలకు తెల్లవారుజామునే నీరు అందించాలని, ఆ సమయంలో ఆవిరి శాతం తక్కువగా ఉంటుందని మొక్కలు ఎండిపోకుండా పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సహాయ ప్రోగ్రాం ఆఫీసర్ బి. వెంకటస్వామి, పంచాయతీ సెక్రెటరీ రాజేష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాల ఆంజనేయస్వామి గుడికి రూ.లక్ష విరాళం

### -మెకానిక్ శ్రీనును సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్వేతా నగర్లోని 22 వార్డు శ్రీ మర్రిచెట్టు బాల ఆంజనేయస్వామి దేవాలయానికి అవార్డు నాయకుడు మెకానిక్ శ్రీను లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. శనివారం శ్రీ మర్రిచెట్టు బాల ఆంజనేయస్వామి ధ్వజస్తంభ, నవగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మెకానిక్ శ్రీను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి నవగ్రహాల పూజ, ధ్వజస్తంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెకానిక్ శ్రీనును ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. శ్రీ మర్రిచెట్టు బాల ఆంజనేయ గుడికి లక్ష రూపాయల విరాళం ఇచ్చిన మెకానిక్ శ్రీను ను ఆలయ కమిటీ సభ్యులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

- హైజాక్ ట్యాంకర్లో మంటలు
- సిసి రోడ్డు పనులు చేస్తుండగా సంఘటన
- మంటలు వ్యాప్తి చెందడంతో పరుగులు తీసిన కూలీలు



**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 12(నినాదం న్యూస్):** సిసి రోడ్డు పనులు చేస్తుండగా హైజాక్ మిషన్ ట్యాంకర్ (సిమెంటు కంకర కలిపే మిషన్) లో వైర్లు ఫెయిల్ కావడంతో మంటలు చెలరేగాయి. ఈ సంఘటన సూర్యపేట జిల్లా అనంతగిరి మండలం పాలవరం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. అనంతగిరి మండల కేంద్రంలో నుండి చనుపల్లి వరకు రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. రహదారి నిర్మాణ పనులలో భాగంగా గ్రామాల ముఖద్వారాల వద్ద కొంతమేర సిసి రోడ్డు లు ను నిర్మిస్తున్నారు. దానిలో భాగంగానే పాలవరం గ్రామముఖ ద్వారం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు సిసి రోడ్డు పనులను గత వారం రోజులుగా చేపడుతున్నారు. శనివారం సైతం పనులు చేస్తున్న సమయంలో హైజాక్ ట్యాంకర్ (సిమెంట్ కంకర కలిపే మిషన్) విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా మిషన్ లోనే ట్యాంకర్కు అంటుకొని ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లుగా తెలుస్తుంది. దీంతో పనిచేస్తున్న కూలీలు ఒకసారిగా పరుగులు పెట్టారు. పక్కనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉండడంతో అప్పటికప్పుడు విద్యార్థులను అక్కడి నుంచి బయటకు తరలించారు. ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించిన రావడం ఆలస్యం కావడంతో గ్రామస్తులు బిందెల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.

## పవన్పై ఎమ్మెల్సీ కవిత అనుచిత వ్యాఖ్యలు సరికాదు

### - హుజూర్ నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు



**నేరేడుచర్ల ఏప్రిల్ 12(నినాదం న్యూస్):** ఇటీవల ఒక మీడియా ఛానల్ కి ఇంటర్వ్యూ ఇస్తూ ఎమ్మెల్సీ కవిత పవన్ కళ్యాణ్ ని సీరియస్ పొలిటిషన్ కాదని, ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం కావడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించడం పట్ల తెలంగాణలోని జనసేన కార్య కర్తలు,పవన్ కళ్యాణ్ అభిమానులు మండి పడుతున్నారని జనసేన పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు.ఈ సందర్భంగా శనివారం రోజు నేరేడుచర్లలోని పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...పవన్ కళ్యాణ్ కి ఉన్న వందల కోట్ల ఆస్తిని వదులుకొని,ఇప్పటికీ తెలుగు ఇండస్ట్రీలో అగ్రగామి హీరో గా ఉంటూ ప్రజల పట్ల,సమాజం పట్ల,దేశం పట్ల ఇష్టం తోటి జనసేన పార్టీ స్థాపించి పది సంవత్సరాలుగా కష్టపడుతూ ఇటీవల కాలంలో జరిగిన ఎన్నికలలో వంద శాతం విజయాన్ని అందుకొన్న వ్యక్తిని ఎమ్మెల్సీ కవిత ఇలాంటి వాఖ్యలు చేయడం హాస్యాస్పదం గా ఉందని అన్నారు. స్కామ్ లు స్కీంలలో ఉంటూ జైలుకు వెళ్లిన కల్వకుంట్ల కవిత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.

## లంబాడీల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి



**నర్సంపేట, ఏప్రిల్ 12(నినాదం న్యూస్):** ఈ నెల 13న నర్సంపేటలోని సిటిజన్ క్లబ్ లో జరిగే లంబాడీల ఆత్మీయ సభను విజయవంతం చేయాలని వరంగల్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ అన్నారు. నర్సంపేట పట్టణం లో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నర్సంపేట నియోజకవర్గం లోని లంబాడి విద్యార్థులు, మేధావులు,కార్మికులు,కర్షకులు పార్టీలకు అతీతంగా లంబాడి జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం కోసం, మన హక్కులను రాబట్టుకోవడం కోసం, మనమెంత మందిమో మనకంత వాటా లంబాడీలు రాజ్యాధికారం కోసం తప్పనిసరిగా స్వచ్ఛందంగా వచ్చి సభను విజయంతం చేయాలని, ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతిని జాతీయ పండుగగా గుర్తించాలని అలాగే తెలంగాణ రాష్ట్రంలో తీజ్ పండుగను గుర్తించి సెలవు దినముగా ప్రకటించాలని తెలిపారు. తద్వారా రాష్ట్రంలో ఉద్యోగులు తీజ్ పండుగ ఉత్సవాలు సంతోషంగా నిర్వహించుకుంటారన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో లంబాడీలకు జరుగుతున్నటువంటి మైదాన ప్రాంతంలో, ఏజెన్సీ ప్రాంతంలో అనేక రకాల అన్యాయం జరుగుతున్నదన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములకు పట్టాలు ఇవ్వకపోగా ఏజెన్సీలో 100% రిజర్వేషన్లు కల్పించాలని, మైదాన ప్రాంతంలో జిల్లాకు ఒకటి చొప్పున ఐటిడిఏ ఏర్పాటు చేయాలని తదితర అంశాలపై ప్రభుత్వంతో తాడోపేడో తెలుసుకుందామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో లంబాడీలకు కేటాయించినటువంటి ట్రైకార్ బడ్జెట్, ఇతర బడ్జెట్ తూచ తప్పకుండా అమలు చేసే విధంగా ప్రభుత్వంతో పోరాటం చేసి సాధించుకుందామన్నారు.

## నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలి



**నర్సంపేట, ఏప్రిల్ 12(నినాదం న్యూస్):** ఖానాపురం మండలంలో ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాలకు నష్టపోయిన పంటలకు పరిహారం రైతులకు అందించాలని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు అన్నారు. మండల కేంద్రం లోని బీ ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మండలంలో వరి పంట, మొక్కజొన్న, మిర్చి పంట పూర్తిగానష్టపోయారని,నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25000 ఇవ్వాలన్నారు.మండలంలో వేల ఏకరాల్లో నష్టం జరిగితే వ్యవసాయ శాఖ అధికారులు 145 ఎకరాలు నివేదిక ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు.రెండు రోజుల్లో మండలంలో సర్వే చేపట్టకుంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎక్కడికక్కడ ప్రభుత్వ కార్యాలయాలను,ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ను ముట్టడిస్తామని ప్రకాష్ రావు హెచ్చరించారు.మండలంలో కురిసిన వర్షాలకు పంటలు పూర్తిగా 50% దెబ్బతిన్నాయని కొన్ని శివారులలో పాక్షికంగా దెబ్బతిన్నాయని అన్నారు.రైతుల ఆపద అంటే ప్రతిపక్షంలో ఉన్న నాయకుడు పెద్ది స్పందిస్తే అధికార పక్షం మొద్దు నిద్రలో ఉండడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు ఆపద ఉంటే స్థానిక ఎమ్మెల్యే ఫంక్షన్లకు, శంకుస్థాపనలకు పోతున్నాడే తప్ప.. రైతును పట్టించుకున్న పాపాన పోవడం లేదని మండిపడ్డారు. వర్షాలు పడి మూడు రోజులు కావస్తున్న రైతులపై కనీసం జాలి చూపకుండా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం చూస్తుంటే వీరు రైతులకు ఏ పార్టీ ఉద్దరిస్తారో అర్థమవుతుందన్నారు.మండలంలో ఇంత పెద్ద ఎత్తున పంటలు నష్టం జరిగితే స్థానిక అధికార పార్టీ నాయకులు కనీసం ఎమ్మెల్యేను తీసుకరాకపోవడం సిగ్గు చేటన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నష్టపోయిన పంటలను పరిశీలించకపోవడం ఏంటన్నారు.

## పలు వివాహ వేడుకలకు హాజరైన మాజీ మంత్రి దంపతులు





**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్)** కర్నూల్ జిల్లా కేంద్రంలోని రావూరి కన్వెన్షన్ హాల్ లో శనివారం సుల్తానాపూర్ బీ ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకుడు మధుసూదన్ రెడ్డి అన్న శంకర్ రెడ్డి కుమారుడు బిమేష్, కీర్తి వివాహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఆయన సతీమణి సింగిరెడ్డి వాసంతి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కర్నూల్లోని లక్ష్మి వెంకటసాయి కళ్యాణ్ హాల్ లో జరిగిన సుష్మ, సిద్ధార్థ వివాహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచా సులోచన ఫంక్షన్ హాల్ లో జరిగిన మండ్ల వేణుగోపాల్ కుమారుడు సాయి కృష్ణ, సవిత వివాహానికి నిరంజన్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఆర్జీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన శ్రావ్య, రంగస్వామి చారి వివాహానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రావణ్ కుమార్, వాకిటి శ్రీధర్, ఉంగ్లం తిరుమల్, శేఖర్ ఉన్నారు

## ఉపాధి హామీ నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర



**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 12(నినాదం న్యూస్):** ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర%శీ% ప్రభుత్వం కుట్ర పన్నుతుందని కేంద్రం ఆటలు సాగనివ్వబోమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య అన్నారు..శనివారం సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాలుగో జిల్లా మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.... కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్ డి ఏ ప్రభుత్వం రైతాంగ, వ్యవసాయ కూలీల జీవితాలను ధ్వంసం చేసేందుకు కంకణం కట్టుకున్నదన్నారు. వ్యవసాయానికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చిందని, పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసేందుకు ప్రతి బడ్జెట్లోనూ నిధుల కోత విధించి మెల్లిమెల్లిగా ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేసేందుకు కుట్ర చేస్తుందని ఆయన దుయ్యబట్టారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు తప్పనిసరిగా 307 రూపాయలు చెల్లించాలని కేంద్రం చట్టంచేసిందని, గ్రామీణప్రాంతాల్లో 200 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని ప్రతి ఉపాధి పనికి 350 రూపాయలు తప్పనిసరిగా చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మహాసభకు రెమిడాల రాజు అధ్యక్షత వహించగా. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి ,బత్తినేని హనుమంతరావు, మండవ వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాసరావు ,చింత్రియాల రవి ,నీలం నాగభద్రం, బత్తిని గౌడ్ ,వీరబాబు, లాల్ సాబ్ నూకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సమాజాన్ని బీటలు వార్చేందుకే వక్ఫ్ చట్టం

### - సిపిఐ నేత ధనుంజయ నాయుడు




**నేరేడుచర్ల ఏప్రిల్ 12(నినాదం న్యూస్):** సమాజాన్ని విభజించి హిందూ సమాజం పై పట్టు సాధించేందుకే ఎన్డిఏ ప్రభుత్వం కంకణం కట్టుకొని ఇటీవల వక్ఫ్ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు ఆరోపించారు.శనివారం నాడు మండల కేంద్రంలో సిపిఐ బృందంతో కలిసి వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ చేసిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ...దేశంలో ఉన్న మెజారిటీ మతస్తులైన హిందువుల ఓటర్లను ఆకర్షించేందుకు చేస్తున్న ప్రయత్నమే ఈ చట్టమని,2019 కంటే 2024 లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ 60 పార్లమెంట్ స్థానాలను కోల్పోయిందని,ప్రజలు బిజెపికి దూరమవుతున్న విషయం తెలుసుకున్న బిజెపి మతాల మధ్య చిచ్చులు పెట్టి,ముస్లిం మతాన్ని లక్ష్యం చేసుకొని వారి మతానికి చెందిన ఆస్తులను మదర్సాలను,స్మశాన వాటికలను, మసీదులను, ఆస్పత్రులను ఇతర ఆస్తులను స్వాధీన పరచుకోవడమే లక్ష్యం చేసుకుందని,ఈ చర్యని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని, సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి డి రాజా అత్యున్నత న్యాయ స్థానంలో వక్ఫ్ చట్టం సవరణలు పై పిటిషన్ దాఖలు చేశారని ఆయన తెలిపారు.కార్యక్రమంలో వ్యవసాయ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం,ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికే భరత్,ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమ్రరాజు వెంకట్,వ్యవసాయ కార్యదర్శి సంఘం నాయకులు శీలం రాం బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు నాగ భద్రం,లాల్ సాబ్,వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## భజన పోటీలలో అన్నమయ భజనమండలికి ప్రథమస్థానం



**హుజూర్ నగర్ ఏప్రిల్ 12 ( నినాదం న్యూస్):** హుజూర్ నగర్ నియోజక వర్గం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో అరవిందమాత 53వ వార్షికోత్సవాల సందర్భముగా నిర్వహించిన భజన పోటీలలో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన శ్రీ అన్నమయ్య భజన మండలి వారు ప్రథమ స్థానంలో నిలిచి బహుమతి సాధించారు. అన్నమయ భజనమండలి సభ్యులచే నిర్వహించిన సంగీత గానలహరి, భక్తి గీతాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హుజూర్ నగర్ పట్టణంలో స్వయంభు శ్రీ కనకదుర్గ ఆలయంలో శ్రీ అన్నమయ భజనమండలి వ్యవస్థాపక అధ్యక్షులు బాచిమంచి కొండయ్య అనంతలక్ష్మి ల అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజనమండలి సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ భజనమండలి సభ్యులు వెన్నపద్మ, చారి, ఆండాలు, రంగమ్మ, వెంకటరమణ ఆలయ అర్చకులు నరసింహాచార్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్

**కోదాడ/అనంతగిరి,ఏప్రిల్ 12(నినాదం న్యూస్):** అనంతగిరి మండల కేంద్రంలో శనివారం జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతగిరిలో పిఎసిఎస్ వారు ఏర్పాటుచేసిన ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులతో అధనపు కలెక్టర్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని ఆరాతీసారు. కాంటా వేసేందుకు సిద్ధంగా ఉన్న ధాన్యం యొక్క తేమశాతాన్ని పరిశీలించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటనే లారీలలో లోడ్ చేసి, వారికి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యత ప్రమాణాలు లోబడి ధాన్యం తీసుకుని వచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

# అప్పుల ఊబిలో రాష్ట్ర ప్రభుత్వం

- భారతీయ మజ్దూర్ మహాసంగ్ 70వ వార్షికోత్సవంలో
ఎంపీ ఈటెల రాజేందర్



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్12(నినాదం న్యూస్):** భారత్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ ఏర్పాటు చేసిన సమావేశంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజల మీద ప్రేమ లేదని 9 నెలలకే ఈ ప్రభుత్వం గురించి ప్రజలకు అర్థం అయ్యిందని ఈ రాష్ట్రంలో నెలకు 7 వేల కోట్లు అప్పు సంవత్సరానికి 84 వేల కోట్లు అప్పు కడుతున్నాం.. ఈ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది ఇక నడపలేమని పాలకులు చెప్తున్నారని ఈ సందర్భంగా ఈటెల మాట్లాడారు.ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు, సంక్షేమ పథకాలు అమలవుతాయా లేదా అని అభద్రతాభావంలో ప్రజలు ఉన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ డబ్బులు సంవత్సరమైనా రావడం లేదు. సర్పంచులకు, కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వడం లేదు. ఆటో డ్రైవర్లు కష్టాలు పోవాలంటే శాశ్వత పరిష్కారం చూపించాలని ఈటెల అన్నారు. రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ కోట్లాడే దగ్గర కాదు.. సమస్యలు పరిష్కారం చేసే స్థాయిలో ఉంటుందని చెప్పారు. నరేంద్ర మోదీ 4 లక్షల కోట్లు బడ్జెట్ లో పెట్టి నిరుద్యోగ సమస్యలను తీర్చే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, ముద్ర లోన్లు, నిరుద్యోగులకు లోన్లు సెక్యూరిటీ లేకుండా ఇస్తున్నారు. ప్రపంచంలో భారతదేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారు. యువశక్తిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవాలనేది మోడీ ఆశ అన్నారు. ప్రపంచంలో భారతదేశ గౌరవం పెరిగింది. విదేశాల్లో ఉన్న మనవారు నేను భారతీయున్నని గర్వంగా చెప్పుకుంటున్నారు. 8 మంది పార్లమెంట్ సభ్యులు 8 మంది అసెంబ్లీ సభ్యులు నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్ముకోవాలని చూసినప్పుడు ఒక్క ఎకరం కూడా అమ్మనివ్వకుండా భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులు చేస్తున్న పోరాటం మీరంతా చూస్తున్నారు. ప్రభుత్వం చేస్తున్న పిచ్చి పనులను చూస్తూ ఊరుకునేది లేదు అన్నారు. అనేకమంది ఆటో డ్రైవర్లు, ట్రక్ డ్రైవర్ చనిపోయారు. కనీసవేతన చట్టం అమలు, పీఎఫ్ హెల్త్ కార్డులు ఇప్పించడంలో నా వంతు ప్రయత్నం చేస్తాను అని చెప్పారు. డ్రైవర్లు చనిపోతే కనీసం 10 లక్షలు ఆ కుటుంబాలకు అందేలా ఉండాలి. ఆ కుటుంబాలకు ఆ గ్యారంటీ, భరోసా ఇవ్వాలి. అనాథలుగా మారకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. డ్రైవర్స్ ఫోర్స్ చాలా పెద్దది. కానీ వీరి గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. మేము పట్టించుకుంటాం అని ఈ సందర్భంగ ఈటెల రాజేందర్ భరోసా ఇచ్చారు.

## ఘనంగా హనుమాన్ జయంతి శోభాయాత్ర



**మహేశ్వరం, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ ఆలయంలో ఆంజనేయ స్వామి దేవాలయం నుండి శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. మందమల్లమ్మ చౌరస్తా, విశ్వాస్ ఆసుపత్రి, చంపాపేట్ గాంధీ స్టాచ్, చంపాపేట్ చౌరస్తా, ఐఎస్ సదన్ డివిజన్ చౌరస్తా, ధోబి ఘాట్ చౌరస్తా, సైదాబాద్ ఏసీపీ ఆఫీస్ ఆవరణ నుండి సరూర్ నగర్ రోడ్ ప్రాంతాల మీదగా నిర్వహించిన ఈ యాత్రలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సౌత్ ఈస్ట్ జోన్ హైదరాబాద్ డీసీపీ కాంతిలాల్ పాటిల్ సుభాష్ ఆధ్వర్యంలో గట్టి భద్రత ఏర్పాట్లు చేపట్టారు. పలు డివిజన్ పరిధిలోని సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ ఆల్ జోన్స్ అధ్యక్షులు ఖాజా ఘుజవుద్దీన్, నారాయణరెడ్డి, సోషల్ ఆర్గనైజేషన్ వర్కర్ వి కనకదుర్గ, ప్రొఫెసర్ శ్రీలక్ష్మి, భారత్ గోర్ బంజారా సేవా సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, పీస్ కమిటీ సభ్యులు ఎన్. నరసింహ చారి, సౌత్ ఈస్ట్ జోన్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్, సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పీస్ కమిటీ సభ్యులు చింతల శ్రీనివాస్, నర్సింగ్ రావు, పి ఎల్ కృష్ణ, విజయకుమార్, లక్ష్మయ్య, శివ గోపాల్, సయ్యద్ అబ్దుల్ ఆజాం, ఎండి సలీం ఖాజా, రిజ్వాన్, నిశాంత్ ఫాతిమా, మల్తానీ, ఆధ్వర్యంలో భక్తులకు తాగునీటి బాటిల్స్, ధోబి ఘాట్, సైదాబాద్ సంతోష్ నగర్ పరిధిలోని భక్తులకు లస్సి ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ, ఏసీపీ, ట్రాఫిక్ సిఐ నరసింహ నాయక్, శ్రీను నాయక్, సంతోష్ నగర్ ఏసీపీ మహమ్మద్ గౌస్ , ఐఎస్ సదన్ సీఐ నాగరాజు, ట్రాఫిక్ ఎస్ఐలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సన్నాహక సమావేశం



**నాచారం, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** ఈ నెల 27న ఎల్కతుర్తి ఎక్స్ రోడ్‌లో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలలో భాగంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సన్నాహక సమావేశం విఎన్ఆర్ ఫంక్షన్ హాల్ మల్లాపూర్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27న చలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు అధినేత కేసిఆర్ పిలుపు మేరకు నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని చలో వరంగల్ సభను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయిజెన్ శేఖర్, మాజీ కార్పొరేటర్ లు గుండారపు శ్రీనివాస్ రెడ్డి, కొత్త రామారావు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్, కటార్ల భాస్కర్, ధర్మారెడ్డి, ఉల్లెం బాలరాజు, గుమ్మడి జంపాల్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, నవీన్ గౌడ్, భూపాల్ గౌడ్, బాల్ నర్సింహ, జయపాల్, కిరణ్, సామ్ సన్, రామదాస్, కుమార్, నరేందర్, విజయ నాయక్, మేకల ముత్యం రెడ్డి, దాసరి కర్ణ, రామ్ చందర్, విటల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నాచారం, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** మీర్పేట్ – హెచ్ బీ కాలనీ డివిజన్ లో హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ శోభయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా హనుమాన్ జయంతి

- పలు ఆలయాల్లో అన్నదానాలు, శోభయాత్రలు



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్) :** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణ పరిధిలో హనుమాన్ ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. పటాన్ చెరులోని పంచముఖి హనుమాన్ టెంపుల్, చైతన్య నగర్ కాలనీ, ప్రభు గుడి, నాయకోటి బస్తి, గౌతమ్ నగర్, శాంతినగర్ లో జరిగిన కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి పాల్గొన్నారు. అనంతరం బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా దారి పొడవునా భజనలు, జై శ్రీరామ్ నినాదాలతో వీధులన్నీ మార్మోమోగాయి. భారీ ఎత్తున యువకులు బైక్‌లపై, కాషాయపు జెండాలతో ర్యాలీలో పాల్గొన్నారు. బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీనీ, పంచముఖ హనుమాన్ గుడి నుంచి, గౌతమ్ నగర్ గుడి వరకు ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో హిందూవాహిని, బజరంగ్‌దళ్ నాయకులతో పాటు స్థానిక ప్రజలు, భక్తులు, టీమ్ సభ్యులు శ్రీరామ్, రాకేష్, అత్తర్, రాజేష్, రిషిల్, మనోజ్, విక్కీ, ఆదిత్య, రమేష్, పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



**అల్వాల్, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** శ్రీ హనుమాన్ జయంతి పర్వదినం సందర్భంగా వెంకటాపురం పలు హనుమాన్ దేవాలయాలను కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ దర్శించుకొని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లా డుతూ శ్రీ హనుమాన్ భక్తికి, బలానికి, తెలివికి బుద్ధిని ప్రతి ఒక్కరి జీవతంలో వచ్చే కష్టాలను ధైర్యంగా ఎదుర్కోనే శక్తిని హనుమంతుడు ప్రసాదిస్తారని ఆయన ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలని కోరుకున్నట్టు కార్పొరేటర్ తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాలకు పెద్దఎత్తున వచ్చిన భక్తుల సౌకర్యం కోసం కేంద్రాలు వద్ద అన్న వితరణ ఏర్పాటు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్ గౌడ్, జామ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



**అల్వాల్, ఏప్రిల్ 12నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్లోని జనప్రియ వద్ద ఆర్ యు బి కి అభివృద్ధి పనుల తన శక్తి మేర కృషిచేసి పనులకు అనుమతి పొందిన దృష్ట్యా కృతజ్ఞత భాగంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మచ్చ బొల్లారం డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు జన ప్రియ వద్ద ఇరుకుగా ఉన్న రోడ్డు ట్రాఫిక్ వలన ఇబ్బందులకు గురికాకుండా రైల్వే అధికారులతో మాట్లాడి గత 25, 30 ఏళ్ల నుండి ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించే ప్రయత్నము చేసి ఆర్ యు బి పనులకు అనుమతి తీసుకొచ్చిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు డోలి రమేష్, శోభన్ బాబు ,పవన్ కుమార్ ప్రశాంత్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, నర్ల సురేష్ ,సతీష్, తిరుపతిరావు, వెంకటేష్ యాదవ్ ,సందీప్, జగన్మోహన్ రెడ్డి రహమతుల్లా ఖాన్,జావిద్, అశోక్, సత్యనారాయణ, రవికుమార్, సులోచన ,హరిత ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఊరువాడా.. ఒక్కటై కదులుదాం..



- రజతోత్సవ సభను విజయవంతం చేయాలి
- యువ నాయకులు మాణిక్‌యాదవ్

**జిన్నారం/ పటాన్‌చెరు, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు నిండిన సందర్భంగా వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ చలో వరంగల్‌ను ఊరువాడా.. ఒక్కటై కదులుదామని యువ నాయకులు మాణిక్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సభకు సంబంధించిన పోస్టర్‌ను బొల్లారం మున్సిపల్ చైర్మన్ రోజా బాల్ రెడ్డి నివాసంలో శనివారం ఉదయం ఆయన పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడాతూ.. చలో వరంగల్ సభకు పటాన్ చెరు నుండి పార్టీ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా వేలాదిమంది తరలివచ్చేందుకు సిద్ధమయ్యారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం తేవడానికి బి.ఆర్.ఎస్ పార్టీ పుట్టింది. తెలంగాణను దేశంలోనే అన్ని రంగాలలో అగ్రగామిగా నిలబెట్టింది. ఇకముందు కూడా తెలంగాణ కోసం బిఆర్ఎస్ పార్టీ పని చేస్తుందన్నారు. సభకు బయలుదేరే ముందు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి సభకు బయలుదేరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రెడ్డి, రోజా బాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, సోమిరెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ప్రకాచారి, రవీందర్ రెడ్డి, సురేందర్ గౌడ్, భార్గవ్, ప్రభాకర్ రెడ్డి, శివరాజ్, ఆంజనేయులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సన్నబియ్యంతో సంబురంగా సన్నబువ్వ..

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్



**జవహర్‌నగర్, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన సన్నబియ్యం పంపిణీతో పేద కుటుంబాల్లో సంబురం కనిపిస్తుందని సంక్షేమ పథకాలతో తెలంగాణను స్వర్ణ యుగంలో సీఎం రేవంత్ రెడ్డి తీర్చి దిద్దుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. సన్నబియ్యం పంపిణీలో భాగంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాచారం ఫైర్ విక్టిమ్ కాలనీలోని మామిడిపల్లి పరమేష్ చారి ఇంట్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు ప్రభుత్వం అందజేస్తుందని సర్వే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు. సంవత్సరం తినే సన్నబియ్యం పేదలు తినాలనేదే సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష అని ఆరు గ్యారెంటీ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం సన్నబియ్యం ఎలా ఉన్నాయని పరమేష్ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదయ్య ,ఎస్సై లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు నాయకులు కల్లేపల్లి సదానంద్ నాయకం భాస్కర్ పటేల్, కోటేష్ గౌడ్, యాదగిరి యాదవ్, ఎర్రగడ్డ వెంకటేశ్వర్లు, వినయ్, పద్మారావు, బుజ్జి ,రాజు యాదవ్, మిట్టు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్



- ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** అనారోగ్యంతో బాధపడే నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతగానో దోహదపడుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. 131సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ ప్రాంతానికి చెందిన కొడవటి లక్ష్మీ నరసింహ తండ్రి శ్రీనివాస్ రావు ఆరోగ్య పరిస్థితిపై స్థానిక నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వారి ఆర్థిక పరిస్థితి చలించిన ఎమ్మెల్యే మెరుగైన వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా కొడవటి లక్ష్మీ నరసింహకు 3 లక్షల రూపాయల ఎల్ఓసీ మంజూరు చేయించారు. శనివారం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ లబ్ధిదారునికి ఎల్ఓసీ చెక్కును అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకునే నాయకులు, కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మూడు లక్షల రూపాయలను మంజూరు చేయించడం పేద ప్రజల పట్ల వారికున్న ప్రేమను తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ నాయకులు అడప శేషు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న

- శ్రీ వాసవి అన్నపూర్ణ సేవా సమితి




**జవహర్‌నగర్, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** అన్ని దానములలో కెల్లా అన్నదానం మిన్న అన్నం పరబ్రహ్మ స్వరూపమని శ్రీ వాసవి అన్నపూర్ణ సేవా సమితి కమిటీ సభ్యులు అన్నారు. శనివారం శ్రీ వాసవి అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతినెల పౌర్ణమి రోజున అన్నదానం చేయడం ద్వారా మాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ప్రత్యేకంగా ఈ పౌర్ణమి రోజున శ్రీ హనుమాన్ జయంతి రావడం భక్తులకు అన్నప్రసాదాన్ని. ఆలయానికి వచ్చిన భక్తులకు కాలనీవాసులకు బాటసారులకు అందించడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఈ కార్యక్రమంలోఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంగునూరి అశోక్ కుమార్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ అధ్యక్షులుబల్లి శ్రీనివాస్ గుప్తా, సీనియర్ నాయకులు కోటేష్ గౌడ్ ,బల్లి శ్రీధర్, మంకాల రవి, మంకాల మహేష్, రమేష్, రాజేందర్, ఆంజనేయులు, సాయి ,నాగరాజు, దశరథ గౌడ్, గణేష్ ,కొడిత్యాల రమేష్, తదితరులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.

## వాడవాడలా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**అల్వాల్, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** వాడవాడలా హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు.వెంకటాపురం కొత్త బస్తి హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, తదితరులు ఆలయ నిర్వాహకులు ఆమెను ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రేమ్ కుమార్ ఆలయ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు, శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ టెంపుల్ అల్వాల్ అనుబంధ దేవాలయం మైన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాగాణంలో అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశం పరాపర చైర్మన్ రాజా గోపాల్ సైచ్చర్, ఈవో వీరేశం, సిబ్బంది వెంకటరెడ్డి, సురేందర్ రెడ్డి, శివరామకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే



**అల్వాల్, ఏప్రిల్ 12( నినాదం న్యూస్):** హనుమాన్ జయంతి పర్వదినం సందర్భంగా అల్వాల్ సర్కిల్ పరిధిలో పలు హనుమాన్ దేవాలయాలను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దర్శించుకొని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అలాగే శ్రీ హనుమంతుడిని విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్, లక్ష్మీ కాంత్ రెడ్డి, చెట్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ కూలింగ్ ఫ్రిడ్జ్‌ను ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి



**నాచారం, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్) :** ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ తల్లి జ్ఞాపకార్థం బీజేఆర్ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన వాటర్ కూలింగ్ ఫ్రిడ్జ్ ను కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో వాటర్ కూలింగ్ ఫ్రిడ్జ్ ను ఏర్పాటు చేయడంతో రోగులకు, ఆస్పత్రిలో పని చేసే సిబ్బందికి వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వాటర్ కూలింగ్ ఫ్రిడ్జ్ ను ఏర్పాటు చేసినందుకు కేశెట్టి ప్రసాద్ ను ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ రాజేంద్రన్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, సీనియర్ నాయకులులి అజీజ్, సుంకు శ్రీకాంత్ రెడ్డి, పెద్ది నాగరాజు, పెద్ది శ్రీను, తాడూరి అనిల్ కుమార్, భద్రగామ నరసింహ, మామిడి శ్రీనివాస్, పూర్ణ యాదవ్, మల్లారెడ్డి, శ్రీహరి, సత్యనారాయణ, తాడూరి ఉష రాణి,భవాని, సునీత, సంధ్య, మాదవి, మీనా, రాణి పాల్గొన్నారు.

## ఐఎస్ సదన్‌లో హనుమాన్ జయంతి వేడుకలు



**మహేశ్వరం ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** యాకుత్‌పురా నియోజకవర్గం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు ఎండాకాలం పురస్కరించుకొని హనుమాన్ ర్యాలీ జయంతి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాకత్ పురం నియోజకవర్గం మదనపేట్ కురుమ గూడ డివిజన్ పరిధిలోని వాటర్ వర్కర్స్ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ ఆర్ చీఫ్ మేనేజర్ నాగేందర్ ఆధ్వర్యంలో భక్తులకు వాటర్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శ్యాంసుందర్ నాయక్, డీజీఎం నాగరాజు, మేనేజర్ శివ ప్రసాద్, వర్కింగ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రమేష్, పాండు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి



**కొడంగల్,ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** సిఎం సహాయనిధి పేదలకు వరం అని బొంరాస్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి మల్లికార్జున్ అన్నారు. నాందార్ పూర్ గ్రామానికి చెందిన కుమ్మరి సురేందర్ ఇటీవల అనారోగ్యం తో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన కుమ్మరి సురేందర్ కు సిఎంఆర్ ఎఫ్ కింద మంజూరైన లక్షరూపాయల చెక్కును మల్లికార్జున్ నిన్న అందించారు. ఈసందర్భంగా సురేందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం, జగద్గిరిగుట్ట 126 డివిజన్ లో ఏర్పాటు చేసిన హనుమాన్ జయంతి వేడుకలలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దండే రాజు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పున్నారెడ్డి అభిమాన సంఘం అధ్యక్షుడు రాజ్ కుమార్ నాయి, హర్భజన్ సింగ్ ,జతన్ సింగ్ ,రాజారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## బాల వికాస ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు



**జమ్మికుంట, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలోని కృష్ణ కాలనీలో శనివారం రోజున గుల్లి రమ-రాములు, మారేపల్లి లక్ష్మీ - దేవేందర్ల సౌజన్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల అజయ్ గౌడ్, 27వ వార్డు అధ్యక్షుడు దొడ్డే నవీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైస మహేందర్లు మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమంలో భాగంగా బాటసారుల యొక్క దాహార్తి తీర్చేందుకు బాలవికాస సంస్థ మహిళలు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఇలాంటి సేవాభావాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకొని ఈ వేసవిలో పట్టణంలో వాడవాడకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్ కే సుమలత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణలో జెండా ఎగరవేయడం ఖాయం

### -ప్రపంచంలోనే అతిపెద్ద అత్యధిక సభ్యత్వాలు ఉన్న పార్టీ బిజెపి

### -బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి



**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా గావ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమం లో భాగంగా ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామం లో బూత్ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్, బండి సాంబరాజు ఆధ్వర్యంలో గావ్ చలో బస్తి చలో కార్యక్రమం నిర్వహించారు, బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. బూత్ కమిటీ సమావేశం నిర్వహించి బిజెపి జెండాలతో కార్యకర్తలతో కలిసి ఊరేగింపు నిర్వహించారు. కుల పెద్ద మనుషుల ఇళ్లను సందర్శించి సమావేశం నిర్వహించారు. అంగన్వాడి సందర్శన హనుమాన్ దేవాలయం లో స్వచ్చత కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ గత 44 సంవత్సరాలుగా బిజెపిని నిలువరించాలని, అడ్డుకోవాలని చూసినా అనేక రాజకీయ పార్టీలు కనుమరుగయ్యాయని తెలిపారు. బిజెపిని నిలువరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం పగటి కలలు కంటుందన్నారు. అత్యధిక కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీగా బిజెపికి ప్రపంచంలోనే రికార్డు ఉందన్నారు. ప్రజలకు బిజెపి పట్ల ఉన్న విశ్వాసంతోనే దేశంలోని 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు , ఇంకో 6 భాగస్వామ్య ప్రభుత్వాలు (ఎన్డీఏ)లో కొనసాగుతున్నాయన్నారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని, అందుకే స్థానిక సంస్థలకు కూడా ఎన్నికలు నిర్వహించడానికి భయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ వారోత్సవాల మండల కన్వీనర్ మట్ట పవన్ రెడ్డి, కనగర్తి ఇంచార్జి ఉప్పు దుర్గయ్య,ఉప్పుల శ్రీనివాస్, బండి సాంబరాజు, బండి రాజు, మట్ట అరవింద్ రెడ్డి, బండి ఐలయ్య, బుర్ర మల్లయ్య,కంచం సుధాకర్, రామంచ సంపత్, మట్ట ప్రణీత్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గురుకులాల్లో సీటు సాధించిన విద్యార్థులు 20లోపు అడ్మిషన్ అవ్వండి

### -టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్




**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ జనరల్ ఉమ్మడి గురుకులాల నాలుగో తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించి వాటి ఫలితాల ఇటీవల ఆన్ లైన్ ద్వారా విడుదల చేయడం జరిగింది. అట్టి పరీక్షలు సీటు సాధించిన విద్యార్థులు ఈనెల 20 వరకు గడువు ఉన్నందున సీటు సాధించిన విద్యార్థిని విద్యార్థులు సకాలంలో కేటాయించిన గురుకులాల్లో అడ్మిషన్ పొందాలని టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ కోరారు. సీటు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, నాలుగో తరగతి వరకు చదివిన పాఠశాల నుండి ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ (టి సి) ,ఆధార్ కార్డు తదితర ఒరిజినల్ సర్టిఫికెట్స్ అన్ని తీసుకువెళ్లి అడ్మిషన్ పొందాలని పిలుపునిచ్చారు. ఆయా గురుకులాలలో సీటు పొందిన విద్యార్థుల విద్యార్థులు సకాలంలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కాని ఎడల సీటును రద్దు చేయబడుతుందని అట్టి సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అడ్మిషన్ పొందిన విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం విశాలమైన వసతులు, నాణ్యమైన విద్య , మెరుగైన ఉచిత వైద్య, రెండు స్కూలు యూనిఫామ్ లు, ఒక పిఈటి డ్రెస్, నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ కాస్మటిక్ చార్జెస్ ఇస్తూ ఒక్కొక్క విద్యార్థినీ విద్యార్థిపై సంవత్సరానికి సుమారు ఒక లక్ష యాభై వేల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలియజేశారు.

## అంతర్జాతీయ స్థాయిలో పారమిత విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**
ఇటీవల ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఫౌండేషన్ (ఐ.ఓ.ఎఫ్) ఢిల్లీ వారు వివిధ సబ్జెక్టులకు నిర్వహించిన ఒలింపియాడ్ పోటీలలో స్థానిక కొత్తపల్లి మండలం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ ర్యాంకులను సాధించారు. ఇందులో భాగంగా 9వ తరగతికి చెందిన శక్తికిరణ్ శెట్టి, జనరల్ నాలెడ్జ్ సబ్జెక్ట్ లో అంతర్జాతీయ స్థాయిలో 2 వ ర్యాంకు మరియు 9వ తరగతికి చెందిన అర్హాన్ లతీఫ్ , గణితం సబ్జెక్ట్ లో అంతర్జాతీయ స్థాయిలో 3 వ ర్యాంకు సాధించి ఆలిండియా సౌత్ జోన్ టాపర్లు గా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. వీరితో పాటు 33 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్ట్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో మెరిట్ సర్టిఫికేట్స్ సాధించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థాయి లో పతకాలు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వియుయం. ప్రసాద్, వినోద్ రావు, టి.యస్వి.రమణ, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు,రాము, గైడ్ టీచర్స్ గర్కకుర్తి ప్రదీప్, సంధ్యా రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన

### -శ్రీరామ ఆసుపత్రి డాక్టర్ శ్రీకర్

**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**
హుజురాబాద్‌లోని శ్రీరామ హాస్పిటల్ లో శనివారం ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన వచ్చింది. శ్రీరామ హాస్పిటల్ హుజురాబాద్, ఆర్కే హాస్పిటల్ కరీంనగర్, శరత్ మాక్స్ విజన్ హనుమకొండ సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఈ శిబిరంలో భారీ సంఖ్యలో వచ్చిన జనాలకు వివిధ రకాల టెస్టులు నిర్వహించారు. అందులో భాగంగా 58 రకాల ఐదువేల విలువగల టెస్టులను కేవలం 999కి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ ఆసుపత్రి డాక్టర్ శ్రీకర్, ఆర్కే ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ రాజ్ కుమార్లు మాట్లాడుతూ ప్రజలు రోగాల పట్ల చాలా జాగ్రత్త వహించాలని అన్నారు. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అలాగే వివిధ రకాల టెస్టులను కేవలం 999 కీ అతి తక్కువ ఖర్చుతో నిర్వహించడం జరిగిందని అన్నారు. మానవ శరీరంలోని ప్రతి అవయవం ముఖ్యమేనని, సమస్య చిన్నదిగా ఉన్నప్పుడే వైద్య పరీక్షలు చేయించుకొని మందులు వాడితే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని అన్నారు. శ్రీరామ హాస్పిటల్ లో ఇకనుంచి 24 గంటల వైద్య సదుపాయం అందుబాటులో ఉంటుందని, ఎవరికి ఏ రకమైన ఆరోగ్య సమస్య ఉన్న ఆసుపత్రిలో చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.

# జర్నలిస్టుల హక్కులపై పోరాటం చేసేది డబ్ల్యూ జేఐ

- డబ్ల్యూ జేఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్
- ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా జర్నలిస్టులు పనిచేయాలి
- డబ్ల్యూజేఐ అధ్యక్ష కార్యదర్శులు అంబాల ప్రభాకర్, అయిత రాధాకృష్ణ



**జమ్మికుంట, ఏప్రిల్ 12 నినాదం న్యూస్:** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేది వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూ జే ఐ) మాత్రమే అని ఆ సంఘం రాష్ట్ర నాయకులు తాడూరి కరుణాకర్, శివనాధుని ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట లో ఏర్పాటు చేసిన సమావేశంలో జమ్మికుంట మండల నూతన కమిటీని వారు ఎంపిక చేశారు. డబ్ల్యూఐజే జమ్మికుంట మండల అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయులు అంబాల ప్రభాకర్ ,ప్రధాన కార్యదర్శిగా నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్సీ ఇంచార్జ్ అయిత రాధాకృష్ణను వారు నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ముందు వరుసలో ఉంటుందని జర్నలిస్టుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తూ వారి సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో ఉన్న జర్నలిస్టుల పరిస్థితి దారుణంగా ఉందని ఒకవైపు యాజమాన్యాల ఒత్తిడి ఉంటే ఎలాంటి ఆదాయం లేకుండా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా పనిచేస్తున్న జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోతుందని వారు అన్నారు. గతంలో ఏ జర్నలిస్టు సంఘం కూడా పూర్తిస్థాయిలో జర్నలిస్టు న్యాయం చేయలేదని రాబోయే రోజుల్లో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత జర్నలిస్టులతో పాటు పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల కూడా



ప్రభుత్వం అందించే అన్ని ప్రయోజనాలలో ప్రతిఫలం వచ్చే విధంగా డబ్ల్యూ జేయు ఉంటుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఘాన్ని నూతన కమిటీ ఆధ్వర్యంలో మరింత బలోపేతం చేసి ముందుకు సాగాలని అందరూ కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని వారు సూచించారు. అనంతరం నూతన కమిటీకి వారు శుభాకాంక్షలు తెలిపారు.

**జర్నలిస్టుల సంక్షేమమే మా లక్ష్యం...**
**జమ్మికుంట మండల అధ్యక్ష కార్యదర్శులు..**
వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జమ్మికుంట మండల అధ్యక్ష కార్యదర్శిగా ఎన్నికైన అంబాల ప్రభాకర్ అయిత రాధాకృష్ణ మాట్లాడుతూ, మాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సంఘం సభ్యులందరినీ ఏకం చేసి సంఘం అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమమే మా లక్ష్యం అని వారికి ఏ సమస్య వచ్చినా అండగా నిలుస్తామని నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలిసేలా వార్త కథనాలు అందించే విధంగా జర్నలిస్టులు పనిచేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మోరె ప్రశాంత్, జిల్లా అధ్యక్షులు ఎన్. కేదారి, సీనియర్ పాత్రికేయులు పబ్బు శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు, మద్దెర్ల,కుమారస్వామి, ఎన్.సతీష్, సహాయ కార్యదర్శులు నేదురు సమ్మయ్య, పసునూటి శ్రీకాంత్,కొంగల కుమార్ యాదవ్, కమిటీ సభ్యులు కె. విజయ్, ఎన్.శంకర్, శ్రీనివాస్, దేవేందర్, రాజు, రవి, సుజాత, తదితరులు ఉన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో భక్తుల కోసం చలివేంద్రం ప్రారంభం



**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**
.. అపర భద్రాద్రిగా పేరుందిన ఇల్లంద కుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం లో నిర్వహించే రథోత్సవాలు,నాగబెల్లి ఉత్సవాల కోసం జమ్మికుంట జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల పదో తరగతి 1983- 84 బ్యాచ్ ఆధ్వర్యంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జెడ్పి మాజీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, దేవాలయ కమిటీ చైర్మన్ ఇంగ్లె రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు జెడ్పి మాజీ చైర్పర్సన్ కనుమల విజయ మాట్లాడుతూ 1983- 84 10వ తరగతి జెడ్పి హెచ్ఎస్ బాలుర పాఠశాల జమ్మికుంట బాల్యమిత్రులు కరోనా సమయం నుంచి సామాజిక సేవలో పాల్గొం టున్నారని గత ఐదు సంవత్సరాలుగా ఇల్లంతకుంట సీతారాముల బ్రహ్మోత్సవాలకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తులకు సేవలు చేయడం అభినందనీయమన్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ రామారావు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు నాలుగు రోజులపాటు భక్తులకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్న బాల్య మిత్రుల సేవా సమితి చేయూ తను అభినందించారు. బాల్య మిత్రుల సేవా సమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం పదవ తరగతి చదువుకున్న మిత్రులమంతా బాల్య మిత్రుల సేవాసమితి ఏర్పాటు చేసుకొని గత ఐదు సంవత్సరాలుగా సామాజిక సేవలో పాల్గొంటున్నామని ఈ క్రమంలో ఇల్లంద కుంట రామాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వేలాది భక్తులకు నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. బాల్య మిత్రుల చేతతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, తమకు మొదటి నుంచి సహకరిస్తున్న జెడ్పి మాజీ చైర్పర్సన్ కు కృతజ్ఞతలు తెలిపారు. నిర్వహిస్తున్న చలివేదిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కే సుధాకర్, ఆలయ కమిటీ డైరెక్టర్లు బాల్య మిత్రుల సేవాసమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు, ప్రధాన కార్యదర్శి మంద వెంక రెడ్డి కోశాధికారి డి. సంపత్, బాల్యమితుల సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర




**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట అంబేద్కర్ చౌరస్తా లో అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ( మోత్కులగూడెం ) 9,10 11 వార్డులలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ మాట్లాడుతూ, హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ ఆదేశాల మేరకు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహిస్తున్నామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగాన్ని అవమానపరచాడని అంబేద్కర్ ఆశయాలను బిజెపి తూట్లు పొడుస్తుందని వారు ఈ సందర్భంగా అన్నారు. రాబోయే రోజుల్లో రాజ్యాంగాన్ని కాపాడేది కాంగ్రెస్ పార్టీ అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో భారతదేశం లో సుపరిపాలన అందిస్తుందని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజల తలరాతలు మారుతాయి అని వారు ఈ సందర్భంగా వార్డుల్లో ఉన్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ పాదయాత్ర కొనసాగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని సన్న బియ్యంతో పేద మధ్యతరగతి కుటుంబాలు కడుపునిండా అన్నం తింటున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, మహిళా అధ్యక్షురాలు రేణుక శివకుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్-బి అధ్యక్షులు మోలుగూరి సదయ్య, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గూడెపు సారంగపాని,జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్. చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజి సర్పంచ్ పొనగంటి మల్లయ్య,మండల యూత్ అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, మాజి కౌన్సెలర్ పొనగంటి రామ్, బిట్ల మోహన్,సాయిని రవి, నాగేందర్, పొనగంటి రవి, ఎగ్గాని శ్రీనివాస్, నరిగే సుమన్, పొనగంటి విష్ణువర్ధన్, తోట స్వప్న,మోలుగురి సతీష్, నాగేంద్ర చారీ, ఉడుగుల మల్లయ్య,ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి రాకేష్, రాజాకొమురయ్య,పొనగంటి కుమార్,ముద్దామాళ్ళ రవి, దొడ్డె సదానందం, చందుపషా, మడిపల్లి అశోక్, తిరుపతి శ్రీనివాస్, దేశిని శ్రీనివాస్, పాతకాల అనిల్,,దాదాపు ఈ యాత్రలో వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాలుగొని విజేయవంతం చేసినారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,జమ్మికుంట పట్టణ,మండల,మరియు ,మహిళా కాంగ్రెస్,అనుబంధ సంఘాల కార్యకర్తలు,%చీూఖ×%, యూత్ కాంగ్రెస్ నాయకులు, %ాజ/ూ% సెల్,%దీజ% సెల్, కిసాన్ సెల్ నాయకులు పాలుగొని పాదయాత్రను విజయవంతం చేసినారు.

# బిజెపికి ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం



**కరీంనగర్, ఏప్రిల్ 13(నినాదం న్యూస్):**
భారతీయ జనతా పార్టీ నమ్ముకున్న సిద్ధాంతం , 44 ఏళ్ల కఠోర శ్రమ , పోరాటం, త్యాగాల తో నేడు దేశంలోనే తిరుగులేని శక్తిగా పార్టీ అవతరించి , ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ ప్రోగ్రాంలో భాగంగా పార్టీ పిలుపు మేరకు శనివారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ లో గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అలుగునూరు లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో , జెండా గద్దె వద్ద డివిజన్ బిజెపి శ్రేణులు స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి, అలుగునూరు- 2 అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ, ఇటీవల బీజేపీని అడుగుపెట్టనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి పోటీ చేసిన కామారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఆయన బిజెపి చేతిలో ఓడిపోయారన్నారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న మల్కాజిగిరి పార్లమెంటు స్థానాన్ని, సొంత జిల్లా మహబూబ్ నగర్ లో పార్లమెంటు స్థానాన్ని బీజేపీ గెలుచుకుందని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ స్థానాన్ని కూడా బిజెపి కైవసం చేసుకుందనే విషయాలు మరిచిపోయి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని విమర్శించారు బిజెపి గురించి అడ్డగోలుగా మాట్లాడే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనపట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని , ప్రజలే ఆయనకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, భవిష్యత్తులో తెలంగాణలో ఇక కాంగ్రెస్ ను అడుగు పెట్టనీయవద్దనే ఆలోచనకు ప్రజలు వచ్చారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అలుగునూరు 133 ,134 బూత్ అధ్యక్షులు చిందం అంజి, జంగపల్లి వినయ్, నాయకులు కొత్తూరి శ్రీనివాస్, చిందం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగులను సన్మానించిన కమిషనర్ ఎండి ఆయాజ్

**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**
రాష్ట్రంలోనే 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేసి జమ్మికుంట మున్సిపాలిటీ మొదటి స్థానంలో నిలవడానికి కృషిచేసిన తోటి మున్సిపల్ ఉద్యోగులను జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ ప్రశంసా పత్రాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీలో ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేశారని రాష్ట్రస్థాయిలో 139 మున్సిపాలిటీల కంటే ముందంజలో జమ్మికుంట మున్సిపాలిటీ ఉందని కమిషనర్ ఎండి ఆజాద్ అన్నారు. అందుకుగాను ఆయనకు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఇట్టి ప్రశంసా పత్రం నాకు రావడానికి నా తోటి ఉద్యోగస్తులే కారణమని ఈ యొక్క సమావేశంలో ముఖ్యంగా సిద్దూరి సంపత్ రావు,కడెం ఉపేందర్, మొగిలి (గోవిందా) ప్రవీణ్ రెడ్డి ఈ నలుగురు నాలుగు పిల్లర్లు లాగా నిలబడి ప్రతి ఒక్క ఉద్యోగస్తునికి సపోర్ట్ గా నిలబడి ఈ వసూలులో వారి వంతు వారు కృషి చేశారని ప్రశంసించి అందులో భాగంగా సిద్దూరి సంపత్ రావును బెస్ట్ పెర్ఫార్మెన్స్ కింద ప్రశంస పత్రాన్ని అందజేస్తూ శాలువాతో సన్మానించారు. తోటి ఉద్యోగస్తులు అందరికీ అభినందనలు తెలిపారు.

## సాంఘిక శాస్త్ర ఒలంపియాడ్‌లో అల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు



**కరీంనగర్, ఏప్రిల్ 12(నినాదం న్యూస్)**
సాంఘీక శాస్త్రం ద్వారా విద్యార్థులకు సామాజిక అవగాహన పెరుగుతుందని ముఖ్యంగా సమాజంలో నిర్వర్తించాల్సిన భాద్యతల గురించి స్పష్టంగా తెలుస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి.నరేందర్ రెడ్డి స్థానిక, కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులకు జోనల్ స్థాయిలో నిర్వహించినటువంటి సాంఘీకశాస్త్ర ఒలంపియాడ్లో బంగారు పతకాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రశంసా పత్రాల ప్రధానం సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు సాంఘీకశాస్త్రంలో పట్టు సాధించాలనే పట్టుదల కల్గి ఉండాలని, విషయాలను సమగ్రంగా తెలుసువోడం, సమాజం పట్ల చక్కటి అవగాహన కల్గుతుందని తెలుపుతూ నేడు చాలా మంది అవగాహనలేమితో ఉండడం చాలా విచారకరమని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు అన్ని రకాలుగా అత్యుత్తమ భోదనతో పాటు శిక్షణ ఇప్పిస్తు విషయంలో పట్టు సాదించే విధంగా ప్రణాళికను రూపొందించి చక్కగా అమలుపరుస్తున్నామని చెప్పారు. పోటీ పరీక్షల్లో అయిన ఈ అంశం గురించి ప్రశ్నలు అడుగుతారని ఈ అంశం ద్వారా విజయం పొందుతారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ అంశం యొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని పాఠశాల స్థాయిలో చక్కటి శిక్షణను ఇస్తున్నామని విజయమే లక్ష్యంగా ముందుకు పయనింపచేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .

## చలో బస్తీ కార్యక్రమంలో బిజెపి నాయకులు

### -పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు



**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**
తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే అని బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కొలకాని రాజు అన్నారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి 16 వార్డ్ లో భారతీయ జనత పార్టీ 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చలో బస్తి అనే కార్యక్రమాన్ని జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి 16 వ వార్డ్ లో వార్డ్ బూత్ అధ్యక్షులు పుల్లూరి ప్రశాంత్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మాజీ పట్టణ అధ్యక్షులు జీడి మలేష్ లు వార్డు ప్రజలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పథకాలు బీమా పాలసీ వివరాలు, ముద్ర లోన్, విశ్వకర్మ యోజన, ఉజ్వల పథకం ఇలా తదితర ముఖ్యమైన అంశాలను ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం బూత్ అధ్యక్షుని ఇంట్లో తేనీరు సంధ్యాకాల అల్పాహారం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లపు రవి ఎస్సీ మోర్చా అధ్యక్షులు శనిగరపు రవి, ఇటుకల స్వరూప, గర్రెపల్లి నిరూపరాణి, బూరుగుపల్లి రామ్ రాచ పెల్లి ప్రశాంత్ కేశ స్వరూప,, శ్రీవర్తి అఖిల్, బోడికల విజయ్ ,కవ్వంపల్లి రాజేందర్ మరియు వార్డ్ కమిటీ మెంబర్స్ శివసాయి, మహేష్, శ్రీనాథ్, రాజు, అరుణ్, మింటు, అంజి, అఖిల్, నరేందర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## రామనామ స్మరణతో మారుమోగిన కొండగట్టు

**మల్యాల, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**
జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం ఆలయ పరిసర ప్రాంతాలు స్వామివారి దీక్షపరు లతో రామనామ స్మరణముతో మార్మోగింది హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి కాలినడకన కొండపైకి చేరుకొని క్యూ లైన్ ద్వారా భక్తులు దేవుడిని దర్శించుకున్నారు సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మధుమేహం ఉన్న వారికి ఈ పువ్వు సంజీవని


-ఒక్కటి తింటే షుగర్ మటుమాయం!




.అరటి పువ్వుల్లో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. మెగ్నీషియం సాధారణంగా మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఈ నేపథ్యంలోనే అరటిపువ్వు తీసుకోవడం వలన అందులోని మెగ్నీషియం మానసిక ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మానసిక ప్రశాంతతను పెంచుతుంది.తద్వారా రక్తంలో షుగర్ లెవెల్స్ కంట్రోల్‌లో ఉంటుంది. అరటి పువ్వులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్తం లోపాన్ని తీర్చడంలో సహాయపడుతుంది. ఈ కారణంగా రక్తహీనతతో బాధపడేవారు దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలి.ఇటీవల కాలంలో గుండె సమస్యలు ఎక్కువగా కొవ్వు పదార్థాలను తీసుకోవడం వలనే వస్తుందని వైద్యులు చెబుతున్నారు. అయితే అరటిపువ్వు శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడటంతో పాటు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించగలవు. అరటి పువ్వులోని టానిన్లు, ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, ఆక్సీకరణ నష్టాన్ని తొలగిస్తాయి. తద్వారా గుండె రోగులలో అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.అరటి పువ్వులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్తం లోపాన్ని తీర్చడంలో సహాయపడుతుంది. ఈ కారణంగా రక్తహీనతతో బాధపడేవారు దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలి. యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ ప్రభావం నుండి రక్షించి, సెల్ డ్యామేజ్‌ను తగ్గిస్తాయి. దీని వల్ల మధుమేహం వల్ల కలిగే మానసిక నష్టం లేదా ఇతర అవయవ నష్టాన్ని కూడా తగ్గించవచ్చు.అరటి పువ్వు నెఫ్రో ప్రొటెక్టివ్ యాక్టివిటీని కలిగి ఉంది. ఇది కిడ్నీ దెబ్బతినకుండా కాపాడుతుంది. అరటి పువ్వులలో ఉండే పీచు మూత్రపిండాల్లో రాళ్లతో పోరాడుతుంది. అరటి పువ్వులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి ప్రోస్టేట్ గ్రంధి పరిమాణాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ఇందులోని సిట్రిక్ యాసిడ్, అమినో యాసిడ్స్ ప్రోస్టేట్ గ్రంధిని సాధారణ పరిమాణానికి తీసుకువస్తాయి.అరటి పువ్వు అధిక రక్తపోటు సమస్యను దూరం చేస్తుంది. ఇది యాంటీ హైపర్‌టెన్సివ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇది రక్తపోటును నియంత్రించగలదు. ఇందులో ఉండే పీచు, యాంటీ ఆక్సిడెంట్లు, అనేక పోషకాలు అనేక ఇతర వ్యాధులకు దివ్యౌషధంగా పనిచేస్తాయి.




# కిడ్నీలు హెల్తీగా ఉండాలంటే...



.మానవ శరీరంలో కిడ్నీలు కీలకమైన అవయవాలు. ఇవి శరీరంలోని వ్యర్థ పదార్థాలను వడపట్టి, మూత్ర రూపంలో బయటకు పంపే కీలక బాధ్యతను నిర్వహిస్తాయి. కాబట్టి వాటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు.ముఖ్యంగా ఉదయాన్నే కొన్ని ఆరోగ్యకరమైన డ్రింక్ లను తీసుకోవడం ద్వారా మూత్రపిండాలను శుభ్రంగా ఉంచుకోవచ్చు. వేసవిలో శరీరానికి తేమ అందించడంలో, డీటాక్సిఫికేషన్ లో ఇవి ఎంతగానో సహాయపడతాయి. అలాంటి డ్రింక్ లు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం.





.తాజా అల్లం ముక్కలతో ఉడకబెట్టి తయారయ్యే అల్లం టీ అనేది మూత్రపిండాలకు మేలు చేసే సహజమైన డ్రింక్. ఇందులో ఉండే యాంటీ ఇంఫ్లమేటరీ గుణాలు మూత్రపిండాల్లో ఉండే వాపును తగ్గిస్తాయి. అలాగే ఇది టాక్సిన్లను బయటకు పంపే ప్రక్రియకు వేగవంతం చేస్తుంది. ప్రతిరోజూ ఉదయాన్నే ఒక కప్పు అల్లం టీ తాగడం వల్ల శరీరం చురుకుగా ఉంటుంది.నిమ్మరసం కలిపిన నీటిలో ఉండే సిట్రిక్ యాసిడ్ మూత్రపిండాల్లో రాళ్ల ఏర్పడటాన్ని నిరోధిస్తుంది. ఇది శరీరంలోని హానికర పదార్థాలను శుభ్రపరిచే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. రోజూ ఉదయాన్నే ఒక గ్లాస్ చల్లని నీటిలో నిమ్మరసం కలిపి తాగితే శరీరం ఫ్రెష్ గా ఉంటుంది.గ్రీన్ టీలో ఉండే కెటచిన్స్, పాలీఫినాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంలో సహాయపడతాయి. ఇవి మూత్రపిండాలను ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుండి రక్షిస్తాయి. ఇది కిడ్నీల పనితీరును మెరుగుపరుస్తుంది.చిన్న మోతాదులో యాపిల్ సైడర్ వెనిగర్‌ను నీటిలో కలిపి తాగడం వల్ల మూత్రపిండాల్లో రాళ్ల సమస్యను తగ్గించవచ్చు. ఇది శరీరంలోని పీహెచ్ స్థాయిని సమతుల్యం చేస్తుంది. దీనివల్ల మూత్రపిండాలు ఆరోగ్యంగా పనిచేస్తాయి.తాజా కొబ్బరి నీళ్లు శరీరానికి తేమను అందించడంలో కీలకంగా ఉంటాయి. ఇందులో ఉండే సహజ ఎలక్ట్రోలైట్స్ మూత్రపిండాలపై వచ్చే ఒత్తిడిని తగ్గిస్తాయి. వేసవిలో ఈ నీరు తాగడం వల్ల డీహైడ్రేషన్ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.బార్లీ విత్తనాలను ఉడికించి వడకట్టి తాయారు చేసే ఈ నీరు మూత్రపిండాల నుండి టాక్సిన్లను బయటకు పంపే శక్తిని కలిగి ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు బీపీని నియంత్రణలో ఉంచుతుంది. ఉదయాన్నే తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.క్రాన్బెర్రీ పండ్లలో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు మూత్రనాళాల్లో ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఇది యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. మూత్రపిండాల ఆరోగ్యానికి ఇది ఒక మంచి రక్షణ కవచంలా పనిచేస్తుంది.తులసి ఆకులతో తయారయ్యే తులసి నీళ్లలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉండటంతో శరీరాన్ని డీటాక్స్ చేయడంలో ఇవి బాగా సహాయపడతాయి. మూత్రపిండాలతో పాటు కాలేయ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి.ఈ డ్రింక్ లు అన్నింటి కంటే కూడా వాటర్ తాగడం చాలా అవసరం. రోజూ కనీసం 3 నుంచి 5 లీటర్ల నీరు తాగడం వల్ల శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగించడానికి మూత్రపిండాలు బాగా పనిచేస్తాయి. వేసవిలో ఇది మరింత అవసరం.ఈ డ్రింక్ లను ఉదయాన్నే అలవాటు చేసుకోవడం ద్వారా కిడ్నీల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. ఇవి సహజ పదార్థాలతో తయారవడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు. ప్రతిరోజూ ఒకటి లేదా రెండు డ్రింక్‌లను తీసుకోవడం ద్వారా శరీరానికి శక్తిని, కిడ్నీలకు రక్షణను అందించవచ్చు.

### ఈ వ్యాధులున్నవారికి కొత్తిమీర రసం

# అమృతంతో సమానం

.కొత్తిమీర మన వంటగదిలో సర్వసాధారణంగాకనిపించే పదార్థం. దీనిని కూరలు, చట్నీలలో రుచి కోసం ఉపయో గిస్తాం, కానీ కొత్తిమీర రసం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలుసా? ఉదయం ఖాళీ కడుపుతో కొత్తిమీర రసం తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా కొన్ని వ్యాధులకు ఈ జ్యూస్ దివ్యౌషధంలో పనిచేస్తుంది. ఆ ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.



.1. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది కొత్తిమీర రసంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఉత్తేజపరుస్తాయి. ఖాళీ కడుపుతో ఈ రసం తాగడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో సహాయ పడుతుంది.

.2. రోగనిరోధక శక్తిని పెంచుతుంది

కొత్తిమీరలో విటమిన్ సి, విటమిన్ ఎ, ఇతర పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. రోజూ ఉదయం కొత్తిమీర రసం తాగడం వల్ల జలుబు, ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ పొందవచ్చు.

.3. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది కొత్తిమీర రసంలోని యాంటీఆక్సిడెంట్లు చర్మంలోని విష పదార్థాలను తొలగించి, మొటిమలు చర్మ సమస్యలను తగ్గిస్తాయి. ఇది చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా మార్చడంలో సహాయపడుతుంది.

.4. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. కొత్తిమీర రసం తక్కువ కేలరీలతో ఉండి, జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఖాళీ కడుపుతో తాగడం వల్ల శరీరంలో కొవ్వు కరగడం సులభతరమవుతుంది. ఇది బరువు నియంత్రణకు ఒక సహజమైన మార్గం.

## మార్కెట్

### ఈ స్టాక్‌లను కొంటే

# లాభాల పంటే

### ఏడాదిలో 30 శాతం వరకూ రాబడి

.ఏప్రిల్ నెలలో స్టాక్ మార్కెట్ అస్థిరంగానే ఉంది. అయితే కొన్ని బ్రోకరేజ్ సంస్థలు సుమారు 19 నుంచి 30 శాతం అధిక రాబడి ఇవ్వగలిగిన కొన్ని స్టాక్ లను సిఫారసు చేస్తున్నాయి.వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం. కొందరికి స్టాక్ లు కొనాలనే ఆసక్తి ఉన్నప్పటికీ వేటిని ఎంపిక చేసుకోవాలో తెలియదు. అలాంటి వారి కోసం ప్రముఖ బ్రోకరేజ్ సంస్థలు కొన్ని స్టాక్ లను సూచించాయి. ఇవి రాబోయే 12 నెలల్లో బలమైన రాబడిని సాధిస్తాయని అంచనా వేస్తున్నాయి. వీటిలో గుజరాత్ గ్యాస్, జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, అఫిల్ (ఇండియా) లిమిటెడ్ ఉన్నాయి. వీటి ద్వారా రాబోయే 12 నెలలకు 19 శాతం నుంచి 34 శాతం వరకూ ఆకర్షణీయమైన అప్ సైడ్ సామర్థ్యాన్ని అందిస్తాయి.

**గుజరాత్ గ్యాస్**

.గుజరాత్ గ్యాస్ పై మోతీలాల్ ఓస్వాల్ కంపెనీ బై రేటింగ్ ను కొనసాగించింది. రూ.475 లక్ష్య ధరను నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధర రూ.399 కాగా, దాదాపు 19 శాతం పెరుగుదలను సూచిస్తుంది. థానే, అహ్మదాబాద్, రాజస్తాన్ లోని గ్రామీణ ప్రాంతాలలో వ్యాపార విస్తరణకు గుజరాత్ గ్యాస్ పెట్టుబడులు పెడుతోంది. ఇది దేశంలోనే అతిపెద్ద సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) కంపెనీ. రాబోయే రోజుల్లో కొన్ని పరిస్థితులు గుజరాత్ గ్యాస్ కు అనుకూలంగా మారతాయని భావిస్తున్నారు.

**జనస్మాల్ ఫైనాన్స్ బ్యాంకు**


.జనస్మాల్ ఫైనాన్స్ బ్యాంకు (జేఎస్ఎఫ్బీ)పై నువామా బై రేటింగ్ తో పాటు రూ.600 లక్ష్య ధరతో కవరేజీ ప్రారంభించింది. ప్రస్తుత దీని మార్కెట్ ధర రూ.447 కాగా.. 34 శాతం పెరుగుదలను నమోదయ్యే అవకాశం ఉంది. దేశమంతటా పేదలకు, బ్యాంకు సేవలు అందుబాటులో లేని వారికి సేవ చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే పెరిగిన ఖర్చులతో పాటు మైక్రో ఫైనాన్స్ లోన్ బుక్ లో క్షీణత కారణంగా 2025 ఆర్థిక సంవత్సరం లాభాలలో అంత పెరుగుదల లేకపోవచ్చు. కానీ 2026 ఆర్థిక సంవత్సరం అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు.

**అఫిల్ (ఇండియా) లిమిటెడ్**

.అఫిల్ (ఇండియా) లిమిటెడ్ లక్ష్య ధర రూ.1880లో మిరే అసెట్ షేర్ ఖాన్ బ్రోకింగ్ కంపెనీ మార్పు చేయలేదు. ప్రస్తుతం ఈ స్టాక్ మార్కెట్ ధర రూ.1460గా ఉంది. ఈ కంపెనీ యాజమాన్యం ఆప్టిక్స్ ఏఐ, హైపర్ కాంటెక్చువల్, హైపర్ లోకలైజ్డ్ క్రియేటివ్ లను అందించడం ద్వారా తన 3ఐ వినియోగదారుల ప్లాట్ ఫాంను మెరుగుపర్చుకోనుంది. కనెక్టెడ్ టీవీల (సీటీవీ) ద్వారా కస్టమర్లను పెంచుకోవాలని భావిస్తోంది.

# యువతకు ష్యూరిటీ లేకుండా లోన్లు

.భారత ప్రభుత్వం దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం అనేక రకాల పథకాలను నిర్వహిస్తుంది. వివిధ వర్గాల నుండి వచ్చే ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం ఈ పథకాలను తీసుకువస్తుంది.చాలా మంది యువత వ్యాపారాన్ని స్థాపించాలని అనుకుంటున్న నేపథ్యంలో వారికి పెట్టుబడికి అవసరమయ్యే సొమ్మును రుణం కింది అందిస్తున్నారు. అయితే ఇప్పుడు మార్కెట్లో హామీ లేకుండా ఎవరూ మీకు డబ్బు ఇవ్వరు. కానీ ప్రభుత్వం హామీ లేకుండా మీకు డబ్బు ఇస్తుంది. ప్రధానమంత్రి ముద్ర రుణ పథకంలో మీరు మీ వ్యాపారాన్ని స్థాపించడానికి లేదా దానిని విస్తరించడానికి రుణం తీసుకోవచ్చు.ముద్ర రుణం ఇవ్వడం అనేది ఇది మీ అవసరం, అర్హత ప్రకారం ఉంటుంది. ముఖ్యంగా ఈ పథకంలో మీరు హామీ లేకుండా రుణం పొందుతారు. ప్రధాన మంత్రి ముద్ర యోజన కింద ఇప్పటివరకు రూ.33 లక్షల కోట్లకు పైగా హామీ లేకుండా రునాలు ఇచ్చారు. ఇందులో శిశు రుణం 50 వేల వరకు అందుబాటులో ఉంది. కిషోర్ రుణం 50 వేల నుండి రూ.5 లక్షల వరకు, తరుణ్ రుణం రూ.5 లక్షల నుండి 10 లక్షల వరకు ఉంటుంది. తరుణ్ రుణాన్ని తిరిగి చెల్లించడం ఆధారంగా తరుణ్ ప్లస్ రూ.20 లక్షల వరకు అందుబాటులో ఉంది. మీరు %ప్ట్రజూం://బంఎఋఎఅఎత్తీఖు.అఅ% వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.



**ప్రధాన మంత్రి స్వానిధి యోజన**

.2020 సంవత్సరంలో వీధి వ్యాపారుల వ్యాపారాన్ని స్థాపించడానికి, విస్తరించడానికి భారత ప్రభుత్వం ప్రధాన మంత్రి స్వానిధి యోజనను ప్రారంభించింది. ఈ పథకం కింద, ప్రభుత్వం హామీ లేకుండా రుణం ఇస్తుంది. దీనిని మూడు సార్లు ఇస్తారు. ఈ స్కీమ్‌లో మొదటిసారి రూ. 10 వేల వరకు రుణం ఇస్తారు. ఈ రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లిస్తే రెండోసారి రూ. 20,000 వరకు రుణం ఇస్తారు. మూడోసారి రూ. 50,000 వరకు రుణం ఇస్తారు. ఈ రుణం ఎటువంటి హామీ లేకుండా ఇస్తారు.

**ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన**

సాంప్రదాయ పనులు చేసే చేతివృత్తులవారికి రుణాలు అందించడానికి భారత ప్రభుత్వం ఒక ప్రత్యేక పథకాన్ని నిర్వహిస్తుంది. ఈ చేతివృత్తులవారికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద ప్రభుత్వం రుణాలు అందిస్తుంది. ఇందులో ముందుగా రూ. లక్ష వరకు రుణం ఇస్తారు. ఈ రుణాన్ని సక్రమంగా తిరిగి చెల్లిస్తే మళ్లీ రూ. 2 లక్షల వరకు రుణం ఇస్తారు.

## కొండెక్కిన పసిడి..

### ఇక బంగారం కొనడం కష్టమే..



.లకారానికి నాలుగంటే నాలుగే అడుగుల దూరంలో ఉంది బంగారం. అది గట్టిగా పరుగులు పెడితే ఒక్క రోజులో లక్ష రూపాయలను దాటేసేలా ఉంది. గోల్డ్ రేట్లు తగ్గొచ్చని చెప్పిన అంచనాలను తల్లకిందులు చేసి మరీ పదండి ముందుకు అంటోంది పసిడి.అయితే ఆ ఒక్కటి జరిగితే మాత్రం పుత్తడి రేటు పడే చాన్స్ ఉందంటున్నారు అనలిస్టులు. ఇంతకీ ఏంటది?కొన్నాళ్లుగా నాన్‌స్టాప్ రన్నింగ్ చేసిన పసిడి రేట్లకు ఈమధ్య కాస్తా బ్రేకులు పడ్డాయి. బంగారం ధరలు కొద్దిగా దిగొచ్చాయి. అయితే మళ్లీ ఒక్కసారిగా గోల్డ్ రేట్లు భగ్గుమని ఆల్ టైమ్ హైకి చేరాయి. లక్ష రూపాయలకు చేరువ అయింది బంగారం. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.96,540కి చేరింది. గత మూడు రోజుల్లో బంగారం ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ స్పీడ్ చూస్తుంటే లక్షను దాటేలా కనిపిస్తోంది. 2 రోజుల్లోనే 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 6 వేల దాకా పెరిగింది. ఇక వెండి కిలో ధరరూ.95,500 పలుకుతోంది.గత వారం బంగారం ధరలు భారీగా తగ్గినట్లే కనిపించింది. తులం బంగారం కొందామని వినియోగదారులు ప్లాన్ చేసుకునే లోపే మళ్లీ గోల్డ్ రేట్లు విపరీతంగా పెరిగాయి. ఇతర దేశాలపై విధించిన టారిఫ్‌లను తాత్కాలికంగా నిలుపుదల చేసిన ట్రంప్.. చైనాపై మాత్రం సుంకాల సమరాన్ని కొనసాగించారు. ఆ దేశంపై ఏకంగా 145 శాతం టారిఫ్‌లను విధించారు. దానికి ప్రతిగా చైనా కూడా అమెరికాపై 125 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ పరిణామాలు ఆర్థిక అనిశ్చితికి కారణమయ్యాయి. దీంతో మాంద్యం భయాలు నెలకొన్నాయి. డాలర్ ఇండెక్స్ నూరు డాలర్లకు దిగువకు చేరడం పసిడికి మరింత డిమాండ్ పెంచింది. సెంట్రల్ బ్యాంకులు కూడా పెద్ద మొత్తంలో బంగారం నిల్వలను పెంచుకుంటుండడం..పుత్తడి ధరకు రెక్కలు రావడానికి కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు.అయితే పెరుగుట విరుగుట కొరకే అన్నటు బంగారం రేటు తగ్గే అవకాశం ఉందనే విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. అమెరికా, చైనా ట్రేడ్ వార్‌తో ప్రపంచ ఆర్థిక పరిస్థితి తల్లకిందులు అవుతోంది. అమెరికాను ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణ భయాలు అలుముకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఇన్‌ఫ్లేషన్ పెరిగితే, దాన్ని ఎదుర్కోవడానికి ఉన్న ఏకైక ఆయుధం బంగారం మాత్రమే. ఎందుకంటే బంగారాన్ని హెడ్జ్ ఫండ్‌గా ఉపయోగిస్తారు.వజ్రాన్ని వజ్రమే కోస్తుందన్నట్లు ఈ బంగారం నిల్వలే గోల్డ్ రేట్లు తగ్గించవచ్చనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అన్ని దేశాలను అతలాకుతలం చేస్తున్న సుంకాల సమరంతో ద్రవ్యోల్బణం విరుచుకుపడే అవకాశం కనిపిస్తోంది. అదే గనుక జరిగితే ప్రపంచ దేశాల్లో ధరలు ఒక్కసారిగా పెరిగిపోయే ప్రమాదం ఉంది. దానికి అడ్డుకట్ట వేసేందుకు చాలా దేశాల సెంట్రల్ బ్యాంకులు ఓ ఐదారు వేల టన్నుల గోల్డ్‌ను ప్రపంచ మార్కెట్‌లో అమ్మకానికి పెడితే.. గోల్డ్ రేట్లు ఒక్కసారిగా ధమాల్‌మనే పరిస్థితి కూడా రావొచ్చనేది విశ్లేషకుల అంచనా. అయితే పరిస్థితులు ఎటు దారితీస్తాయో ఇప్పుడే చెప్పలేమంటున్నారు నిపుణులు.

### నాలుగేళ్ల పెట్టుబడితో

# జీవితాంతం రాబడి..

నెలవారీ స్థిరమైన ఆదాయాన్ని అందించే నిధిని నిర్మించడానికి జాగ్రత్తగా ప్రణాళిక, వాస్తవిక ఆర్థిక అంచనాలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. భవిష్యత్2లో నెలకు రూ.2 లక్షలు సంపాదించడానికి అంటే సంవత్సరానికి రూ. 24 లక్షల రాబడి రావడానికి ఇప్పటి నుంచి నాలుగేళ్లు పెట్టుబడి పెట్టి 15 ఏళ్ల తర్వాత రిటర్న్స్ తీసుకోవాల్సి ఉంటుంది. పెట్టుబడులపై స్థిరమైన ఆదాయాన్ని సంపాదించడానికి విస్తృతంగా ఆమోదించిన నియమం సురక్షిత ఉపసంహరణ రేటు ఆధారంగా ఉంటుంది. సాధారణంగా ఇది సంవత్సరానికి 4 శాతం వరకు ఉంటుంది. మీ పొదుపులు చాలా త్వరగా క్షీణించే ప్రమాదం లేకుండా మీరు ప్రతి సంవత్సరం మీ మొత్తం కార్పస్‌లో 4 శాతం ఉపసంహరించుకోవచ్చని ఈ నియమం సూచిస్తుంది. అందువల్ల నెలకు రూ. 2 లక్షల ఆదాయం పొందడానికి, మీరు రూ. 6 కోట్ల కార్పస్‌ను నిర్మించుకోవాలి.అయితే ఈ అంచనా 4 శాతం ఉపసంహరణ రేటును నిర్వహించడంపై ఆధారపడి ఉంటుందని గుర్తుంచుకోవాలి. కాలక్రమేణా మార్కెట్ అస్థిరత, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను పరిగణనలోకి తీసుకుంటే ఇది మీ కార్పస్ అనేక దశాబ్దాల పాటు ఉండేలా చూసుకోవడానికి రూపొందించిన సంప్రదాయవాద విధానంగా ఉంటుంది. ఈ విధానం మీ కార్పస్ రూ. 6 కోట్లు అని మీకు తెలిసిన తర్వాత మీరు ప్రతి నెలా ఎంత పెట్టుబడి పెట్టాలో లెక్కించడం ముఖ్యం. మీ పెట్టుబడులు 10 శాతం వార్షిక రాబడి అంచనా వేస్తే 4 సంవత్సరాలకు నెలకు సుమారు రూ. 3.70 లక్షలు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. మీ నెలవారీ పెట్టుబడులు ఆగిపోయిన తర్వాత 11 సంవత్సరాల్లో మీ పెట్టుబడుల సమ్మేళన వృద్ధిలో ఈ గణన అంశం పాత్ర పోషిస్తుంది.అయితే ద్రవ్యోల్బణం మీ కార్పస్ విలువ, మీరు లక్ష్యంగా చేసుకున్న రూ. 2 లక్షల నెలవారీ ఆదాయానికి సంబంధించిన కొనుగోలు శక్తి రెండింటినీ ప్రభావితం చేస్తున్నారు. కాబట్టి 5 నుంచి 6 శాతానికి స్థిరమైన ద్రవ్యోల్బణ రేటు 15 సంవత్సరాల్లో మీ కొనుగోలు శక్తిని గణనీయంగా తగ్గిస్తుంది. అంటే నేటి రూ. 2 లక్షలు 15 సంవత్సరాల తర్వాత అదే విలువను కలిగి ఉండదు. అదనంగా ఈ అంచనాలలో ఉపయోగించే 10 శాతం వార్షిక రాబడి చారిత్రక పనితీరుపై ఆధారపడి ఉంటుంది.

### ఆ పథకాల్లో పెట్టుబడితో

# రాబడితో పాటు నష్టాలు బోలెడు..




.మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి అనేది మీ సంపదను పెంచుకోవడంతో పాటు ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి ఒక శక్తివంతమైన మార్గంగా ఉంటుంది. అయితే అన్ని పెట్టుబడుల మాదిరిగానే మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడిదారులు కూడా కొన్ని నష్టాలను పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది.ముఖ్యంగా మీ పెట్టుబడి పోర్ట్‌ఫోలియోను సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ నష్టాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. మ్యూచువల్ ఫండ్స్ వల్ల కలిగే ప్రధాన రిస్క్‌ల గురించి తెలుసుకుందాం.

.**మార్కెట్**మ్యూచువల్ ఫండ్స్ మార్కెట్ హెచ్చుతగ్గులకు లోబడి ఉంటాయి. అంటే పెట్టుబడుల విలువ పెరగవచ్చు లేదా తగ్గవచ్చు. మార్కెట్ పేలవంగా పనిచేస్తే మ్యూచువల్ ఫండ్ విలువ తగ్గవచ్చు, దీని వల్ల పెట్టుబడిదారులకు నష్టాలు సంభవించవచ్చు.

.**వడ్డీ రేటు**ఇది బాండ్ మ్యూచువల్ ఫండ్లకు ప్రత్యేకంగా వర్తిస్తుంది. వడ్డీ రేట్లు పెరిగినప్పుడు ఉన్న బాండ్ల విలువ సాధారణంగా తగ్గుతుంది. దీని వలన బాండ్ మ్యూచువల్ ఫండ్ల నికర ఆస్తి విలువ తగ్గుతుంది.

.**క్రెడిట్ రిస్క్** ఒక మ్యూచువల్ ఫండ్ బాండ్లు లేదా ఇతర డెట్ సెక్యూరిటీలలో పెట్టుబడి పెడితే ఈ సెక్యూరిటీలను జారీ చేసేవారు వాటి చెల్లింపులను డిఫాల్ట్ చేసే ప్రమాదం ఉంది. తక్కువ రేటింగ్ ఉన్న బాండ్లతో ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఇది ఫండ్‌కు నష్టాలకు దారితీస్తుంది.ద్రవ్యోల్బణ ప్రమాదం అంటే మీ పెట్టుబడులపై వచ్చే రాబడి ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఉండకపోవచ్చు. దీనివల్ల మీ డబ్బు కొనుగోలు శక్తి తగ్గుతుంది.

# హనుమంతుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లపుడు ఉండాలి

- ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్





**గోదావరిఖని ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా రామ గుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శనివారం హనుమాన్ జయంతి ని పురస్కరిం చుకుని రామగుండం ప్రాంతంలోని పలు దేవాల యాలను సందర్శించారు. భక్తిశ్రద్ధలతో స్వామి వారి దర్శనం చేసుకున్న ఆయన, రామగుండం ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతో షాలతో జీవించాలని హనుమం తుని ఆశీస్సులు కోరుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం ప్రజలపై ఆంజ నేయ స్వామివారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తు న్నాను. ప్రతి ఒక్కరికీ శాంతి, ఆనందం, ఆరోగ్యం కల గాలని కోరుకుంటు న్నాను అని పేర్కొన్నారు. అంతటితో పాటు, ఈ కార్య క్రమంలో అన్న దానం నిర్వ హించి, ప్రజలకు అన్న ప్రసా దాన్ని పంపిణీ చేశారు. ఇందులో స్థానిక కార్పొరేషన్ కార్పొరే టర్లు, డివిజన్ ఇన్చార్జులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. అన్ని దేవాలయాలూ భక్తులతో కిటకిటలా డిన ఈ పుణ్య దినం, రామగుండం ప్రజల జీవితాల్లో శాంతిని, ఐక్యతను తీసుకొచ్చేలా ఉండాలని ప్రతిఒక్కరూ ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## పని వేళలు మార్చాలి



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 12(నినాదం న్యూస్):** సింగరేణి ఫారెస్ట్ విభా గంలో వివిధ పార్కుల్లో నర్సరీలో పనిచేస్తున్న కార్మికులకు వేసవి నేప థ్యంలో పనివేళలో మార్పులు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు రవీందర్, ఉపాధ్యక్షుడు చంద్రమోహన్ పేర్కొన్నారు. శనివారం జూనియర్ ఫారెస్ట్ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్రమైన ఎండల నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికులు విధినిర్వహణలో తీవ్ర అలసటకు గురి అవుతున్నారని వారికి ఉపశమనం కొరకు సింగరేణి ఫారెస్ట్ అధికారులు చొరవ చూపాలని తెలిపారు. అలాగే అందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందించాలని, మరియు నర్సరీ కాంట్రాక్ట్ కార్మికులకు కొత్త సర్కులర్ ప్రకారం కనీస వేతనాలు,సీఎం పిఎఫ్,బ్యాంకు వేతనాలు వెంటనే అమలకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాతిరాజ ప్రభాకర్ బర్ల స్వప్న, కొట్టే లక్ష్మి , జమ్మి లక్ష్మి, గాడిచర్ల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## దహేగాంలో వీర హనుమాన్ శోభాయాత్ర



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 12(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దహెగం మండల కేంద్రంలో శనివారం వీర హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ కొబ్బరికాయ కొట్టి శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు ఐక్యంగా ఉండి సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరూ హిందూ సంప్రదా యాలను గౌరవించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సహకారంతో సన్న బియ్యం పంపిణీ



కార్యక్రమంలో నాయకులు సదానందం, వెంకటేష్ పాల్గొన్నారు

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 12(నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ పేర్కొన్నారు. శనివారం గావ్ ఛలో- బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా శనివారం నస్పూర్ పట్ట ణం సీతారాంపల్లిలో పట్టణ అధ్యక్షులు సత్రం రమేష్ గారి ఆధ్వ ర్యంలో ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. అనంతరం స్థానిక రేషన్ షాపు ను సందర్శించడం జరిగింది. సీతా రాంపల్లిలో ముఖ్యంగా డ్రైనేజీ, త్రాగు నీరు మరియు రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని సింగరేణి ప్రాంతంలో వేల కోట్ల రూపాయలు ఆదాయం ఉన్నప్పటికీ ప్రాంతం అభివృద్ధి మాత్రం చెందటం లేద న్నారు. ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్టు కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని పేర్కొన్నారు. ఈ

## జయంతి వేడుకలు విజయవంతం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష




**పెద్దపల్లి,ఏప్రిల్ 12(నినాదం) :** ఏప్రిల్ 14న జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్ 14న ఉదయం గం.10-30 లకు బస్ స్టాండ్ వద్ద అంబేడ్కర్ కూడలిలో నిర్వహించు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలను ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికా రులు, ఉద్యోగులు,వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు ప్రయత్నం



**చెన్నూర్ ఏప్రిల్ 12 ( నినాదం న్యూస్) :** జైపూర్ మండలం ఇందారం ఎక్స్ రోడ్డు దగ్గర ఉన్నంత అధికారుల ఆదేశాల మేరకు జైపూర్ ఎస్సై సీఐ ఆధ్వర్యంలో ఇందారం రోడ్డు దగ్గర స్పీడ్ బ్రేకర్లను ఏర్పా టు, చేసిన జైపూర్ పోలీసులు వహనాల అధిక స్పీడు ను దృష్టిలో పెట్టుకొని ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు సమీపంలో ప్రమా దాలు జరుగుతుంది ప్రదేశాలను గుర్తించి మళ్లీ ప్రమాదాలు జరగ కుండా మూడు వైపులా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసిన పోలీసులు

# కేంద్ర నిధులతోనే తెలంగాణ అభివృద్ధి

- ప్రతిష్టాత్మకంగా గావ్ ఛలో ఘర్ ఛలో
- బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి



**పెద్దపల్లి, ఏప్రిల్12(నినాదం) :** కేంద్ర నిధులతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని కేంద్రంలోని నరేంద్రమోదీ సర్కారు రూ.లక్షల కోట్ల నిధులను సమకూర్చుతున్నా, కాంగ్రెస్ నేతలు మాత్రం అసత్యాలు ప్రచారం చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ఆరోపించారు. గావ్ చలో ఘర్ చలో కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లిలోని 35 వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ కేంద్రం చేపడుతున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ,పేదప్రజల కోసం ఎలాంటి షరతులు లేకుండా ముద్రరుణాలు,ఉజ్వలగ్యాస్, వైకుంఠధామాలు,ఎల్ఈడి బల్బులు, ఇందిరమ్మ ఇండ్లు,రైతులకు సబ్సిడీలు,రైతువేధికల నిర్మాణానికి నిధులు అందిస్తున్నదని తెలిపారు. గ్రామపంచాయతి,మున్సిపాలిటీలు, కార్పోరేషన్లకు 14వ ఆర్ధికసంఘం ద్వారా ప్రతీ ఏడు పెద్దఎత్తున నిధులు సమకూరుస్తున్నదని వివరించారు. కోవిడ్ మహమ్మారిని అంతమొందించే కరోనా టీకాలను ఉచితంగా వేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదని గుజ్జుల స్పష్టం చేశారు. 5 కిలేల సన్నబియ్యం పథకం తమదేనని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ మంత్రులు,బంతి భోజనాల పేరిట వారు ఇస్తున్న కిలోబియ్యాన్ని కూడా వారే తింటున్నారని ఎద్దేవా చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి కార్యకర్తలను గెలిపిస్తే, ప్రజలవెంట ఉండి నిజాయితిగా సేవలు చేస్తారన్నారు. అనంతరం బస్తీవాసులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి,ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం,పర్శ సమ్మన్న, వెల్లంపల్లి శ్రీనివాస్,బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్,మౌఠం నర్సింగం, జంగ చక్రధర్ రెడ్డి,పెండ్యాల కుమార్, మేరుగు రవీందర్,చంద సతీష్, ఠాకూర్ సతీష్ సింగ్,మిట్టపల్లి వెంకటేషం,భూషనవేని శ్రీనివాస్ గౌడ్, చిలివేరు ఓదెలు,రేవెల్లి సందీప్, రామగిరి అఖిల్,దూలం సతీష్, భూషనవేన ఉపేందర్,గాండ్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

## కాంతారావుకు నివాళులర్పించిన సీపీఐ నాయకులు



**పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 12 (నినాదం):** స్వాతంత్ర్య సమరయోధుడు,కమ్యూనిస్టు నాయకుడు తానిపర్తి కాంతారావు వారం రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సి.పి.ఐ.నాయకులు సుల్తానా పూర్ గ్రామానికి చేరుకుని కాంతారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా సి.పి.ఐ నాయకులు మాట్లాడుతూ,కాంతారావు తొలి తరం కమ్యూనిస్టు నాయకుడు మంచి ఆదర్శ జీవి అలుపెరుగని విప్లవ కమ్యూనిస్టు భావాలు ఉన్న మంచి నాయకులు అన్నారు. కాంతారావు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జాతీయ కమిటీ సభ్యులు,మాజీ శాసనసభ్యుడు చాడ వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్,సి.పి.ఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఏ.ఐ.టి. యు.సి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్,మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాస్,సి.పి.ఐ. నాయకులు మాజీ సర్పంచ్ వేంకటే శ్వర రావు,మృతుని కుటుంబ సభ్యులు,అభిమానులు గ్రామ ప్రజలు ఉన్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 12(నినాదం న్యూస్):** హనుమాన్ జయం తి సందర్భంగా జిల్లాలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శని వా రం తెల్లవారుజాము నుంచి ఆలయాలు భక్తులతో కిటకిటలా డాయి. భక్తులు ప్రత్యేక పూజలు చేసి ఆంజనేయస్వామిని దర్శించుకు న్నారు. జయంతిని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రీరాంపూర్‌లో వుట్కూరి నరేందర్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు మల్లెత్తుల రాజేం ద్రపాణి రజనీ దంపతులు, రేగండ్ల ఉపేందర్-స్వాతి దంప తులు ఆధ్వ ర్యం లో ఆలయాల్లో మజ్జిగ, వాటర్ బాటిల్స్, పండ్లు పంపిణీ చేశారు.

# ముగిసిన శ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు

- ఘనంగా దేవి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు
- భక్తులతో కిటకిటలాడిన మహమ్మాయిదేవి ఆలయం
- ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 12(నినాదం న్యూస్) :** గత నాలుగు రోజుల నుంచి వైభవంగా జరుగుతు న్న శ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు శనివారం ముగిసాయి. సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల లో గల శ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్స వాలు ము గియడంతోపెద్దఎత్తున భక్తులుతరలివచ్చారు. అ లాగే దేవాలయంలో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు కూడా ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో మహమ్మాయి దేవి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. బ్రహ్మోత్స వాల్లో భాగంగా శనివారం మహా పూర్ణా హుతి హోమం, మహా మంత్రపుష్పం, నాక బలి, వసంతోత్సవం, నక్షత్ర హారతి, త్రిశూలస్నానం, ప ల్లకిసేవ తదితర కార్యక్రమాలు వేద పండి తులు మంత్రోచ్చరణాల నడుమ మేళ తాళాల మధ్య అంగరంగ వైభవంగానిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో మహమ్మాయిదేవికిమహాపడి నైవే ద్యం సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు తలె త్తకుండా ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు ప్ర త్యేకమైన ఏర్పాట్లు చేశారు. మహమ్మాయి దేవా లయంలో అవాంఛ నీయ సంఘటనలు జరగకుం డా ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యం లో పటిష్టమై న ప్రత్యేక పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశా రు. భక్తులు క్యూలైన్ లో మొక్కులు చెల్లించుకుని, మహమ్మాయిదేవికి ఓడిబియ్యంసమర్పించారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎస్సై శ్రావణ్ కుమా ర్, దీపిక దంపతులు కుటుంబ సమేతంగా అమ్మ వారికి ప్రత్యేకమైన పూజలుచేశారు. బ్రహ్మోత్సవ కార్యక్రమంలో మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవ ని ర్వాహకులు దేవరకొండ కృష్ణమాచార్యులు,దేవ రకొండ రాధాకృష్ణమాచార్యులు, దేవరకొండ శ్రీధ రాచార్యులు, ఈశ్వరచార్యులు, రాజబ్రహ్మాచార్య లు,మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొ న్నారు.

## వనజీవి రామయ్య సేవలు మరువలేనివి

- అటవీ శాఖ అధికారి గోగు సురేష్ కుమార్

**చెన్నూర్ ఏప్రిల్ 12 (నినాదం న్యూస్) :** వనజీవి రామయ్య మరణం తీరని లోటు అని అటవీ అభివృద్ధి సంస్థ, మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ అన్నారు. శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి లాభా పేక్ష లేకుండా నిస్వార్థంగా కోటికి పైగా మొక్కలు నాటి పర్యావరణానికి మేలుచేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు . తన సేవలను గుర్తించి రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్నారని తెలిపారు. ఇంటి పేరునే వనజీవి రామయ్యగా మార్చుకొని ఆయన చేసిన సేవలను మరువలేమని పేర్కొన్నారు. ఆయన మరణం పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని వ్యక్తం చేసారు. వనజీవి రామయ్య తన జీవితంమొత్తం ప్రకృతి రక్షణకు పాటు పడుతూ ఎన్నో మొక్కలు నాటారని, ఇలాంటి వారు చాలా అరుదుగా ఉంటారని తెలిపి ,ప్రతి ఒక్కరూ అతనిని స్ఫూర్తిగా తీసుకొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కొరకు పాటుపడాలని కోరారు

## నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్‌తో బురిడీ

- రూ.1 లక్ష దోచుకున్న సైబర్ నేరగాళ్లు

**చెన్నూరు, ఏప్రిల్ 12(నినాదం న్యూస్) :** సైబర్ నేరగాళ్ళు రోజురోజు మితిమీరిపోతున్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫాంపై నకిలీ అకౌంట్లు క్రియేట్ చేసి క్యూఆర్ కోడ్, ఓటిపిలతో బురిడీ కొట్టిస్తున్నారు. తాజాగా జైపూర్ లో నకిలీ ఫెస్ బుక్ అకౌంట్ తో సైబర్ మోసగాళ్ళు లక్ష రూపాయలు దోచుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఫిర్యాది అయిన సయ్యద్ ఇలియాజ్ అనే వ్యక్తి కి తన బంధువు అయిన సౌదీ అరేబియా లో నివసిస్తూన్న సయ్యద్ జహీర్ అనే అకౌంట్ తో గత 3 నెలల నుండి తరచూ తనకు మెసేజ్ పంపుతూ తన బాగోగులు అడిగి తెలుసుకునేవాడు అదే సమయం లో ఫిర్యాధీ కూడా తన బంధువు కదా అని మెసేజ్ చేస్తూ ఉండేవాడు . 10/03/2025 రోజున తనకు వీసా సమస్య ఉందని లక్ష రూపాయలు కట్టాలని లేని యెడల తనను అరెస్ట్ చేస్తారు అని మెసేజ్ పంపగా .ఫిర్యాది స్పందించి మొత్తం గా ఫోన్ పే ద్వారా లక్ష్య రూపాయలు పంపినాడు .అదే రోజు సాయంత్రం తన బంధువు అయిన సయ్యద్ జహీర్ కు ఫోన్ చేసి డబ్బులు పంపిన విషయం చెప్పగా తను డబ్బులు పంపింది తనకు కాదని నువ్వు మోస పోయావు అని చెప్పగా ఫిర్యది వెంటనే 1930 కు కాల్ చేసి సైబర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఈ రోజు జైపూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు ఇవ్వగా జైపూర్ ఎస్ ఐ శ్రీధర్ గారు కేసు నమోదు చేశారు.

# ఎస్టీపీపీలో అంబేద్కర్ జయంతి వేడుకలు

- సేవా కార్యక్రమం.. రక్తదాన శిబిరం
- క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు







**చెన్నూర్ ఏప్రిల్ 12 (నినాదం న్యూస్) :** జైపూర్ ఎస్ టి పి పి లో ప్లాంటు యాజమాన్యం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి, వివిధ రకాల పోటీలను నిర్వహించారు. శనివారం ప్లాంట్ ఈడి చెన్నకేశవుల చిరంజీవి ప్రారంభించి,రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిజిఎం పంతుల మాట్లాడుతూ రక్తదానం మహాదానం అని తెలిపారు. ఒక్కరు రక్తదానం చేస్తే అది ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలవాలన్నారు. ప్లాంట్ అధికారులు, సిబ్బం ది,వివిధ కంపెనీల అధికారులు , సిబ్బంది,పరిసర గ్రామాల ప్రజ లు, రక్తదాన శిబిరంలో పాల్గొన్నట్లు తెలిపారు. మొత్తం 95 మంది రక్తదానం చేసినట్లు వివరించారు. అనంతరం అధికారులకు క్విజ్, వ్యాసరచన పోటీలు, పిల్లలకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మధుసూ దన్ రెడ్డి, జీఎం(ఈ అండ్ ఎం) కే. శ్రీనివాసులు, చీఫ్ ఆఫ్ ఎం జే ఎన్ సింగ్, ఏ.జీ.ఎం(ఈ అండ్ ఎం) మదన్ మోహన్, డీజీఎం (వాటర్ సిస్టమ్స్) జనగామ శ్రీనివాస్, ఎస్టిపిపి సిఎంఓఎఐ అధ్య క్షులు సముద్రాల శ్రీనివాస్, ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ సత్యానా రాయణ రెడ్డి, డీజీఎం(పర్సనల్) అజ్మీరా తుకారాం, ఎస్ఈ(ఈ అండ్ ఎం) వెంకటయ్య ,సేఫ్టీ ఆఫీసర్ పులి సురేష్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ జోగు పర్వయ్య , మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కే. రవీందర్, డాక్టర్ లోక్ నాథ్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేసులు పెట్టడం ఏంటని బీజేపీ శ్రేణుల ఆవేదన



**చెన్నూర్ ఏప్రిల్ 12 (నినాదం న్యూస్) :** జైపూర్ మండల పరిధిలోని బిజెపి శ్రేణు లు కేసులు పెట్టడం ఏంటని ఆవేదనపడ్డారు. కాంగ్రెస్ నాయకులు కక్ష పూరి తంగా కేసులు పెట్టిస్తున్నారని శనివారం బిజెపి నాయకులు ఆరోపించా రు. బిజెపి నాయకులు దౌర్జన్యంగా వేలాల రేషన్ దుకాణం డీలర్ తిరుపతి ఇంటి తాళం దౌర్జన్యంగా పగలగొట్టిన కేసులో పలువురి బిజెపి నాయకులను అరెస్టు చేసినట్లు ఎస్సై శ్రీధర్ శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు దూట రాజ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపి శ్రేణులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. అధికారంలో ఉంటే ఇష్టం వచ్చినట్లు చేయొచ్చా అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి పట్టం కట్టడం కాయం అనే విషయం స్పష్టం అవడంతో, దాన్ని కాస్త ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు బిజెపి నాయకుల పై అధికార జులుబు చూపిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు. అధికారమనేది ఎవరికి శాశ్వతం కాదని మొన్నటి వరకు బిఆర్ఎస్ ఈరోజు కాంగ్రెస్ వచ్చే ఎన్నికల్లో బిజెపి ఉండవచ్చని గ్రహించాలన్నారు.

## ఎస్సైని సన్మానించిన పొట్యాల ప్రజలు

**గోదావరిఖని ఏప్రిల్ 12 (నినాదం న్యూస్) :** మండలం పొట్యాల గ్రామం లో హరిహర హనుమాన్ ఆలయానికి విచ్చేసిన రామకృష్ణాపూర్ ఏస్సై లలిత ని తాజ మాజీ సర్పంచ్, గ్రామ ప్రజలు సున్మానించారు.



# చెన్నూరులో విద్యుత్‌కు అంతరాయం

**చెన్నూర్ ఏప్రిల్ 12 (నినాదం న్యూస్) :** 33 కెవి లైన్ సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా ఉదయ 9-00 గంటల నుండి 11-00 గంటల వరకు దుగ్నేపల్లి, కొమ్మెర, అస్నద్, పోక్కురు సబ్ స్టేషన్ ల పరిదిలో గ్రామాలకు విద్యుత్ అంతరా యం ఉంటుంది కావున విద్యుత్ వినయోగదారులు సహకరించాలని విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది అంతరాయము ఉంటుంది కావున విద్యుత్ సరఫరా లో జరిగే అంతరాయాన్ని చింతిస్తూ విద్యుత్ సిబ్బందికి సంస్థకు సహకరించగలరని విద్యుత్ వినియోగ దారులందరికీ మనవి చేస్తున్న కేశెట్టి శ్రీనివాస్, విద్యుత్ శాఖ తెలియజేశారు.

# సన్నబియ్యం పంపిణీ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

- రేషన్ డీలర్లు ప్రభుత్వ లక్ష్యాన్ని విస్మరిస్తే కఠిన చర్యలు
- మంత్రి కొండా సురేఖ
- రేషన్ కార్డు లబ్ధిదారుని ఇంట్లో సహపంక్తి భోజనం



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్) :** నిరుపేదలం దరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధి 12వ డివిజన్ దేశాయిపేటకు చెందిన రేషన్‌కార్డు లబ్ధిదారుడు పూర్ణచందర్ ఇంట్లో కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి మంత్రి సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలకు సన్న బియ్యం అందించాలని ముఖ్యమంత్రి కల అని అన్నారు. ఇటీవల కాలంలో రైతులు పెద్ద ఎత్తున వరి పంటను సాగు చేసి అధిక దిగుబడులను సాధించి మైలురాయిని చేరుకున్నారని అన్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలో ఉన్నంతవరకు సన్న బియ్యం పంపిణీ కొనసాగుతుందని, సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలో వెలిగిపోతుందని తెలిపారు. రేషన్ డీలర్లు ఎలాంటి అక్రమాలకు పాల్పడినా, బియ్యాన్ని కల్తీ చేసినా ప్రభుత్వం క్షమించదని, కలెక్టర్, రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తారని, అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు కావేటి కవిత, బస్వరాజు కుమార స్వామి, చింతాకుల అనిల్ కుమార్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ యంగ్
# ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం

- కలెక్టరేట్ వద్ద సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి తుమ్మల



**ఖమ్మం, ఏప్రిల్12( నినాదం న్యూస్):** కార్పోరేట్ స్కూల్ కు దీటుగా ప్రభుత్వ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి కలెక్టరేట్ వద్ద గల సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ మొదటి వార్షికోత్సవంలో పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రపంచంలో మన పిల్లలు దీటుగా నిలబడాలనే లక్ష్యంతో యూకే కేంబ్రిడ్జి కరికులంతో సెడార్ వ్యాలీ పాఠశాల నిర్వహించడం సంతోషమని అన్నారు. సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ప్రజలకు రీజనబుల్ ఫీజులతో హైదరాబాదులోని కార్పొరేట్ స్థాయికి దీటుగా సదుపాయాలతో బోధన అందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్పోరేట్ స్థాయిలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనం నిర్మించిన తర్వాత నిర్వహణ పకడ్బందీగా చేసేందుకు కూడా ప్రణాళికలు తయారు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రజల పట్ల కమిట్మెంట్ ఉండే పాఠశాలలు రావాలని, తల్లిదండ్రుల ఆశలు నేరవేర్చాలని మంత్రి స్కూల్ యాజమాన్యానికి తెలిపారు. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ,లి 6 నెలల క్రితం వచ్చినప్పటికీ నేటికి చాలా మార్పు ఈ పాఠశాలలో వచ్చిందని, అందుబాటులో ఉన్న 6 ఎకరాల స్థలంలో స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలు, ఇన్ ఫ్రా స్ట్రక్చర్ తయారు చేయడం ప్రశంసనీయమని ఎంపీ అభినందించారు. ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్ లో కేంబ్రిడ్జి కరికులంతో విద్యా బోధన తీసుకురావడం జరిగిందని అన్నారు. అంతకుముందు స్కూల్ పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఇన్స్టుమెంట్ ప్లే విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త మాజీ ఇస్రో మిషన్ డైరెక్టర్ డాక్టర్ టి.కె. సుందర మూర్తి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, ఆర్ అండ్ బి అధికారులు, కరెస్పాండెంట్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, స్కూల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు

# వరంగల్ సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దాం

- రాష్ట్ర మంత్రి సీతక్క
- పలు పథకాలపై మంత్రి సమీక్ష





**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లాను ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహిం చారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణా భివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క మాట్లాడుతూ రోడ్డు అభివృద్ధి పనులను చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత టెండర్ దారులను బ్లాక్ లిస్టు లో పెట్టాలన్నారు. రోడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వారం రోజుల్లో అన్ని టెండర్లు పూర్తిచేసుకుని పనులను ప్రారంభించాలన్నారు. పనులు నాణ్యతగా ఉంటేనే బిల్లులు చెల్లిస్తామన్నా రు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. బాగా పనిచేసిన కాంట్రా క్టర్లకు మిగతా చోట్ల పనులను అప్పగిస్తా మన్నారు. గడువును నిర్ణయించుకొని పనులు పూర్తయ్య విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేస్తూ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తికానిచోట్ల పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల సంఖ్య తక్కువ ఉన్నచోట్ల సమీపం లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి అనితా రామచంద్రన్ కు సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, తదితర సౌకర్యాలను సమకూర్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తన నియోజకవర్గం లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కంకర వేసిన రోడ్లు అసం పూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు పూర్తి అయ్యేవిధంగా కృషి చేయాలన్నారు. జనగామ జిల్లాలో రోడ్లు, ప్రభుత్వ భవనాలు, వంతెన, ఇతర అభివృద్ధి పనులు, సమస్యలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మహబూబాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తమ నియోజకవర్గాలలోని అసంపూర్తిగా ఉన్న రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నగరంలోని అంగన్వాడి కేంద్రాల్లో సరైన వసతులు లేవని, వసతులు కల్పించాలని ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో వరంగల్ మహబూబాబాద్ ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పంచాయతీరాజ్ ఈఎన్సీ కనక రత్నం, ఆర్డబ్ల్యూఎస్ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా కు సంబంధించిన అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## కర్మన్ ఘాట్ ఆలయంలో
# రామరామ పాట విడుదల

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర. ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తుంది. ఈ మూవీ నుంచి హనుమాన్ జయంతి సందర్భంగా ఫస్ట్ సింగిల్ రామ రామ అనే పాటను విడుదల చేసారు. అయితే ఈ పాట విడుదలకు ముందు దర్శకుడు వశిష్ట.. హైదరాబాద్ కర్మాన్‌ఘాట్‌లో ఉన్న ఆంజనేయస్వామిని దర్శించుకున్నాడు. శనివారం ఉదయం కర్మాన్‌ఘాట్ ఆలయంకు వెళ్లిన వశిష్టతో పాటు చిత్రబృందానికి ఆలయ అధికారులు స్వాగతం పలికి సినిమా పెద్ద హిట్టు అవ్వాలని కోరుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియోను చిత్రబృందం తాజాగా పంచుకుంది.




# నన్ను కాదని అనన్య పాండేను తీసుకుంటారా

**- అసహనం వ్యక్తం చేసిన హీరోయిన్ నుస్రత్**




బాలీవుడ్ హీరోయిన్ నుస్రత్ తాజాగా తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. తనను కాదని తన సినిమా సీక్వెల్ లో అనన్య పాండేను తీసుకోవడం బాధనిపించిందంటూ తెలిపింది. ఆమె చేసిన తాజా కామెంట్స్ బాలీవుడ్ లో సెన్సేషన్ అవుతున్నాయి. అనన్య పాండే గతంలో లైగర్ సినిమాలో నటించింది. ఆ తర్వాత తెలుగులో కనిపించకుండా పోయింది. ఇప్పుడు కేవలం బాలీవుడ్ లో మాత్రమే సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తోంది. అలాంటి అనన్య పాండే తన అవకాశాన్ని కొట్టేసిందంటూ బాలీవుడ్ హీరోయిన్ నుస్రత్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. 'నేను నటించిన సినిమాకు సీక్వెల్ గా వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమాలో నన్నే తీసుకుంటారని ఎంతో నమ్మకం పెట్టు-కున్నాను. కానీ నన్ను వద్దని అనన్య పాండేను తీసుకోవడం చాలా బాధగా అనిపించింది. అవతలిర వారి నిర్ణయాలను మనం కంట్రోల్ చేయలేం కదా. అందుకే బాధపడటం తప్ప ఏమీ చేయలేకపోయాను' అంటూ ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. 2023లో వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమా మంచి హిట్ టాక్ సంపాదించుకుంది. ఇందులో ఆయుష్మాన్ ఖురానా, అనన్య పాండే కలిసి నటించారు.



# జాన్వీకి గిఫ్ట్‌గా లగ్జరీ కారు






బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు సర్‌ప్రైజ్ గిఫ్ట్‌ను అందించింది బిర్లా వారసురాలు అనన్య బిర్లా. దాదాపు రూ. 5 కోట్ల విలువైన లంబోర్ఘిని కారును ఆమెకు కానుకగా పంపించారు. శుక్రవారం ఉదయం లిలాక్ (పర్పుల్) రంగు లంబోర్ఘిని కారు జాన్వీ నివాసానికి చేరుకుంది. ఈ కారుతో పాటు మరో గిఫ్ట్ ప్యాక్ కూడా ఉంది, దానిపై 'ప్రేమతో, నీ అనన్య' అని రాసి ఉంది. జాన్వీ నివాసానికి కారు చేరుతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అనన్య విషయానికి వస్తే.. ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పెద్ద కుమార్తె. ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్ బోర్డు డైరెక్టర్లలో ఒకరిగా ఆమె పనిచేస్తున్నారు. కేవలం 17 ఏళ్ల వయసులోనే స్వతంత్ర మైక్రోఫిన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో తన మొదటి సంస్థను స్థాపించారు. ఇది భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న మైక్రోఫైనాన్స్ సంస్థల్లో ఒకటిగా నిలిచింది. మరోవైపు అనన్య బిర్లా, జాన్వీ కపూర్‌లు చాలా కాలంగా స్నేహితులు. ఇటీవల అనన్య బ్యూటీ ప్రోడక్ట్స్ వ్యాపారంలోకి అడుగుపెట్టినట్లు ప్రకటించారు. అయితే ఈ బ్రాండ్‌కు జాన్వీ కపూర్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నట్లు సమాచారం. తన బ్రాండ్ కోసం జాన్వీ సహకరిస్తున్నందుకు కానుకగా అనన్య ఈ ఖరీదైన లంబోర్ఘిని కారును జాన్వీకి బహుకరించారని టాక్. జాన్వీ సినిమాల విషయానికి వస్తే.. గతేడాది దేవరతో హిట్టు అందుకున్న ఈ భామ ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి పెద్ది అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నాడు.

# మహేశ్.. రాజమౌళి చిత్రంపై భారీ అంచనాలు

**2027 మార్చి 25న విడుదల అంటూ వార్త చక్కర్లు**



తెలుగు ప్రేక్షకులంతా ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న చిత్రాలో సూపర్ స్టార్ మహేష్ బాబు - రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై భారీ హైప్ ఉంది. కాగా ఈ సినిమాలో ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ముఖ్యపాత్రలో నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తున్నారట. ఆస్కార్ అవార్డు గ్రహిత కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ మూవీని నిర్మాత కె ఎల్ నారాయణ ఇంచుమించు రూ. 1,000 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తున్నారట. రెండు భాగాలుగా తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్ నుండి, తాజాగా మొదటి భాగం విడుదలకి సంబంధించి ఓ వార్త వైరల్ అవుతుంది. రిపోర్ట్ ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 25, 2027 న విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు- ఫిలిం సర్కిల్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాదు రెండో భాగాన్ని 2029 లో విడుదల చేయాలనుకుంటున్నారట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ ప్రజంట్ ఈ వార్త వైరల్ అవుతుంది.

# మోహన్ లాల్ సరసన శోభన



ఒకవైపు ఎల్2 ఎంపురాన్ సినిమాతో మలయాళ స్టార్ మోహన్ లాల్ విజయం అందుకున్నాడు. పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం పార్ట్ 2గా వచ్చింది. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చి దాదాపు రూ. 250 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తుడరుమ్'. ఈ సినిమాకు మలయాళ పాపులర్ డైరెక్టర్, ఆపరేషన్ జీవా ఫేం తరుణ్ మూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. రెజపుత్ర విజువల్ మీడియా సమర్పణలో ఎమ్ రెంజిత్ నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో సీనియర్ నటి శోభన కథానాయికగా నటిస్తుంది. ఇప్పటివరకు మోహన్ లాల్, శోభన కాంబోలో 55 సినిమాలు రాగా.. ఇది 56వ చిత్రంగా రాబోతుంది. మోహన్‌లాల్‌తో చివరిగా 1987లో నటించిన శోభన దాదాపు 38 ఏండ్ల తర్వాత మళ్లీ కలిసి నటిస్తుంది. ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల టీజర్‌ను విడుదల చేశారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741